సూర్య 17వ వసంతంలోకి... www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

ఆదివారం | 21 ఏప్రిల్ 2024 | విజయవాడ


సంపుటి 17 | సంచిక 176
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం శుద్ధ త్రయోదశి మ.12.49, ఉత్తరా సా.5.04 వ్యర్థం రా.2.22 నుంచి 4.08 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు, దుర్ముహూర్తం సా.4.32 నుంచి 5.22 వరకు

# ఏకపక్ష ఓటింగ్


6లో

- దేశంలో ఎన్డీయే గాలి బలంగా వీస్తోంది
- రైతుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అడ్డుపడుతోంది
- వాయనాడ్ నుంచి రాహుల్ వెళ్లిపోవటం ఖాయం
- పాతిక సీట్ల కోసం ఇండియా కూటమిలో అంతర్గత కుమ్ములాటలు
- నాందేడ్‌లో బిజెపి నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మోడీ

ప్రధాని నరేంద్ర మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయి. వివరాల్లోకి వెళితే మహారాష్ట్రలోని నాందేడ్ లో శనివారం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసగించారు. ఈ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నిన్నటితో తొలి విడత పోలింగ్ పూర్తయింది.. ఓటు వేసినవారందరికీ మరియు మొదటిసారి ఓటు వేసినవారికి నా అభినందనలు, కృాఎతజ్ఞతలు అంటూ ఆయన పేర్కొన్నారు.అయితే, ఓటింగ్ ముగిశాక బూత్ స్థాయిలో జరిగిన విశ్లేషణలు, అందిన సమాచారం ప్రకారం తొలి దశలో ఎన్డీయేకు ఏకపక్ష ఓటింగ్ జరిగినట్లు తెలుస్తుందని ప్రధాని మోదీ తెలిపారు.

# నీళ్ల యుద్ధం

## రచ్చకెక్కుతున్న తెలుగు రాష్ట్రాలు

- ఎన్నికల సమయంలో హీటెక్కిన నీళ్ల పంచాయతీ
- కృష్ణా జలాలపై మరో వివాదం
- సాగర్ టెయిల్ పాండ్ నీటిని ఏపీ తరలించుకుపోవడంతోనే వివాదం
- పులిచింతల ప్రాజెక్టుకు నీళ్లు విడుదల చేసినట్టు తెలంగాణ సర్కారు ఫిర్యాదు




రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మళ్లీ నీళ్ల యుద్ధం ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుతున్న సమయంలో తాజాగా జలవివాదం మళ్ళీ తెరపైకి వచ్చింది. నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ నీటిని ఏపీ తరలించుకుపోవడం ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మరోమారు జల వివాదాన్ని రేకెత్తించింది.

## మూడోసారి మోడీ ప్రధాని


6లో

- బీఆర్ఎస్ అందుకే చిత్తుగా ఓడిపోయింది
- ప్రధాని మోడీ ముచ్చటగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తోడు దొంగలని విమర్శ : ఈటల

## మణిపూర్‌లో తగలబడ్డ ఈవిఎంలు



- కొన్ని చోట్ల హింసాత్మక పరిస్థితి
- పోలింగ్ బూత్‌లపై సాయుధుల దాడి
- ఓట్లు వేయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపణలు

వివరాలు-6లో

# నిన్ను ఓడించిన నేను బచ్చానా?

- నన్ను సింగిల్‌గా ఎదుర్కోలేకే గుంపుగా వస్తున్నావ్
- ఒక్కే ఒక్కడిని ఎదుర్కోనేందుకు నక్కలన్నీ కలిసి వస్తున్నాయి
- ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు ఇవి
- మంచి చేసి మనకు, మోసాలు, కుట్ర దారులకు నడుమ యుద్ధం
- చంద్రబాబుపై సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విమర్శల పరంపర
- అనకాపల్లి జిల్లాలో సాగిన మేమంతా సిద్ధం సభలు

ప్రజలకు మంచి చేసి తాను ఒక్కడినే ఎన్నికలకు వస్తుంటే 75 ఏళ్ల వయసులో పది మందిని పోగేసుకుని ఎందుకు వస్తున్నావని చంద్రబాబును సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. సింగిల్‌గా వస్తున్న తనను ఎదుర్కోనేందుకు బాబుకు ఎందుకు భయమో చెప్పాలన్నారు. ఒక్కే ఒక్కడిని ఎదుర్కోనేందుకు నక్కలన్నీ కలిసి వస్తున్నాయన్నారు. తాను బచ్చా అయితే తన చేతిలో చిత్తుచిత్తుగా ఓడిపోయి కేవలం 23 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకున్న నిన్ను ఏమనాలని చంద్రబాబును ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 19వ రోజు అనకాపల్లి జిల్లాలో కొనసాగుతోంది. యాత్రలో భాగంగా శనివారం(ఏప్రిల్20) చింతపాలెం వద్ద జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడారు.



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# ఆడబిడ్డలకు టీడీపీ పుట్టినిల్లు

- ఆడపిల్లలను చదివించాలని పిలుపునిచ్చిన వ్యక్తి ఎన్టీఆర్
- ప్రతి ఇంటికి మహిళే ఆర్థిక మంత్రి
- కూటమి రాగానే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం
- ఆడపిల్లలను చదవించి నైపుణ్యం పెంచితే ప్రపంచాన్ని శాసిస్తారు
- జగన్ నొక్కిందెంతో... బొక్కిందెంతో చెప్పాలి
- ఆడబిడ్డల మధ్య నా జన్మదినాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉంది
- గూడూరు మహిళల ముఖాముఖిలో టీడీపీ అధినేత చంద్రబాబు


3లో

ఆడబిడ్డలకు టీడీపీ పుట్టినిళ్లులాంటిదని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి ఆడబిడ్డను చదవించాలని పిలుపునిచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశానికి ఆర్థిక మంత్రిగా మహిళే ఉన్నారని...ప్రతి ఇంటికీ మహిళ ఆర్థిక మంత్రే అన్నారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని తిరుపతి జిల్లా గూడురులో శనివారం మహిళలతో చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ నా జీవితంలో చాలా సార్లు ఆడబిడ్డలతో మాట్లాడాను కానీ ఈ రోజు ఆడబిడ్డల జోరు చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. నా పుట్టిన రోజు మీ మధ్యలో జరుపుకోవడం నా పూర్వ జన్మసుకృా ఎతంగా భావిస్తున్నాను. పుట్టినరోజు వేడుకలు జరుపుకోడానికి నేను పెద్దగా ఇష్టపడను. 45 ఏళ్ల రాజకీయ జీవితంలో నేనేమీ కోరుకోలేదు.

## అంతా ఇంతే!




అందుకేనేమో మీతో పొత్తు కుదుర్చుకుంది సార్

## కేసీఆర్‌లో ఫ్రస్ట్రేషన్

# పెరిగిపోయింది

- ఎమ్మెల్యేలను కాపాడుకోలేకపోతున్నారు : కిషన్ రెడ్డి
- ఓటమిని కేసీఆర్, కేటీఆర్ ఇంకా అంగీకరించడం లేదు
- లిక్కర్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో బీఆర్ఎస్ కూరుకుపోయిందని విమర్శ
- బీఆర్ఎస్ పూర్తిగా బలహీనపడిందని వ్యాఖ్య


6లో

బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా బలహీన పడిందని ఆ పార్టీ పని అయిపోయినట్టేనని కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. గులాబీ పార్టీ ఓడిపోయి ఐదు నెలలు గడిచినా.. కేసీఆర్, కేటీఆర్ ఇంకా ఓటమిని అంగీకరించలేదని ఎద్దేవా చేశారు.

## పవన్ కల్యాణ్‌కు ఊపిరితిత్తుల్లో నెమ్ము


3లో

- ఇటీవల తరచుగా అనారోగ్యం బారినపడుతున్న జనసేనాని
- కొన్ని రోజుల కిందట తీవ్ర జ్వరంతో హైదరాబాద్ వెళ్లిపోయిన పవన్
- మళ్లీ వచ్చి చంద్రబాబుతో ఉమ్మడిగా ఎన్నికల ప్రచారం
- ఇప్పటికీ పవన్ అస్వస్థతతో బాధపడుతున్నారన్న జనసేన పార్టీ

# పథకాలే ప్రచార అస్త్రాలు

- పంద్రాగస్టులోపు రుణమాఫీ చేసి తీరుతాం
- కేసీఆర్ పిట్టల దొరలా ఏదేదో మాట్లాడుతున్నారు
- బీజేపీకి ఓటేస్తే మునిగిపోద్ది
- సీఎం రేవంత్ రెడ్డి


6లో

కాంగ్రెస్ సర్కారు పథకాలు చూసి కేసీఆర్ కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని సీఎం రేవంతడ్డి ధ్వజమెత్తారు. పిట్టల దొరలా మారి, కేసీఆర్ ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శించారు. మెదక్ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం, కార్నర్ మీటింగ్లో మాట్లాడారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో మెదక్ జిల్లాకు ఒక్క పరిశ్రమైనా వచ్చిందా? అని ప్రశ్నించిన రేవంత్, దుబ్బాకకు మోదీ ఇచ్చిన నిధులెన్నో రఘునందన్ రావు చెప్పాలని సవాల్ చేశారు.ఆగస్టు 15లోగా రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. వచ్చే వరి పంటకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.

## టీడీపీ జాతీయ కార్యాలయంలో ఘనంగా టీడీపీ అధినేత జన్మదిన వేడుకలు



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు భారీ కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మనదేశ రాజకీయ రంగంలో సుస్పష్టమైన ప్రణాళిక, దార్శనికత, ముందుచూపు కలిగిన అతి కొద్ది మంది నాయకుల్లో చంద్రబాబు నాయుడు ఒకరు. విజన్ 2020 పేరుతో నేడు ఇరు తెలుగు రాష్ట్రాలు సాధించబోయే అభివృద్ధికి ఏనాడో బీజాలు వేసిన రాజకీయ మేధావి చంద్రబాబు. వెన్ను చూపని ధీరత్వమే 74 ఏళ్ల వయస్సులోనూ అలుపెరుగని యోధుడిలా చంద్రబాబును ముందుకు నడుపుతోంది. ప్రజా సంక్షేమంకోసం, రాష్ట్రాభివృద్ధికోసం చంద్రబాబు చేసిన కృషిని, సేవలు వెలకట్టలేనివి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తొమ్మిదేళ్ల పరిపాలనలో, విభజిత నవ్యాంధ్రలో 5 ఏళ్ల పాలనలోనూ చంద్రబాబుకు ప్రత్యేకమైన స్థానం ఉంది. భారతదేశ చిత్రపటంలో ఏపీని అగ్రగామిగా నిలిపిన ఘనత చంద్రబాబుదే. కష్టాల సుడిగుండంలో ఉన్న నవ్యాంధ్రను ఒడ్డుకుచేర్చడానికి ఒక కర్మ యోగిలా కార్యాచరణతో ముందుకు సాగారు. అమరావతి రాజధాని, పోలవరం నిర్మాణాలతో పాటు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించారు. పరిశ్రమలు పెట్టుబడులు తీసుకొచ్చి లక్షలాది మంది యువతకు ఉపాధి కల్పించారు. విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశారు.

కానీ దురదృష్టవశాత్తు ఓ సైకో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అన్ని విధాల నాశనం చేశాడు. నష్టపోయిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారు. మరో నెల రోజుల్లో చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావటం ఖాయం. త్వరలోనే రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు రానున్నాయని టీడీపీ నేతలు అన్నారు.

# నిన్ను ఓడించిన నేను బచ్చానా?

- నన్ను సింగిల్‌గా ఎదుర్కోలేకే గుంపుగా వస్తున్నావ్
- ఒక్కే ఒక్కడిని ఎదుర్కొనేందుకు నక్కలన్నీ కలిసి వస్తున్నాయి
- ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు ఇవి
- మంచి చేసి మనకు, మోసాలు, కుట్ర దారులకు నడుమ యుద్ధం
- చంద్రబాబుపై సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి విమర్శల పరంపర
- అనకాపల్లి జిల్లాలో సాగిన మేమంతా సిద్ధం సభలు



అనకాపల్లి : ప్రజలకు మంచి చేసి తాను ఒక్కడినే ఎన్నికలకు వస్తుంటే 75 ఏళ్ల వయసులో పది మందిని పోగేసుకుని ఎందుకు వస్తున్నావని చంద్రబాబును సీఎం



వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. సింగిల్‌గా వస్తున్న తనను ఎదుర్కొనేందుకు బాబుకు ఎందుకు భయమో చెప్పాలన్నారు. ఒక్కే ఒక్కడిని ఎదుర్కొనేందుకు నక్కలన్నీ కలిసి వస్తున్నాయన్నారు.తాను బచ్చా అయితే తన చేతిలో చిత్తుచిత్తుగా ఓడిపోయి కేవలం 23 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకున్న నిన్ను ఏమనాలని చంద్రబాబును ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 19వ రోజు అనకాపల్లి జిల్లాలో కొనసాగుతోంది. యాత్రలో భాగంగా శనివారం(ఏప్రిల్20) చింతపాలెం వద్ద జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 అందరూ తన చుట్టూ బాణాలు పట్టుకుని నిలుచున్నారన్నారు.ఇంటింటికి జరిగిన మంచిని కొనసాగించాలని పెత్తందార్ల మీద యుద్ధం కొనగించడానికి వచ్చిన ప్రజా సైన్యమిది. మూడు వారాల్లో జరగబోతున్న ఈ ఎన్నికలు ఇంటింటి చరిత్రను నిర్ణయించే ఎన్నికలుగా గుర్తుండిపోతాయి. ఈ ఎన్నికలు పేదలు, రైతులు, పిల్లలు, అక్క,చెల్లెమ్మలు, అవ్వాతాతలు, పేద సామాజికవర్గాల వారి ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు. మంచి చేసి మనకు, మోసాలు, కుట్రలతో వచ్చే వారికి మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రతి ఇంటికి మంచి చేసి మనం, ప్రతి వర్గానికి మోసం చేసి వారు ఎన్నికల కోసం మళ్లీ భ్రమలు కల్పిస్తున్నారు. మళ్లీ మోసానికి దిగుతున్న ఈ అన్యాయస్తులను ఓడించేందుకు సిద్ధం కావాలి. జగన్‌ను ఓడించాలని వారు, పేదలను గెలిపించాలనే మా మధ్య జరిగే 2024 ఎన్నికలు చరిత్రలో నిలిచిపోతాయి మన ఈ సిద్ధం సభలు చూసి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు, బస్సులు పరిగెడుతున్నాయి.ఉక్రోశం, కడుపు మంటతో చంద్రబాబు తన మీద రాళ్లు వేయమంటున్నాడు. నా మీద యుద్ధం చేయమంటున్నాడు. ఇది చంద్రబాబు, దత్తపుత్రుడు వాళ్ల వదినమ్మల ఎజెండా. రాష్ట్రాన్ని దోచుకోవడానికి, దోచుకున్నది దాచుకోవడానికి వాళ్లకు అధికారం కావాలట. ఈ మధ్య బాబు జగన్ ఒక బచ్చా అంటున్నాడు. కృష్ణుడిని బచ్చా అనుకున్న కంసుడు, పూతన రాముడిని బచ్చా అనుకున్న మారీచుడు లాంటి వాళ్లు... రామోజీ, రాధాకృష్ణలు. విలన్లకు హీరోలు బచ్చాల్లాగే కనిపిస్తారు అని సీఎం జగన్ అన్నారు.

## సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన టీడీపీ నేతలు



అనకాపల్లి, సూర్య బ్యూరో ప్రతినిధి : అనకాపల్లి జిల్లా గొడిచర్ల నైట్ స్టే పాయింట్ నుంచి ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి 19వ రోజు బస్సుయాత్ర ప్రారంభమైంది. అనకాపల్లి జిల్లా గొడిచర్ల నైట్ స్టే పాయింట్ వద్ద నర్సీపట్నం అనకాపల్లి నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ నుంచి ముఖ్యమంత్రి వైయస్.జగన్ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పలువురు సీనియర్ నేతలు చేరారు . టీడీపీ నుంచి చేరిన నేతలకు ముఖ్యమంత్రి కండువాలు వేసి వైయస్సార్సీపీలోకి ఆహ్వానించారు. నర్సీపట్నం నుంచి టీడీపీ సీనియర్ నేత రుత్తల ఎర్రాపాత్రుడు, పాపయ్య పాలెంకు చెందిన వి లక్ష్మీ వైయస్సార్సీపీలో చేరారు. అనకాపల్లి నుంచి టీడీపీ యూత్ విభాగం నేత ఆడారి కిషోర్ వైయస్సార్సీపీలో చేరారు.

### హత్యలు ఆపండి.. లేదంటే వైసీపీ నుంచి
## వచ్చే రియాక్షన్ తట్టుకోలేరు : సజ్జల



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి: మనుషుల ప్రాణాలు తీసేందుకు కూడా టీడీపీ నేతలు వెనుకాడటం లేదని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. టీడీపీ కార్యకర్తలు బైక్ తో ఢీకొట్టడం వల్లే వైసీపీ కార్యకర్త వెంకటరెడ్డి చనిపోయారని తెలిపారు. లోకేశ్ నామినేషన్ సమయంలో జరిగిన గొడవలో వెంకటరెడ్డి మృతి చెందారు. తెలుగుదేశం పార్టీ హింసా రాజకీయాలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. మనుషుల ప్రాణాలు తీసేందుకు కూడా వెనుకాడటం లేదని అన్నారు. తాము ఎంతో సంయమనాన్ని పాటిస్తున్నామని, నిగ్రహంతో ఉన్నామని చెప్పారు. ఇప్పటికైనా దాడులు, హత్యలు ఆపాలని... రెచ్చగొట్టడం మానాలని దండం పెట్టి అడుగుతున్నామని అన్నారు. లేకపోతే వైసీపీ నుంచి వచ్చే రియాక్షన్ ను తట్టుకోలేరని హెచ్చరించారు. దాడులు వాళ్లే చేసి ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తున్నారని మండిపడ్డారు. టీడీపీకి ఇవే ఆఖరి ఎన్నికలని చెప్పారు. వెంకటరెడ్డి కుటుంబానికి వైసీపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# సీఎం సొంత జిల్లాలో శాంతి భద్రతలు లేవు

- వైసీపీ పాలన చూస్తుంటే పాకిస్థాన్‌లో ఉన్నామా లేక ఖలిస్తాన్‌లో ఉన్నామా అనే భావన కలుగుతోంది
- ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి తన భర్త నామినేషన్ లో పాల్గొన్న మంత్రి ఆదిమూలపు సురేష్ భార్యపై చర్యలు తీసుకోవాలి
- గులకరాయి కేసులో కావాలనే బోండా ఉమాను ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు
- వర్ల రామయ్య, దేవినేని ఉమామహేశ్వరరావు



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : కడప జిల్లాలో శాంతిభద్రతలు రోజురోజుకి క్షీణిస్తున్నాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మండిపడ్డారు. శనివారం నాడు టీడీపీ నేతలు వెలగపూడిలోని సచివాలయంలో ఎన్నికల అధికారిని కలిసి పలు అంశాలపై పిర్యాదు చేశారు. అనంతరం వర్ల రామయ్య మాట్లాడుతూ పులివెందులలో టీడీపీని లేకుండా చేయాలని సీఎం జగన్ దుర్మార్గపు ఆలోచన చేస్తున్నారు. లింగాల మండలం మురారిచింతల గ్రామానికి చెందిన టీడీపీ సానుభూతి పరులైన సరిపాల చెలమారెడ్డి వృద్ధ దంపతులపై వైసీపీ నాయకులు అనుచితంగా దాడి చేశారు. కేవలం టీడీపీకి ఓటేస్తారనే ఉద్దేశ్యంతోనే అక్రమంగా దాడికి పాల్పడ్డారు. వైసీపీ పాలన చూస్తుంటే పాకిస్థాన్ లేక ఖలిస్తాన్‌లో ఉన్నామా అనే భావన కలుగుతోంది. వృద్ధురాలిపై కనికరం లేకుండా చీర పట్టి లాగి మరి దాడి చేయడం హేయమైన చర్య. చుట్టుపక్కల మహిళలు తిరగబడితే పారిపోవడం సిగ్గుచేటు. ఇందుకు సంబంధించిన వీడియోలు ఈసీ అధికారులకు చూపిస్తే ఆశ్చర్యపోయారు.ఇంత అమానుషంగా దాడి చేసినప్పటికీ వైసీపీ రౌడీమూకలపై పోలీసులు బెయిలబుల్ సెక్షన్లు పెట్టడం దుర్మార్గం. ఈ విధంగా లా అండ్ ఆర్డర్ నడిస్తే కడపలో ఎన్నికలు అనవసరం. రౌడీ మూకలను వెనకేసుకొస్తున్న ఎస్ఐ, సీఐలను వెంటనే సస్పెండ్ చేయాలి. కడప జిల్లాలో శాంతిభద్రతలు కాపాడాలని నూతనంగా వచ్చిన కడప ఎస్పీ చర్యలు తీసుకోవాలి. కొండపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదిమూలపు సురేష్ నామినేషన్ కార్యక్రమంలో, ర్యాలీలో కర్ణాటక ఆదాయపు పన్నుల విభాగం అధికారిగా పనిచేస్తున్న ఆయన భార్య విజయలక్ష్మి పాల్గొనడంపై సీఈఓకు ఫిర్యాదు చేశాం. చట్టబద్ధంగా ఎన్నికలు ముగిసే వరకు విజయలక్ష్మి ఇక్కడకు రాకూడదు. నిబంధనలకు విరుద్ధంగా తన భర్త నామినేషన్, ర్యాలీలో పాల్గొన్న విజయలక్ష్మిని వెంటనే సస్పెండ్ చేయాలి. ఐఆర్ ఎస్ ఆఫీసర్ గా విజయలక్ష్మి కొనసాగడానికి అర్హత లేదని, ఆమెను సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని కోరాం.ఉద్యోగస్తులు పోస్టల్ బ్యాలెట్ల ఓట్లు వేయడానికి ఇతర రాష్ట్రాల్లో కల్పించినట్లు స్పెషల్ క్యాజువల్ లీవ్ ఇవ్వాలని సీఈవోను కోరడం జరిగింది. తెలంగాణలో లీవ్ ఇచ్చిన జీఓను అందజేశాం తప్పకుండా ఉద్యోగస్తులకు స్పెషల్ క్యాజువల్ లీవ్ ఇవ్వాలి. గులకరాయి దాడి కేసులో పోలీసులు అన్యాయంగా వ్యవహరిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుస్తారనే ఉద్దేశ్యంతోనే బోండా ఉమాపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. వెల్లంపల్లి ఓడిపోతాడనే ఉద్దేశ్యంతోనే తప్పుడు కేసులు పెడుతున్నారు. దీనిపై రేపు కేంద్ర పోలీస్ అడ్వైజర్ ను కలిసి రాష్ట్రంలో పోలీసుల తీరు వివరిస్తాం.ఇప్పటికీ వడ్డెరకాలనీకి చెందిన ఐదుగురు పోలీస్ కస్టడీలో ఉన్నారు. కోర్టులో సెర్చ్ వారెంట్ వేసినప్పటికీ వారి ఆచూకీ తెలపకుండా పోలీస్ స్టేషన్లు తిప్పుతున్నారు. ఎవరిని సంతృప్తి పరచడానికి, ఎవరి కళ్లల్లో ఆనందం చూడడానికి పోలీసులు దొంగ నాటకం ఆడుతున్నారు? అమాయకులపై వడ్డెర పిల్లలను బలితీసుకోవద్దని కోరుతున్నా. కోడికత్తి కేసులో దళితుడైన శ్రీనును ఐదేళ్లు జైల్లో పెట్టారో.. సతీష్ పై అదేవిధంగా ఉంచేలా జరుగుతున్న చర్యలు సరైనవి కాదు. ఈ కేసును చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా విచారణ చేపట్టాలి. ఈ కేసులో అన్యాయంగా బోండా ఉమను ఇరికించే ప్రయత్నం చేయవద్దు. అలా చేస్తే పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా భవిశ్యత్తులో తప్పకుండా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వర్ల రామయ్య అన్నారు. అనంతరం మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోనికి రావడం కోసం డ్రామాలాడుతున్నారన్నారు.ప్రజల దగ్గర సింపతి కోసం దాడులు చేయించుకొని బలహీనవర్గాలను బలి చేస్తున్నారు. 2019 ఎన్నికల్లో కోడి కత్తి శీను, 2024 లో గులకరాయి సతీష్ బలహీన వర్గాల బిడ్డలను పోలీసులు కేసుల్లో ఇరికిస్తున్నారు. సతీష్ తండ్రి రాయి సతీష్ విసిరినట్లు వీఆర్వో కి చెప్పారని రిమాండ్ రిపోర్ట్ లో పేర్కొన్నారని ఇంతకంటే పెద్ద కట్టుకథ ఉంటుందా అని దేవినేని పోలీసుల తీరుపై ఆగ్రహించారు. పోలీసులు అత్యుత్సాహంతో జగన్ పట్ల ఉన్న స్వామి భక్తిని ప్రదర్శించడానికి తప్పుడు కేసులు పెడితే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. తప్పుడు కేసులు పెట్టిన పోలీసులు ఇప్పటికే ట్రాన్స్ఫర్ అయ్యారని గుర్తు చేశారు. బోండా ఉమా నీ ఈ కేసులో ఇరికించాలని పోలీసులు ప్రయత్నిస్తున్నారన్నారు. పోలీస్ కమిషనర్ వెల్లంపల్లి పై ఈసీకి ఫిర్యాదు చేశామని, పోలీస్ అబ్జర్వర్ కూడా ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. జూన్ 4 తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం వస్తుందని అక్రమ కేసులు పెట్టి ప్రజలను వేధించిన పోలీసులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు.

## మాదిగల సమస్యలు పరిష్కరిస్తాం



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : అధికారంలోకి రాగానే మాదిగలకు ఎన్డీఏ న్యాయం చేస్తుందని విజయ వాడ పశ్చిమ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి హామీ ఇచ్చారు. మాదిగల సంక్షేమానికి ప్రధాని మోదీ, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు కట్టుబడి ఉన్నారని చెప్పారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వ హయాంలో మాదిగలకు అన్ని రంగాల్లోనూ అధిక ప్రాధాన్యం ఇచ్చారని, వారి సంక్షేమానికి కృషి చేశారని సుజనా చౌదరి అన్నారు. చిట్టినగర్ విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఎంఆర్ పీఎస్ నాయకులు పల్లె పోగు ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన మాదిగల ఆత్మీయ సమావేశానికి సుజనా చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏపీలో టీడీపీ-బీజేపీ- జనసేనప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన వెంటనే మాదిగలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఉప కులాలకు రిజర్వేషన్ ఫలితాలు అందేలా చేయడం కోసం ఎస్సీ వర్గీకరణ జరపాలని ఎం.ఆర్.పి.ఎస్. గత మూడు దశాబ్దాలుగా పోరాటాలు చేస్తోందని ఈ పోరాటాలకు ఎన్డీఏ కూటమి అండగా ఉందని సుజనా చౌదరి తెలిపారు. మాదిగలకు రిజర్వేషన్ ఫలాలు అందడం లేదని అంగీకరిస్తూ, ఈ అన్యాయానికి త్వరగా ముగింపు పలకడానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. అందుకోసం కమిటీని ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. మాదిగలకు ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో పెద్ద న్యాయపోరాటమే జరుగుతోందని వివరించారు. పశ్చిమ నియోజకవర్గ మాదిగలు ఐక్యంగా ఉండి కూటమిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి మాట్లాడుతూ వర్గీకరణ జరగాలన్నా, అందరికీ సమాన అవకాశాలతో పాటు ఏపీ అభివృద్ధి చెందాలన్నా ఎన్డీఏ కూటమిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

# 22న ఏపీ టెన్త్ ఫలితాలు

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరై ఫలితాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతగానో ఎదురుచూస్తున్న బిగ్‌అప్‌డేట్ వచ్చేసింది. ఆంధ్రప్రదేశ్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ మార్చి 18 నుంచి మార్చి 30 వరకు నిర్వహించిన పదో తరగతి పరీక్ష ఫలితాలు సోమవారం ప్రకటించనున్నారు. ఈ మేరకు సోమవారం ఉదయం 11 గంటలకు పదో తరగతి ఫలితాలు విడుదల చేయనున్నట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలో మార్చి18 నుంచి మార్చి 30 వరకు జరిగిన పదో తరగతి పరీక్షలకు దాదాపు 6 లక్షల 30 వేల 633 మంది విద్యార్థులు హాజరయ్యారు. 3 వేల 473 పరీక్షా కేంద్రాల్లో విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాశారు. పరీక్షల ప్రక్రియ ముగిసిన వెంటనే అధికారులు మూల్యాంకన ప్రక్రియను ప్రారంభించి ఈ నెల 8వ తేదీతోనే ముగించారు. మరోసారి జవాబు పత్రాల పరిశీలన, మార్కుల నమోదు, కంప్యూటీకరణ ప్రక్రియను సైతం ఇప్పటికే పూర్తి చేశారు. ఎస్ఎస్‌సీ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో స్టూడెంట్స్ ఫలితాలను చెక్ చేసుకునేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.

**వెబ్‌సైట్‌లో ఫలితాలు ఇలా చెక్ చేసుకోండి**

టెన్త్ క్లాస్ రిజల్ట్స్ విడుదల చేయగానే ఎలాంటి సాంకేతిక పరమైన సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలను అధికారులు తీసుకుంటున్నారు. అధికారికంగా పరీక్షా ఫలితాలు విడుదల చేసిన వెంటనే విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు స్వయంగా ఆన్‌లైన్‌లో చెక్ చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. దాదావు 6.3 లక్షల రెగ్యులర్ విద్యార్థులతో పాటు మరో లక్ష వరకు ప్రైవేట్‌లో పరీక్షలు రాసిన వారు ఒకేసారి చెక్ చేసుకున్నా సర్వర్ సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అలాగే గ్రేడింగ్ ప్రక్రియను సైతం పూర్తి చేసి మార్కుల షీట్స్‌ను ప్రిపేర్ చేస్తున్నారు.

# జగన్‌పై దళిత సమాజం తిరగబడింది

సత్యవేడు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : సత్యవేడు ప్రజలకు ధన్యవాదాలు. గతంలో ఎన్నో సార్లు సత్యవేడు క్లాక్ టవర్ వద్ద సభలు పెట్టాను. కానీ ఎన్నడూ లేని విధంగా ఉంది. సమరానికి సై అంటూ సత్యవేడు తొడకొడుతోంది. ప్రజల్లో తిరుగుబాటు వచ్చింది. ప్రత్యేకంగా దళితుల్లో వచ్చిన తిరుగుబాటు చూసి జగన్ రెడ్డి వెన్నులో వణుకు మొదలైంది. ఎక్కడో వుంగనూరులో ఉంటూ సత్యవేడులోని ఇసుక, గ్రావెల్, మట్టి మొత్తం దొంగిలించి చెన్నైలో అమ్ముకుంటున్నాడు. ప్రశ్నిస్తే.. నువ్వు ఎమ్మెల్యేగా పనికిరావు అన్నారు. అలాంటి అరాచక శక్తుల్ని ఎదురొడ్డిన నాయకుడు కోనేటి ఆదిమూలం. తెలుగుదేశం పార్టీలోనే జెడ్పీటీసీగా, ఫ్లోర్ లీడర్ గా, జిల్లా పార్టీలో పని చేశారు. పెత్తందారీ వ్యవస్థపై తిరుగుబాటు చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఐఏఎస్ అధికారిగా పని చేసిన వ్యక్తి అవమానాలు భరించలేక తిరుగుబాటు చేసి వేరే పార్టీ నుండి పోటీ చేస్తానని బీజేపీలో చేరారు. ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. నా దళితులు.. నా దళితులు అంటూ దళితుల్ని ఊచకోత కోసిన సైకో ఈ జగన్ రెడ్డి. సత్యవేడు సాక్షిగా చెబుతున్నా. రేపు జరిగే ఎన్నికల్లో 29 ఎస్సీ నియోజకవర్గాల్లో కూటమి విజయఢంకా మోగిస్తుంది. అవినీతి డబ్బు వెదజల్లి, మద్యం ఇచ్చి, బస్సుల్లో జనాన్ని తరలించినా ఎవరూ సభల్లో ఉండడం లేదు. అలాంటి సభల నుండి జగన్ రెడ్డి మాట్లాడుతున్నా.. నా నోటి నుండి ఏ రోజైనా తప్పుడు మాట వచ్చిందా? 45 ఏళ్లుగా నిజాయితీని నమ్ముకుని, నీతిగా రాజకీయం చేశాను. అలాంటి నాపై తప్పుడు కేసులు పెట్టాడు. ఒకప్పుడు సమైక్య రాష్ట్రంలో.. మహారాష్ట్రలో బాబ్లీ ప్రాజెక్టు కడుతుంటే దాన్ని అడ్డుకున్నందుకు నాపై ఒక కేసు పెట్టారు. అది కూడా ప్రజలకు, నా రాష్ట్రానికి అన్యాయం జరగకూడదని పోరాటం చేశాను. అలాంటి నాపై గత ఐదు సంవత్సరాల్లో ఈ సైకో ఏకంగా 22 కేసులు పెట్టాడు. వందలాది మంది తెలుగుదేశం పార్టీ నేతలపై, జనసేన, బీజేపీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టాడు.

### కేజీఎఫ్-3ని చూడాలంటే
## సర్వేపల్లికి రావాలి : చంద్రబాబు



నెల్లూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు శనివారం నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరులో ప్రజాగళం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఈ ఎండల కారణంగా కలుగుతున్న మంట కంటే, ఈ ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న మంటే ఎక్కువగా ఉందని అన్నారు. ఎండల బాదుడు కంటే వైసీపీ ప్రభుత్వ బాదుడే ఎక్కువగా ఉందని ఈ సభను చూస్తే అర్థమవుతోందని, రాజకీయ వేడి ముందు వేసవి వేడి కొట్టుకుపోతుందని పేర్కొన్నారు. ఈ అగ్నిలో మే 13న వైసీపీ మసైపోతుందని వ్యాఖ్యానించారు. ఈ ముఖ్యమంత్రికి ఒళ్లంతా అహంకారం. ఎక్కడికక్కడ దోచుకోవడం తప్ప ఇంకేమీ తెలియదు. ఇలాంటి ముఖ్యమంత్రిని ఇంటికి పంపించాలి. ఇందాక సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కొన్ని విషయాలు చెప్పారు. నేను ఎప్పుడో కేజీఎఫ్-1, కేజీఎఫ్-2 అని విన్నాను. ఎందుకంటే, నా నియోజకవర్గం కుప్పం పక్కనే కేజీఎఫ్ ఉంటుంది. కుప్పంలో కూడా గోల్డ్ మైన్స్ ఉన్నాయి. కానీ కేజీఎఫ్-1, కేజీఎఫ్-2 చూడాలంటే కోలార్ వెళ్లాలి. కేజీఎఫ్-3 చూడాలంటే సర్వేపల్లికి రావాలి. కేజీఎఫ్ అంటే కాకాణి గోవర్ధన్ ఫీల్డ్స్. కాకాణీ.. కేజీఎఫ్ ను సృష్టించుకున్నావు... అందులోనే నిన్ను పాతిపెడతా. అక్రమంగా క్వార్ట్జ తవ్వకాలు, సిలికా తవ్వకాలు, గ్రావెల్ తవ్వకాలు. ఈ అవినీతి మంత్రి ఎంత లోతుకు కూరుకు పోయాడంటే మళ్లీ పైకొచ్చే అవకాశమే లేదు. శాశ్వతంగా గోతిలోనే ఉంటాడు! నువ్వు తవ్విన గోతులే, నువ్వు కొట్టిన కొండలే, నువ్వు దోచిన ఈ సహజ వనరులే నీ రాజకీయ జీవితానికి సమాధి కట్టబోతున్నాయి. ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండమని హెచ్చరిస్తున్నా అన్నారు. ఇది కాకాణి ఇలాకా. ఆయన వ్యవసాయ మంత్రిగా ఉన్నారు. ఆయనకు రైతుల కష్టాలు తెలుసా? రైతులకు ఆయన వల్ల మేలు జరిగిందా? ఇలాంటి మంత్రి ఉండడం సర్వేపల్లికి పట్టిన ఖర్మ. ఈయన అరాచకాలు, అక్రమ టోల్ గేట్ తో కృష్ణపట్నం నుంచి కంటైనర్ టెర్మినల్ తమిళనాడుకు వెళ్లిపోయింది. తద్వారా 10 వేల మంది ఉపాధి కోల్పోయారు. మితి మీరిన జోక్యం, మితిమీరిన దోపిడీతో ఇష్టారాజ్యంగా వ్యవహరించాడు. అలాంటి వ్యక్తిపై పోరాడి పోరాడి సోమిరెడ్డి బక్కచిక్కి పోయాడు. అతడు మాత్రం దోచుకుని దోచుకుని ఒళ్లు బలిసిపోయింది. ఈ గూడూరు ప్రాంతంలో ఒక్క సిలికా ద్వారానే రూ.4,500 కోట్లు దోపిడీ జరిగింది. లీజు దారులను తరిమేసి టన్నుకు రూ.1400 వసూలు చేస్తున్నారు. క్వార్ట్జ టన్ను రూ.3 వేలు ఉంటే, అక్రమంగా తవ్వేస్తూ రూ.50 వేలకు అమ్ముకుంటున్నారు.


# ప్రజల కోసం రెట్టించిన ఉత్సాహంతో చంద్రబాబు

- మహిళా సాధికారితకు చంద్రబాబు, లోకేష్ పెద్దపీట
- మహిళలను ఆదుకునేందుకే సూపర్ - 6 పథకాలు
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో నారా బ్రాహ్మణి



మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర ప్రజల కోసం టిడిపి అధినేత చంద్రబాబునాయుడు రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తారని, ఈ విషయంలో ఆయనకు మరెవరూ సాటిరారని నారా బ్రాహ్మణి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి రూరల్ యర్రబాలెం సంధ్య స్పైసెస్ కంపెనీని శనివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న మహిళా కూలీలతో బ్రాహ్మణి మాట్లాడుతూ మహిళా సాధికారిత, ఆర్థిక స్వావలంబన కోసం చంద్రబాబు నాయుడు, లోకేష్ నిరంతరం పరితపిస్తారు. డ్వాక్రా సంఘాల్లో ప్రస్తుతం కోటి మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, డ్వాక్రాగ్రూపులు ఈ స్థాయికి చేరాయంటే అందుకు చంద్రబాబే కారణం. ఉమ్మడి రాష్ట్రంలో మొట్టమొదటి మహిళా స్పీకర్ గా ప్రతిభా భారతికి అవకాశం ఇచ్చింది చంద్రబాబే. ఆర్థిక ఇబ్బందులు మహిళల విద్యకు అడ్డంకి కాకూడదన్న ఉద్దేశంతో ఇటీవల కలలకు రెక్కలు అనే కార్యక్రమాన్ని ప్రకటించారు. దీని ద్వారా ఎంత పెద్ద చదువుకైనా బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణసౌకర్యం లభిస్తుంది. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు పెద్దఎత్తున ఇంజనీరింగ్ కళాశాలలు, ప్రొఫెషనల్ కోర్సుల ఏర్పాటు ద్వారా యువతకు ఉపాధి కల్పించారు. రాష్ట్రంలో గత అయిదేళ్లుగా నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ బిల్లులు విపరీతంగా పెరిగిపోవడంతో సామాన్యుల బతుకు దుర్భరంగా మారింది. పేదప్రజలను కష్టాలనుంచి ఉపశమనం కలిగించేందుకే సూపర్-6 పథకాలను ప్రకటించారు. మహిళల ఆదాయాన్ని పెంచి వారికి ఆర్థికంగా చేయూత నందించాలని నారా లోకేష్ మంగళగిరిలో స్త్రీశక్తి పథకాన్ని అమలుచేస్తూ వారి స్వావలంబనకు కృషిచేస్తున్నారు. మంగళగిరి ప్రజల కోసం సొంతనిధులతో 29సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో మీరంతా ఆయనను ఆశీర్వదించే మరింత మెరుగైన సంక్షేమ కార్యక్రమాలను పేదలకు అందిస్తారని బ్రాహ్మణి చెప్పారు.

**అన్నా క్యాంటీన్లు ఎత్తేసి మా పొట్టగొట్టారు :** యర్రబాలెం సంధ్య స్పైసెస్ లో పనిచేస్తున్న మహిళా కూలీలు నారా బ్రాహ్మణి ఎదుట తమ కష్టాలు చెప్పుకున్నారు. గతంలో అన్నాక్యాంటీన్ ద్వారా 5రూపాయలతో మా ఆకలి తీరేది. జగన్ ప్రభుత్వం వచ్చాక అన్నాక్యాంటీన్లు ఎత్తేసి మా పొట్టగొట్టారని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామంలో పబ్లిక్ టాయిలెట్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. రోడ్లన్నీ అస్తవ్యస్థంగా మారడంతో పని ప్రాంతానికి రావడానికి అవస్థలు పడుతున్నాం. గత అయిదేళ్లుగా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. విద్యుత్ బిల్లులు రెట్టింపు అయ్యాయి. చాలీచాలని ఆదాయంతో ఇంటిల్లిపాది పనిచేసినా ఇల్లుగడవడం కష్టంగా ఉంది. గతంలో రాజధాని పనులు జరిగే సమయంలో మా కుటుంబ ఆర్థిక స్థితగుతులు మెరుగ్గా ఉండేవి. వైసిపి అధికారంలోకి వచ్చాక రాజధాని పనులు నిలిపివేయడమేగాక కౌలు కూడా ఇవ్వకపోవడంతో రైతులు సైతం కూలీపనులకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని వాపోయారు. గతంలో ఈ ప్రాంతంలో 6వేల జనాభా ఉంటే ప్రస్తుతం 20వేలకు చేరింది. అయితే పెరిగిన జనాభాకు అనుగుణంగా నీటి సరఫరా లేకపోవడంతో తాగునీటికి కటకటలాడాల్సిన పరిస్థితి నెలకొందని చెప్పారు. నారా బ్రాహ్మణి స్పందిస్తూ మీ అందరికీ అండగా నిలిచేందుకే సూపర్ -6 పథకాలను ప్రకటించారు. మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చేందుకు చంద్రబాబు, లోకేష్ కృషిచేస్తారు. అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి, పేదల ఆకలి తీరుస్తారు, మంగళగిరి నియోజకవర్గంలో నెలకొన్న అన్ని సమస్యల పరిష్కారానికి లోకేష్ వద్ద సమగ్ర ప్రణాళిక ఉంది. అత్యధిక మెజారిటీతో లోకేష్ ను అసెంబ్లీకి పంపాలని నారా బ్రాహ్మణి విజ్ఞప్తిచేశారు.




# పవన్ కల్యాణ్‌కు ఊపిరితిత్తుల్లో నెమ్ము... అభిమానులకు జాగ్రత్తలు చెప్పిన జనసేన

● ఇటీవల తరచుగా అనారోగ్యం బారినపడుతున్న జనసేనాని ● కొన్ని రోజుల కిందట తీవ్ర జ్వరంతో హైదరాబాద్ వెళ్లిపోయిన పవన్ ● మళ్లీ వచ్చి చంద్రబాబుతో ఉమ్మడిగా ఎన్నికల ప్రచారం ● ఇప్పటికీ పవన్ అస్వస్థతతో బాధపడుతున్నారన్న జనసేన పార్టీ

జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఇటీవల తరచుగా అనారోగ్యానికి గురవుతున్నారు. మొన్న వరుసగా రెండుజుల పాటు పిఠాపురంలో ఎన్నికల ప్రచారం చేసిన ఆయన తీవ్ర జ్వరం కారణంగా వెంటనే హైదరాబాదు వెళ్లిపోయారు. మళ్లీ ఇటీవలే పిఠాపురం వచ్చి, టీడీపీ అధినేత చంద్రబాబుతో కలిసి ఉమ్మడి ప్రచార సభల్లో పాల్గొన్నారు. కాగా, పవన్ కల్యాణ్ ఆరోగ్యంపై జనసేన పార్టీ నేడు కీలక ప్రకటన చేసింది. రికరెంట్ ఇన్ ఫ్లుయెంజా కారణంగా పవన్ కల్యాణ్ ఊపిరితిత్తుల్లో నెమ్ముతో బాధపడుతున్నారని, ప్రతి రోజూ ఏదో ఒక సమయంలో ఆయనకు జ్వరం వస్తోందని వెల్లడించింది. ఈ సందర్భంగా పవన్ పర్యటనల సందర్భంగా అభిమానులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో జనసేన పార్టీ తన ప్రకటనలో స్పష్టం చేసింది. పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితి కారణంగా క్రేన్ గజమాలలు వేయవద్దు. అదే విధంగా కరచాలనాలు, ఫొటోల కోసం ఒత్తిడి చేయవద్దు. పూలు చల్లినప్పుడు నేరుగా ఆయన ముఖం మీద పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ మేరకు జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు, అభిమానులకు సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాము అని పేర్కొంది.

# ఆడబిడ్డలకు టీడీపీ పుట్టినిల్లు



● ఆడపిల్లలను చదివించాలని పిలుపునిచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ ● ప్రతి ఇంటికి మహిళే ఆర్థిక మంత్రి ● కూటమి రాగానే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ● ఆడపిల్లలను చదవించి నైపుణ్యం పెంచితే ప్రపంచాన్ని శాసిస్తారు ● జగన్ పాలనలో నిత్యవసర వస్తువల ధరలన్నీ పెరిగాయి ● జగన్ నొక్కిందెంతో... బొక్కిందెంతో చెప్పాలి ● ఆడబిడ్డల మధ్య నా జన్మదినాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉంది ● గూడూరు మహిళల ముఖాముఖిలో టీడీపీ అధినేత చంద్రబాబు

గూడూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆడబిడ్డలకు టీడీపీ పుట్టినిళ్లులాంటిదని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి ఆడబిడ్డను చదవించాలని పిలువునిచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశానికి ఆర్థిక మంత్రిగా మహిళే ఉన్నారని...ప్రతి ఇంటికీ మహిళ ఆర్థిక మంత్రే అన్నారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని తిరుపతి జిల్లా గూడురులో శనివారం మహిళలతో చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ నా జీవితంలో చాలా సార్లు ఆడబిడ్డలతో మాట్లాడాను కానీ ఈ రోజు ఆడబిడ్డల జోరు చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. నా పుట్టిన రోజు మీ మధ్యలో జరుపుకోవడం నా పూర్వ జన్మసుకృతంగా భావిస్తున్నాను. పుట్టినరోజు వేడుకలు జరుపుకోడానికి నేను పెద్దగా ఇష్టపడను. 45 ఏళ్ల రాజకీయ జీవితంలో నేనేమీ కోరుకోలేదు. మీ గుండెల్లో స్థానం కావాలని కోరుకున్నా అన్నారు.

***తిరుపతి ఎంపీగా వరప్రసాద్, గూడూరు ఎమ్మెల్యేగా సునీల్ ను గెలిపించాలి***

త్వరలో జరగనున్న ఎన్నికల్లో తిరుపతి పార్లమెంట్ బీజేపి అభ్యర్థి వరప్రసాద్, గూడూరులో టీడీపీ అభ్యర్థిగా సునీల్ కుమార్ ని గెలిపించాలని కోరుతున్నా. పుట్టిన రోజు నాడు నా ఆడబిడ్డలు, ఆడపడుచులతో కొంత సమయం గడపాలని వచ్చాను. నేను మీ కోసం ఏం చేయబోతున్నానో మీకు తెలియజేయాలని వచ్చా. 14 ఏళ్లు సీఎంగా చేశాను. కష్టాలు, సుఖాలన్నీ తెలిసిన వ్యక్తిని. సీఎంగా ఉన్నా, ప్రతిపక్ష నేతగా ఉన్నా నా ధ్యేయం పేదలను పైకి తీసుకురావడమే. నేను బతికేది పేదల కోసం...తెలుగుజాతి కోసం అన్నారు.

**ఆడబిడ్డలను చదవిస్తే ప్రపంచాన్ని శాసిస్తారు**

చాలా మంది రాజకీయ నాయకులు ఇక్కడ ఉన్న సిలికాన్ ను ఎలా దోచుకోవాలో ఆలోచిస్తున్నారు. స్వర్ణముఖి నదిలో ఇసుకను కొట్టేసి దాని ద్వారా డబ్బులు సంపాదించాలని ఆలోచిస్తురు. నా ఆలోచన మాత్రం ఇక్కడ పరిశ్రమలు రావాలి...యువతకు భవిష్యత్తు ఉండాలి. స్వర్ణముఖి నదిలో ఎక్కడికక్కడ చెక్ డ్యామ్‌లు కట్టి, భూగర్భజలాలు పెంచి ఇసుక దోపిడీ జరక్కుండా చేయాలి. ఈ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా వందల సంఖ్యలో లారీలతో ఇసుకను మాయం చేస్తున్నారు. నా తపనంతా ఆడపిల్లలు, యువత అందరినీ చదివించి మంచి ఉద్యోగాలు వచ్చే విధంగా నైపుణ్యాన్ని పెంచాలి. ఆడబిడ్డలు ప్రపంచాన్ని శాసించే విధంగా ఉండాలన్నదే నా కల. భవిష్యత్తులో నా కోరిక ఒకటే. ప్రపంచంలోనే తెలుగు జాతి నెం.1 గా ఉండాలి. ఆంధ్రప్రదేశ్ లో పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్ది చూపిస్తా అన్నారు.

**నా పుట్టిన రోజున హామీ ఇస్తున్నా**

5 సంవత్సరాలు జేగన్ రెడ్డి మోసపు పాలనలో అందరినీ మోసం చేసి తను ఒక్కడే ఉండాలనుకుంటున్నాడు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా కుంభకోణాలు తప్ప ఏమీలేదు. ఎటు చూసినా ఇసుక దోపిడీ, మద్యం షావులు, భూములు మీద జగన్ రెడ్డి పెత్తనమే. మళ్లీ జగన్ రెడ్డి ప్రభుత్వం వస్తే మనమందరం బానిసలుగా బతకాల్సిన పరిస్తితి. భవిష్యత్తులో నాకున్న ఒకే ఒక కోరిక అది జీరో పోవర్టీ ఆంధ్రప్రదేశ్ చేయడం. మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తానని నా జన్మదిన సందర్భంగా నేను హామీ ఇస్తున్నా. దేశంలో ఒకప్పుడు సంపద ఉండేది కాదు పేదరికమే ఎక్కువ ఉండేది. కానీ, ఇప్పుడు సంపద సృష్టించడం చాలా సులభం. పేదవాళ్లను పైకి తెచ్చి జన్మభూమి స్ఫూర్తిని ఇచ్చానన్నారు.

**ఆడపిల్లలను చదివించాలని పిలువునిచ్చిన వ్యక్తి ఎన్టీఆర్**

మహిళల్లో బ్రహ్మాండమైన చైతన్యం ఉంది. ఒకప్పుడు ఆడబిడ్డలు ఇంట్లోనుంచి బయటకు వచ్చేవారు కాదు. ఆ సమయంలోనే చదివించాలి, ఆడబిడ్డలకు చదువు ముఖ్యం అని మొదటి సారిగా ఎన్టీఆర్ నిర్ణయించారు. పద్మావతి మహిళా యూనివర్శటీని స్థాపించారు. ఆ తర్వాత ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. ఆడబిడ్డలు ఇంటికే పరిమితం కాకూడదు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నా ఆకాంక్ష. 2029లోగా 33 శాతం రిజర్వేషన్లు కల్పించి ఆడబిడ్డలు కూడా మగవారితో సమానంగా ఉండాలని సంకల్పించింది ఎన్టీఆర్. దేశంలోనే మొట్టమొదటిం సారిగా స్థానిక సంస్థల్లో సర్పంచులు, ఎంపీపీ, జడ్పీ ఛైర్మన్ లుగా 8 శాతం రిజర్వేషన్లు ఎన్టీఆర్ కల్పించారు. జనాభాలో 50 శాతం మహిళలు ఉన్నారు. మహిళలు చదువుకోకపోతే సమాజంలో గౌరవం ఉండదు. ఆత్మగౌరవం లేకపోతే మంచిది కాదని నేను డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశాను. పొదుపు ఉద్యమం నేర్పించి మీరు రూపాయి పొదువు చేస్తే పది రూపాయలు వచ్చేలా నేను రుణసదుపాయం కల్పించాను. పసుపు-కుంకుమ ద్వారా రూ.10 వేలు అందించాం. వడ్డీ లేని రుణాలు ఇచ్చాం. గతంలో కాలేజీల్లో 33 శాతం రిజర్వేషన్లు పెట్టి మహిళలు చదువుకునేలా చేశాం. చదువుకోవడం వల్లే మగవాళ్లు ఆడబిడ్డలకు ఎదరుకట్నం ఇచ్చేపరిస్థితి వచ్చిందన్నారు.

**మహిళల ఆత్మగౌరవం నిలబెట్టాలని**

ఒకప్పుడు ఆడబిడ్డలు కట్టెల పొయ్యిపై వంట చేయడం వల్ల పొగ వెళ్లి ఎన్నో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనేవారు. అది గమనించి ఇబ్బందులు పడకూడదని వంట గ్యాస్ ఇచ్చాం. ఇళ్లల్లో కనీసం మరుగుదొడ్డి కూడా ఉండేది కాదు. దానివల్ల ఇబ్బందులు పడేవారు. అది చూసి నేను చాలా బాదపడ్డా. నా ఆడబిడ్డల ఆత్మగౌరవం కాపాడాలని ఆత్మ గౌరవం కింద అందరికీ మరుగు దొడ్లు కట్టించా. కాలేజీల్లో కాస్మొటిక్ అందించి తోడుగా ఉన్నా. ఢిల్లీలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అయితే ఇక్కడ ప్రతి ఒక్క ఇంటికీ ఆర్థిక మంత్రి నా ఆడబిడ్డలే. ఒకప్పుడు మగవాళ్లు డబ్బులు సంపాదించి ఆడవాళ్ల చేతికిస్తే వాటిని అన్నింటికీ సరిపోయేలా ఒక బడ్జెట్ తయారు చేసేవారు. వచ్చే ఎన్నికల్లో ఆడబిడ్డలందరూ తెలుగుదేశానికి ఓటేసి గెలిపించాలి. ఆడబిడ్డలకు పుట్టినిల్లు తెలుగుదేశం అన్నారు

**ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం**

2029లో ఒక దేశం...ఒకే ఎన్నిక విధానం అమలవుతుంది. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలు ఒకేసారి జరుగుతాయి. అప్పుడు ఆడబిడ్డలకు కూడా రిజర్వేషన్లు అమలవుతాయి. అది అమలు చేసేది ఎన్డీయేనే. మహాశక్తి కార్యక్రమం ద్వారా తిరుగులేని శక్తి వంతులుగా చేసే బాధ్యత తెలుగుదేశం తీసుకుంటుంది. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500 లు ఇస్తాం. ఇంట్లో చదువుకునే బిడ్డలు ఎంతమంది ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి తల్లికి వందనం పేరిట సంవత్సరానికి రూ.15,000 లు ఇచ్చే బాధ్యత టీడీపీది. దీపం పథకం కింద సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ప్రతి ఇంటికి ఇస్తాను. ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం. రూ.10 ఇచ్చి రూ.100 రూపాయిలు జగన్ దోచేస్తున్నారు ఆడబిడ్డల కోసం ఆసరా, పెన్షన్ అని మహిళలను మోసం చేశాడు. పెన్షన్ రూ.200 నుంచి రూ.2000కు పెంచాం.

**జగన్ నొక్కిందెంతో.. బొక్కిందెంతో చెప్పాలి**

జగన్మోహన్ రెడ్డి పాలనలో కరెంటు చార్జీలు, గ్యాస్ రేట్లు, నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయి. మద్యం ధరలు, ఆర్టీసీ ఛార్జీలు పెట్రోలు, డీజిల్ అన్నింటిపైనా రేట్లు పెంచి ప్రజల్ని దోచుకున్నారు. జగన్ రెడ్డి బటన్ నొక్కి దోచుకున్నదెంతో, బొక్కేసిందెంతో సమాధానం చెప్పాలి. సిలికాన్ పోయింది, స్వర్ణముఖి నదిలో ఇసుకంతా పోయింది. అనకొండల్లాగా తయారయ్యి కొండలను తవ్వేసి మాయం చేశారు. అందరికీ టీడ్కో ఇళ్లు పూర్తి చేసి చేతికిచ్చే బాధ్యత టీడీపీది. టీడీపీ ప్రభుత్వంలో పేదవారి కోసం ఇళ్లు, వెడల్పయిన రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీరు, కరెంటు, కమ్యూనిటీ భవనాలు కట్టించాం. జగన్ రెడ్డి ఇచ్చిన సెంటు పట్టా ఇళ్లను కొనసాగిస్తాం. మన ప్రభుత్వం రాగానే రెండు సెంట్లలో ఇంటి నిర్మాణం చేస్తాం.

**జాబ్ నోటిఫికేషన్ పేరుతో జగన్ మోసం**

టీడీపీ హయాంలో యువత కోసం 11 డిఎస్సీలు నిర్వహించాం. ఈ ప్రభుత్వంలో ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా పెట్టకుండా యువతను మోసం చేశారు. సీఎం అయిన వెంటనే మొదటి సంతకం మెగా డిఎస్సీ ఫైలుపైనే పెడతాను. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నాది. ఉద్యోగం వచ్చే వరకూ నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3000 వేలు అందిస్తాం. రైతులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తా. అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు యేడాదికి రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తాం. సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి, వ్యవసాయానికి పూర్వవైభవం తీసుకొచ్చి రైతే రాజుగా ముందుకు తీసుకెళ్తా.

**ప్రతి ఇంటికి 1వ తేదీనే రూ.4 వేల పెన్షన్**


ప్రతి నెలా 1వ తారీఖున ఇంటి వద్దకే తీసుకెళ్లి వృాఎద్దులకు రూ.4000 లు పెన్షన్ ఇస్తాం. పెంచిన పెన్షన్ ను ఏప్రిల్, మే, జూన్ నెలలవి కూడా కలిపి జూలైలో ఇస్తాం. దివ్యాంగులకు రూ.6000 లు, వాలంటీర్లకు రూ.10 వేలు ఇచ్చే బాధ్యత టీడీపీది. రాష్ట్రంలో ఎటు చూసినా నాశిరక మద్యం, గంజాయితో నిండిపోయింది. ఎక్కడ చూసినా గంజాయి, డ్రగ్స్ దొరుకుతున్నాయి. మన బిడ్డలు వాటికి అలవాటు పడితే మన చేతికి దొరకరు. దానివల్ల చాలా ప్రమాదాలు జరుగుతాయి. దశాంతి భద్రతలకు విఘాతం కలిగించి ఆడబిడ్డలు బయటకు రావాలంటే భయపడేలా చేశారు.

## బాబు సీఎం కావడం చారిత్రక అవసరం



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి: ఏపీలో చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావడం చారిత్రక అవసరమని విజయవాడ పశ్చిమ నియోజక వర్గం ఎన్డీఏ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని భవానీపురం బీజేపీ కార్యాలయంలో చంద్రబాబు జన్మదిన వేడుకలను నిర్వహించారు. బీజేపీ, టీడీపీ, జనసేన కార్యకర్తలతో కలిసి 75 కిలోల భారీ కేక్ ను సుజనా చౌదరి కట్ చేశారు. ఏపీలో అరాచక పాలన పోయి రామరాజ్యం రావాలని సుజనా చౌదరి ఆకాంక్షించారు. ఒక్క ఛాన్స్ అంటూ జగన్ అధికారంలోకి వచ్చి ఏపీ ప్రజలను మోసం చేశారని, అమరావతి అభివృాఎద్ధి, ఏపీ ప్రయోజనాలు, శాంతి భద్రతలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటే చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరి మీద ఉందని సుజనా చౌదరి అన్నారు. ఏపీకి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం చారిత్రక అవసరమని తెలిపారు. చంద్రబాబుకు ఏపీలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, రానున్న ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధిస్తుందని ధిమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్. టీడీపీ ఏపీ కార్య నిర్వాహక కార్యదర్శి ఎమ్మెస్ బేగ్, బీజేపీ నాయకులు పైలా సోమినాయుడు, అమ్మిశెట్టి వాసు, జనసేన ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్, జనసేన నాయకురాలు రజిని, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవాడ పోలీసుల తీరుపై కనకమేడల ఈసీకి లేఖ



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి: చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ కు టీడీపీ నేత కనకమేడల రవీంద్ర కుమార్ మరో లేఖ రాశారు. ముఖ్యమంత్రి జగన్ పై జరిగిన రాయి దాడి కేసులో బొండా ఉమను ఇరికించేలా విజయవాడ పోలీసులు వ్యవహరిస్తున్నారని లేఖలో ఆయన అన్నారు. ఈ విషయంలో ఈసీ జోక్యం చేసుకోవాలని కోరారు. ఎన్నికల్లో బొండా ఉమ పోటీ చేయకుండా అడ్డుకునేలా పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు టీడీపీ అధినేత చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఢిల్లీలో కనకమేడల కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏపీ రాజకీయాల్లో చంద్రబాబు చెరగని ముద్ర వేశారని చెప్పారు. సంక్షేమం, అభివృాఎద్ధి, సంపద సృాఎష్టికి చంద్రబాబు ఒక బ్రాండ్ అని అన్నారు. విధ్వంసకర ఆలోచనలతో అమరావతిని జగన్ నాశనం చేశారని విమర్శించారు. జగన్ పాలనలో ఏపీ అల్లకల్లోలమయిందని అన్నారు. జగన్ ఎన్ని కుట్రలు చేసినా కూటమి గెలుపును ఆపలేరని చెప్పారు.

## ఒక్క చాన్స్ ఇవ్వండి



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి: గన్నవరం నియోజకవర్గం నుంచి తనను గెలిపించాలని టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకటేశ్వరరావు కోరారు. తనకు ఒక్క ఛాన్స్ ఇస్తే గన్నవరం రూపురేఖలను మారుస్తానని చెప్పారు. నియోజకవర్గంలో ఉన్న అరాచక శక్తుల ఆట కట్టిస్తానని అన్నారు. అవినీతిని అంతం చేస్తానని, ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు అండగా ఉంటానని చెప్పారు. రామవరప్పాడు గ్రామంలో కాల్వకట్టలపై నివసిస్తున్న వారి సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృాఎషి చేస్తానని వెల్లడించారు. వచ్చే నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా బాలశౌరి (జనసేన)ని గెలిపించాలని కోరారు. గన్నవరం నియోజకవర్గంలో చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు యార్లగడ్డ వివరించారు.

# వివిధ రంగాల ప్రభావవంతమైన వ్యక్తులతో నారా భువనేశ్వరి ముఖాముఖి



● కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన ● చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా ఆలయంలో పూజలు ● ముస్లిం మహిళలతో కలిసి చంద్రబాబు జన్మదిన వేడుకలు ● కుప్పం నియోజకవర్గ టీడీపీ నేతలతో సమావేశం

కుప్పం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : టీడీపీ అధినేత నారా చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి నేడు కుప్పంలో పర్యటించారు. శనివారం చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుప్పంలోని ముస్లిం మహిళలతో కలిసి చంద్రబాబు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. కుప్పం నియోజకవర్గ టీడీపీ నేతలతో సమావేశమయ్యారు. అంతేకాదు, వివిధ రంగాలకు చెందిన ప్రభావశీలురైన వ్యక్తులతోనూ నారా భువనేశ్వరి ముఖాముఖి నిర్వహించారు.

***డాక్టర్ మంజునాథ్:*** – మా కుటుంబం అంతా డాక్టర్లే. మేమంతా డాక్టర్లం అయ్యామంటే చంద్రబాబు మాకు ఇచ్చిన ప్రోత్సాహకాలే నిదర్శనం. కుప్పం నియోజకవర్గంలోని ఆసుపత్రుల్లో డాక్టర్లు సరిగా లేరు. డాక్టర్లను ఏర్పాటు చేసి ప్రజలకు సహకరించాలి.

**భువనేశ్వరి:** – ఏ ప్రాంతం అయినా అభివృాఎద్ధి చెందాలంటే అక్కడ సమర్థవంతమైన నాయకుడు ఉండాలి. కుప్పం నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా చంద్రబాబు అనేక అభివృాఎద్ధి కార్యక్రమాలు చేశారు. చిన్న చిన్న పారిశ్రామిక వేత్తలను చంద్రబాబు ప్రోత్సహిస్తే, వైసీపీ ప్రభుత్వం వారిని దెబ్బతీసింది. కరోనా సమయంలో ప్రభుత్వ ఆసుపత్రులకు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా 3 ఆక్సిజన్ ప్లాంట్ల ద్వారా ఆక్సిజన్ సరఫరా చేశాం, ప్రజలకు ఇంటింటికీ భోజనాలు అందించాం. కుప్పంలో ప్రజలకు డాక్టర్లను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటాం.

**శ్రీకాంత్ (న్యాయవాది):** – వైసీపీ ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తెచ్చింది. ఇలాంటి చెత్త చట్టం ప్రపంచంలో ఎక్కడా లేదు. ఈ చట్టం పేద, బడుగు, బలహీన వర్గాలకు చాలా నష్టం. ఈ చట్టం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఈ చట్టాన్ని రద్దు చేసేందుకు చర్యలు తీసుకోవాలి.

**భువనేశ్వరి:** – వైసీపీ ప్రభుత్వం చేసే అరాచకాలకు కొలమానం లేదు. రాష్ట్ర ప్రజలు ప్రతిరోజు తమ ఓట్లు ఉన్నాయో లేదో చూసుకున్నట్లే... ప్రతిరోజు రైతులు తమ భూములు ఉన్నాయో, లేదో చూసుకోవాలని నేను చెబుతున్నాను. తప్పకుండా ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసేందుకు చంద్రబాబు చర్యలు తీసుకుంటారు.

**పెన్షనర్స్ అసోసియేషన్:** –నేను రిటైర్డ్ ఉపాధ్యాయుడిని. టీడీపీ గొప్పతనాన్ని ఓటర్లకు వివరిస్తున్నాం. వైసీపీ ప్రభుత్వం పెన్షనర్లకు కోట్లాది రూపాయలు పెండింగ్ పెట్టింది. అవన్నీ విడుదల చేసేందుకు చంద్రబాబు చర్యలు తీసుకోవాలి. కుప్పంలో పెన్షనర్ల అసోసియేషన్ కు ఓ భవనం నిర్మించాలి. కుప్పంలో చంద్రబాబు గెలుస్తారు, ముఖ్యమంత్రి అవుతారు. కుప్పంలో లక్ష ఓట్ల మెజార్టీ ఇచ్చేందుకు కుప్పం ప్రజలు సంసిద్ధంగా ఉన్నారు.

**భువనేశ్వరి:** – వెనుకబడిన రాష్ట్రాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలో తెలిసిన వ్యక్తి చంద్రబాబు. సంపదను సృాఎష్టించి రాష్ట్ర ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తారు. పెన్షనర్లకు భవనం కట్టిస్తారు. పాత బకాయిలు విడుదల చేయిస్తారు.

**గణేష్, ద్రవిడ యూనివర్సిటీ ఉద్యోగి:** – దేశంలోనే అత్యంత విస్తీర్ణం కలిగిన యూనివర్శిటీ ద్రవిడ యూనివర్సిటీ. ఈ యూనివర్సిటీలో 9 నెలలుగా సరిగా వేతనాలు లేవు. యూనివర్సిటీ అభివృాఎద్ధిని వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. చంద్రబాబు పాలనలో ఎప్పుడూ మేము ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోలేదు. వైసీపీ నాయకులు గత ఎన్నికల సమయంలో మమ్మల్ని నమ్మించి మోసం చేశారు. యూనివర్సిటీకి భూములు ఇచ్చిన వారికి ఎలాంటి ఉపయోగం లేదు. మేము జీతాలు కోసం పోరాడుతున్నామని మాపై వైసీపీ నేతలు అక్రమ కేసులు పెట్టించారు.

**భువనేశ్వరి:** – చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ద్రవిడ యూనివర్సిటీకి పూర్వవైభవాన్ని తీసుకొస్తారు. వైసీపీ నేతలు మీకు చేసిన అన్యాయాన్ని ప్రజలకు వివరించి ప్రభావితం చేయాలి. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక చిత్తూరు జిల్లాలోని కాలేజీలు అన్నింటినీ ద్రవిడ యూనివర్సిటీ క్రిందకు తీసుకొచ్చి యూనివర్సిటీ అభివృాఎద్ధికి అనేక ప్రత్యేక కార్యక్రమాలు తీసుకుంటారు. టెక్నికల్ విద్యా కోర్సులు, దూరవిద్యా కోర్సులను కూడా ద్రవిడ యూనివర్సిటీలో చంద్రబాబు తీసుకొస్తారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక మొదటి మూడు నెలల్లో ద్రవిడ యూనివర్సిటీ ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరిస్తారు.

**రాజేంద్రప్రసాద్ (ఎక్స్ సర్వీస్ మ్యాన్):** – నేను 15 ఏళ్లు ఆర్మీలో పనిచేసి, తదనంతరం డైరెక్ట్ ఎస్.ఐగా సెలక్ట్ అయ్యాను. సీఐగా రిటైర్ అయ్యాను. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 250 మంది ఎక్స్ సర్వీస్ మ్యాన్ లకు సొంత స్థలాలు, ఇళ్లు ఇప్పించారు. మాకు ఇచ్చిన స్థలాలను వైసీపీ ప్రభుత్వం అభివృాఎద్ధి చేయడం లేదు. ఈ ప్రాంతంలో మరో 100 మంది ఎక్స్ సర్వీస్ పర్సన్స్ కు స్థలాలు లేవు. వారికి కూడా స్థలాలు ఇప్పించాలి.

**భువనేశ్వరి:** – చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ఎక్స్ సర్వీస్ మ్యాన్ సమస్యలను పరిష్కరిస్తారు. స్థలాలు ఇప్పిస్తారు.

ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధి: – చాలా తక్కువ ఫీజులతో విద్యాసంస్థలు నడుపుతున్నాం. సొంత స్థలాలు కొనుక్కునే పరిస్థితి లేదు. ఒక్కో విద్యాసంస్థకు 2 ఎకరాల స్థలం ఇప్పించి ఆదుకోవాలి.

**భువనేశ్వరి:** – చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ప్రైవేట్, అన్ ఎయిడెడ్ విద్యాసంస్థలను ఆదుకుంటారు. సమస్యలను పరిష్కరిస్తారు.

**ప్రసాద్ (సామాజిక కార్యకర్త):** – కుప్పం నుండి బెంగళూరుకు ఇక్కడి ప్రజలు వలస వెళ్లి పనులు చేసుకుని రావాలి. మహిళలను ఆదుకునేందుకు చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

**భువనేశ్వరి:** – చంద్రబాబు మహిళలకు ప్రాధాన్యతనిచ్చి, వారి అభివృాఎద్ధికి అనేక చర్యలు తీసుకున్నారు. రానున్న కాలంలో ముఖ్యమంత్రి అయ్యాక మహిళలకు మరింత ప్రోత్సాహం అందిస్తారు. మహిళా శక్తిని ప్రోత్సహించాల్సిన అవసరం చాలా ఉంది.

**జనార్ధన్, ఎల్.ఐ.సీ ఏజెంట్ల విభాగం:** – గతంలో పలమనేరు వెళ్లి పాలసీలు కట్టాల్సివచ్చేది. చంద్రబాబు మా సమస్యలను తెలుసుకుని కుప్పంలో ఎస్.ఓ ఆఫీసును పెట్టి మాకు ప్రయాణ భారం తప్పించారు. ఎల్.ఐ.సీ ఏజెంట్లకు భద్రత కల్పించే పథకాలు ఇప్పించాలి. మాకు కుప్పంలో ఎల్.ఐ.సీ మెయిన్ బ్రాంచ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.

**భువనేశ్వరి:** – చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ఎల్.ఐ.సీ మెయిన్ బ్రాంచ్ తెచ్చేందుకు కృాఎషి చేస్తారు.

***పాస్టర్ల అసోసియేషన్ ప్రతినిధి:*** – చంద్రబాబు పాలనలో మాకు క్రిస్టియన్ మైనారిటీ భవనానికి రూ.25 లక్షలు ఇచ్చారు. వైఎస్ఆర్, జగన్ ప్రభుత్వాలు మాకు ఎలాంటి సహకారాలు అందించలేదు. మాకు శ్మశాన వాటిక స్థలం సరిపోవడం లేదు. శ్మశానవాటికకు సరిపడా స్థలాన్ని ఇప్పించాలి. కుప్పం నియోజకవర్గంలోని క్రైస్తవుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి.

**భువనేశ్వరి:** – వైసీపీ పాలనలో శ్మశాన స్థలాలను కూడా వదలడం లేదు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక క్రైస్తవులకు అవసరమైన చర్యలన్నీ తీసుకుంటారు. సమస్యలను పరిష్కరిస్తారు.

**ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధి:** – 2014 నుండి ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో సిబ్బందిగా పనిచేస్తున్నాం. మేం కేవలం రూ.10 వేలకే ఉద్యోగాలు చేస్తున్నాం. ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నాం. మాకు మంచి జీతాలు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలి. మాకు ఉద్యోగ భద్రత కల్పించాలి.

**భువనేశ్వరి:** – చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక అవర్ బేస్డ్ ఫ్యాకల్టీ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారు.

## అధికారంలోకి వచ్చాక గులకరాయి డ్రామా గూడుపుఠానీని బయటపెడతాం



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి: జగన్ పై రాయి దాడి అనేది పెద్ద డ్రామా అని టీడీపీ నేత అచ్చెన్నాయుడు అన్నారు. ఈ కేసులో కావాలనే బొండా ఉమను సీఎం జగన్ వేధిస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటనపై విజయవాడ పోలీస్ కమిషనర్ చేసిన ప్రకటనపై విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. పోలీసు అధికారులు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడంపై ఇప్పటికే రాష్ట్ర గవర్నర్ కు ఫిర్యాదు చేశామని చెప్పారు. హైకోర్టు చీఫ్ జస్టిస్, ఎన్నికల ప్రధాన అధికారికి కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కూటమి నేతలపై పోలీసు అధికారులు వేధింపులు ఆపాలని... లేకపోతే భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. జగన్ చెప్పిన మాటలు విని అధికారులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. తెలంగాణలో ఐపీఎస్ అధికారుల పరిస్థితి ఏమైందో గమనించాలని సూచించారు. మరో నెల రోజుల్లో తమ ప్రభుత్వం వస్తుందని... గులకరాయి డ్రామా గూడుపుఠానీ బయటపెడతామని చెప్పారు. ఈ డ్రామాకు కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం వహించిన వారికి తగు రీతిలో సన్మానం చేస్తామని అన్నారు.

## మీ సేవకు వస్తున్నా ఆశీర్వదించండి



పశ్చిమగోదావరి: ఉండి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు కలవపూడి శివ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. శనివారం ప్రచారంలో భాగంగా ఆకివీడు మండలం దుంపగడప లో ఉండి స్వాతంత్ర అభ్యర్థి కలవపూడి శివ ప్రచారం అడుగడుగునా గ్రామస్తులు హారతులు ఇస్తూ బ్రహ్మరథం పడుతున్నారు. ఉండి అసెంబ్లీ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి కలవపూడి శివ కాళ్ళకూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం కాళ్ళ మండలం కలవపూడి గ్రామంలో మారెమ్మ, మహాలక్ష్మమ్మ, పరశురాముడు జాతర కార్యక్రమం కనులు పండుగ నిర్వహించారు. ఆకివీడు మండలం పల్లెపాలెం గ్రామంలోని పోతురాజు, మారెమ్మ, భూ లక్ష్మమ్మ, పెద్దింట్లమ్మ, కనకదుర్గమ్మ అమ్మవార్ల ఆలయం వద్ద పిల్లలతో సరదా సరదాగా మాజీ ఎమ్మెల్యే, స్వతంత్ర అభ్యర్థి వేటూకూరి వెంకట శివరామరాజు ( కలవపూడి శివ) మాట్లాడారు. దీంతో వారి తల్లిదండ్రులు ఎంతగానో సంబరపడిపోయారు. అనంతరం ఉండి స్వతంత్ర అభ్యర్థి కలవపూడి శివ మాట్లాడుతూ తాను మీ సేవకై వస్తున్న ఆశీర్వదించండి అని కోరారు. కలవపూడి శివ మాట్లాడుతున్నంతసేపు నిశితంగా గమనించిన గ్రామస్తులు అనంతరం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసే బాధ్యత మీది గెలిపించే బాధ్యత మాది అంటూ బదులు ఇవ్వడంతో గ్రామ గ్రామాన ఆనందపు హరివిల్లు వెల్లువిరుస్తోంది.

# సంక్షేమ రాజ్యం కావాలంటే జగనన్నను సీఎంను చేయండి

● నరసన్నపేటలో అభివృద్ధి అంటే ధర్మాన క్రిష్ణదాస్ ● ధర్మానికి ఓటు వేయండి.. మేలు చేసిన వారిని గెలిపించండి ● యారబాడు, వి.ఎన్ పురం పంచాయతీలో వైసీపీ ఎన్నికల ప్రచారంలో యువ నాయకులు

నరసన్నపేట, సూర్య బ్యూరో ప్రతినిధి : జగనన్న సంక్షేమ పాలన మళ్లీ రావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాన్ ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని., నరసన్నపేట నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ధర్మాన కృాఎష్ణదాస్ అభ్యర్థిత్వానికి మద్దతు పలికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్చార్జి, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృాఎష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడు పిలువునిచ్చారు. శనివారం ఉదయం నరసన్నపేట మండలం యారబాడు , వి.ఎన్ పురం పంచాయతీలో ఎన్నికల ప్రచారం కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మేలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని మళ్ళీ గెలిపించాలని వీరు పిలువునిచ్చారు . నరసన్నపేట నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృాఎద్ధి పరిచిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధర్మాన కృాఎష్ణదాస్ కు అందరూ మద్దతు పలకాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో మళ్ళీ గెలిపించాలని వీరు పిలువునిచ్చారు ఎల్. ఈ సందర్భంగా మడపాం పంచాయతీల్లోని గ్రామాల్లో యువ నాయకులకు బ్రహ్మ రథం పట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్ జెడ్పీటీసీ చింతు రామారావు, పిఎసిఎస్ అధ్యక్షులు పోన్నాన దాలినాయుడు పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజావు అప్పన్న , జేసి ఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు, అటవీ శాఖ డైరెక్టర్ బొబ్బాది ఈశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు లుకలావు రవికుమార్ ఉపాధ్యక్షుడు బగ్గు రమణయ్య జేసీఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు , జిల్లా ప్రచార కార్యదర్శి బార్ల వేణుగోపాలరావు, యువజన విభాగం అధ్యక్షుడు పాగోటి గోవిందరావు పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బుద్దల రాజశేఖర్, జిల్లా యువజన విభాగం కార్యదర్శి చల్ల శ్రీనివాసరావు, ఉర్లాం సర్పంచ్ పోలాకి నరసింహమూర్తి, పోలాకి రమణయ్య, మండలం మహిళా అధ్యక్షురాలు వుట్టా



ఆదిలక్ష్మి, స్థానిక సర్పంచ్ యాబాజీ రమేష్, ఎంపీటీసీ సురవరం పాపినాయుడు నరసన్నపేట మండలం సర్పంచులు ఎంపీటీసీలు, మరియు మండల సర్పంచులు ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

భూతలంపై 70 శాతం జలావరణమే. జల వనరుల్లో దాదాపు 97 శాతం సాగర జలమే. సముద్రాలు సకల జీవరాసులకు నెలవు. భూగ్రహం మీద వెలసిన మహాద్భుతం మహాసముద్ర సృష్టి మాత్రమే. జీవవైవిధ్యాలకు ఆదరువు, పర్యావరణ పరిరక్షణకు హితవరిగా సముద్రాలు విశ్వమానవాళికి ఎనలేని సేవలను అందిస్తున్నది. సముద్రడిని దైవంగా పూజించడం, తన సంతానంగా లక్ష్మి, చందమామలను భావించడం మన సంప్రదాయంలో ఉన్నది. సముద్రాలు సకల జీవరాశుల ఉనికికి, మనుగడకు ప్రత్యక్ష, పరోక్ష సంబంధాన్ని కలిగి ఉన్నాయి. ధరిత్రిపై జలావరణం, శిలావరణం, జీవావరణం, వాతావరణం ఒక దానితో మరొకటి విడదీయరాని సంబంధాన్ని కలిగి ఉన్నాయి. పర్యావరణంలోని ఈ నాలుగు అంగాలు మానవ కల్పిత కాలుష్య కోరల్లో చిక్కి జీవకోటి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి.

ప్రపంచంలోని 12 ప్రధాన దేశాలు 60 శాతం అదుపుతప్పిన ప్లాస్టిక్ వ్యర్థ కాలుష్యాలకు కారణం అవుతున్నాయని స్విట్జర్లాండ్ సంస్థ "ఎర్త్ ఆక్షన్" వెల్లడించడం ప్రమాద హెచ్చరికగా తీసుకోవాలి. వీటిలో ముఖ్య దేశాలుగా చైనా, యూఎస్ఏ, భారత్, బ్రెజిల్, మెక్సికో దేశాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల గుట్టలు పేరుకుపోయి నియంత్రణ చేయలేని దుస్థితికి చేరాయని పేర్కొంది. 2024లో 220 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయని, ప్రతి ఏట 10 శాతం వరకు ప్లాస్టిక్ వ్యర్థాలు చేరుతున్నాయని వివరించారు. ప్రపంచ జనాభా సాలీనా సగటున 28 కేజీల అదనపు ప్లాస్టిక్ వ్యర్థాలకు కారణం అవుతున్నట్లు తెలుస్తున్నది. ప్లాస్టిక్ వ్యర్థాల కొండలు నియంత్రించలేని స్థాయికి చేరుకున్న దుస్థితిలో రానున్న రోజుల్లో "గ్లోబల్ ప్లాస్టిక్ ఓవర్‌షూట్ డే(ప్రపంచ నియంత్రించలేని ప్లాస్టిక్ కాలుష్య దినం)" కూడా పాటించాల్సిన అనివార్యత ఏర్పడనుందని నివేదిక హెచ్చరించింది. ఏప్రిల్ 2024 నాటికి 50 శాతం, సెప్టెంబర్ 2024 నాటికి 66 శాతం ప్రపంచ జనాభా అదుపుతప్పిన ప్లాస్టిక్ వ్యర్థాల ప్రాంతాల్లో దయనీయంగా జీవిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏడాదిలో కనీసం 117 రోజులు ప్లాస్టిక్ వ్యర్థాలు మితిమీరిన స్థాయిలో

## కాలుష్య కేంద్రాలుగా సముద్ర జలాలు

పేరుకుపోతున్నాయని, భవిష్యత్తులో అణ్వస్త్రాలను మించిన ముప్పు ప్లాస్టిక్ వ్యర్థాల కాలుష్యంలో కలుగవచ్చనే తీవ్ర హెచ్చరికలను నివేదిక బహిర్గత పరిచింది.

సముద్ర జలాలు మానవ ప్రగతి రథ గమనాలకు కందెనలుగా పని చేస్తున్నాయి. ఇలాంటి సముద్ర జలాలను, సముద్ర జీవులను, సముద్ర కాలుష్యాలను కట్టడి చేసుకుంటూ కాపాడుకోవడం మన కనీస కర్తవ్యం. ఆధునిక మానవుడి అనాలోచిత, స్వార్థపూరిత కార్యాలతో సముద్రాలు కాలుష్య కేంద్రాలుగా మారుతూ, సముద్ర జీవులను, మానవజాతి ఉనికిని అతి ప్రమాదకర స్థితిలోకి నెట్టుతున్నాయి. సాగర కాలుష్యాల్లో రసాయన, కాంతి, శబ్ద, ప్లాస్టిక్ కాలుష్య రకాలు ఉన్నాయి. సముద్ర కాలుష్యానికి కారణంగా ప్లాస్టిక్, చెత్తాచెదారం, మురికినీరు, సముద్ర తవ్వకాలు, చమురు లీకేజీలు, వ్యవసాయ రంగంలోని పురుగుమందుల వ్యర్థాలు, విషతుల్య రసాయనాలు, గాలి కాలుష్య ఫలిత ఆమ్లత్వం, సముద్ర రవాణ వ్యవస్థలు లాంటివి అతి ముఖ్యమైనవి. సముద్ర కాలుష్యంతో జలాల్లో ఆక్సిజన్ గాఢత తగ్గడం, సముద్ర జీవులు ప్రభావితం కావడం, పగడపు దిబ్బలు విచ్ఛిన్నం కావడం, మానవ ఆరోగ్య దెబ్బతినడం, ఆహార చక్రం కలుషితం కావడం, సముద్ర జీవుల పునరుత్పత్తి విఫలం కావడం లాంటి అవాంఛనీయ ప్రమాదకర మార్పులు ఏర్పడుతాయి.

సాగర కాలుష్యానికి ప్రధాన కారణంగా ప్రమాదకర ప్లాస్టిక్ అని గుర్తించబడింది. మానవులు వాడి వదిలేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు నేల కాలుష్యానికే కాకుండా సముద్ర జలాలకు చేరి సముద్ర జల కాలుష్యానికి కారణం అవుతున్నది. జీవ విచ్ఛిన్నం కావడానికి వందల సంవత్సరాలు తీసుకునే ప్లాస్టిక్స్ వల్ల సముద్ర జీవుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతిఏటా 18 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ వ్యర్థాలు సాగరజలాలను కలుషితం చేస్తున్నాయి. ముఖ్యమైన ప్లాస్టిక్ వ్యర్థాల్లో సింగిల్-యూజ్ ప్లాస్టిక్స్, సిగరెట్ బట్స్, ఆహార పొట్లాలు, ప్లాస్టిక్ బ్రెవరేజ్ బాటిల్స్, ప్లాస్టిక్ బాటిల్ మూతలు, స్ట్రాలు, టేబుల్‌వేర్, ప్లాస్టిక్ బ్యాగులు, స్టిరర్స్ లాంటివి వస్తాయి. సముద్ర జలాల్లో 25 ట్రిలియన్ల ప్లాస్టిక్ పదార్థ వ్యర్థ ముక్కలు ఉన్నాయని, వీటిలో 2.69 లక్షల టన్నులు సముద్ర నీటిపై తేలుతున్నాయని, చదరపు కిమీకు 4 బిలియన్ మైక్రో-ఫైబర్ ప్లాస్టిక్స్ సాగర గర్భానికి చేరుతున్నాయని అంచనా వేశారు. సముద్రానికి చేరిన 80 శాతం ప్లాస్టిక్స్ నేల-ఆధార మూలాలైన పరిశ్రమల వ్యర్థాలు, వ్యర్థాల నియంత్రణ సక్రమంగా లేకపోవడం, వ్యక్తులు వదిలిన వ్యర్థాలు, మురికి నీరు లాంటివి గుర్తించబడినవి. సముద్ర కాలుష్యంతో ప్రతియేటా ఒక మిలియన్ సాగర పక్షులు చనిపోతున్నాయి. సముద్ర గర్భంలో ప్లాస్టిక్ బ్యాగులు, లోహ డబ్బాలు, చేపలు పట్టే పరికరాలు, గాజు బాటిళ్లు, బూట్లు, టైర్లు లాంటి అనేక వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. కొన్ని సముద్ర ప్రాంతాల్లో కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరి, ఆ జలాల్లో ప్రాణవాయువు గాఢత పడిపోవడంతో జీవ మనుగడ సాధ్యపడడం లేదు. ఇలాంటి సముద్ర జలాలున్న ప్రాంతాలను 'డెడ్ జోన్స్' అంటున్నాం. నేడు ప్రపంచవ్యాప్తంగా 500లకు పైగా డెడ్ జోన్లు ఉన్నాయని అంచనా. ప్లాస్టిక్ కాలుష్యంతో ప్రతి ఏటా ఒక లక్ష సముద్ర జంతువులు చనిపోతున్నాయి. గాలి కాలుష్యంతో వెలువడిన కార్బన్ వ్యర్థాలు సముద్ర జలాల ఆమ్ల స్వభావాన్ని 150 శాతం పెంచుతున్నాయి. దాదాపు 80 శాతానికి పైగా మురికి నీటిని శుద్ధి చేయకుండానే సముద్రాల్లోకి వదిలి వేయడం జరుగుతోంది. చమురు లీకేజీ వల్ల 12 శాతం, నగరాలు/పరిశ్రమల వల్ల 36 శాతం చమురు సముద్ర జలాల్లో కలుస్తున్నది. పడవలు, ట్యాంకర్లు లాంటి రవాణ యంత్రాల వల్ల సముద్రం శబ్ద కాలుష్యానికి లోనై చేపలు, ఇతర జంతువులకు హానిని కలుగజేస్తుంది. ఇలాగే ప్లాస్టిక్ కాలుష్యం పెరిగితే 2050 నాటికి సముద్రాల్లో చేపల కన్న ప్లాస్టిక్ కలుష్య వ్యర్థాలు అధికం అవుతాయని అంచనా. సముద్ర జంతువులు ఆహారానికి, ప్లాస్టిక్‌కు తేడా గుర్తించనందున, ప్లాస్టిక్‌ను ఆహారంగా భ్రమపడి తినడం జరుగుతుంది. జీర్ణ కావడానికి అవకాశం లేని ప్లాస్టిక్‌తో జంతువులు చనిపోవడం జరుగుతుంది. చైనా, ఇండోనేషియా దేశాలు అధికంగా 33 శాతం ప్లాస్టిక్ కాలుష్యానికి కారణం అవుతున్నాయి. సముద్రజలాల్లో ప్లాస్టిక్ విచ్ఛిన్నం కావడానికి 400 ఏండ్ల సమయం పడుతుంది.

సముద్ర కాలుష్యాన్ని అరికట్టే మార్గాలుగా చెత్త నియంత్రణ, ప్లాస్టిక్ వాడకాన్ని తగించడం (రెడ్యూజ్), తిరిగి వాడుకోవడం (రీయూజ్), ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైకిల్ చేయడం తప్పక జరగాలి. ప్రమాదకర ప్లాస్టిక్‌ను నిషేధించడం, అతి ప్యాకేజీలను తగ్గించడం, షాపింగ్‌కు వెళ్లే సందర్భాల్లో స్వంత బ్యాగులను వెంట తీసుకెళ్లడం, పేపర్ బ్యాగులను వినియోగించడం, ప్లాస్టిక్ కాలుష్యం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, పారిశ్రామిక వ్యర్థాలను శుద్ధి చేసి వదలడం, మురికి నీటిని సముద్రాలు నదుల్లో కలువకుండా చూడడం లేదా శుద్ధి చేసిన తరువాతనే వదలడం, గాలి కాలుష్యాన్ని కట్టడి చేయడం, చమురు లీకేజీలను అరికట్టడం, రేడియోధార్మిక వ్యర్థాలు సముద్రజలాలను చేరకుండా చూడడం, షిప్/ట్యాంకర్ల కదలికలను తగ్గించడం, వేస్ట్/రేయిన్ వాటర్ మేనేజ్‌మెంట్‌ను అభివృద్ధి చేయడం, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ గ్రీన్ ఉత్పత్తులను రూపొందించడం లాంటి చర్యలను తీసుకోవాలి. ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణలో రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్, రికవర్ మంత్రాలను సదా పాటిద్దాం. సముద్రాలను పరిశుద్ధ దేవాలయాలుగా పూజిద్దాం. మన ఆరోగ్య భవితకు మనమే పునాదులు వేసుకుందాం.


పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :

suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.


# కేరళ ఎన్నికల ముఖచిత్రంలో రాహుల్ విచిత్రాలు

■ విపక్షరాష్ట్రాల ముఖ్యమంత్రులపై దర్యాప్తు సంస్థలపై దాడి ■ బీజేపీ ప్రభుత్వంతో ఎల్డీఫ్ తో దోస్తీ కుదిరిందా అని అనుమానం ■ వాస్తవాలు మరచి చేసిన విమర్శలలో డొల్లతనం ■ వివిధ కారణాలతో బీజేపీ పంచన చేరుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు ■ కాంగ్రెస్ ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన చోట విమర్శలెందుకో?


డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్
9849328496.




ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ విపక్షరాష్ట్రాల ముఖ్యమంత్రును బీజేపీ ప్రభుత్వం తన దర్యాప్తు సంస్థలను దుర్వినియోగ పరుస్తూ వెంటపడి వేధించినట్లుగా, కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ వెంట ఎందుకు పడటం లేదంటూ ప్రశ్నించారు. పైగా ఎల్డీఫ్‌తో బీజేపీకి దోస్తీ కుదిరిందా!అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ రెండు పార్టీలు కాంగ్రెస్ ను టార్గెట్ చేస్తున్నాయని వాపోయారు. అందుకే బీజేపీని ఎల్డీఫ్ విమర్శించటం లేదని, అందుకే బీజేపీ దాడిచేయకుండా మిన్నకుందా? అంటూ ఈ అసంబద్ధమైన ప్రశ్నలు వేశారు. నిజానికి కేరళలో కాంగ్రెస్ గెలిచే అవకాశాలు చాలా తక్కువగా కనపడుతున్నాయి.పైగా కాంగ్రెస్ మాజీ ముఖ్య మంత్రుల సంతానం సొంతపార్టీని విమర్శిస్తూ, బీజేపీ లోకి చేరిపోవటంతో కాంగ్రెస్ పునాదులు కృంగిపోయాయి. కాంగ్రెస్ కార్యకర్తలు వివిధ కారణాలతో బీజేపీ పంచన చేరుతున్నారు.అందుకే రాహుల్ ఫ్రస్టేషన్ లో ఉండి, వాస్తవాలు మరచి చేసిన విమర్శలో డొల్లతనం కనపడుతుంది

పైగా, గతంలో కాంగ్రెస్ బీజేపీతో జతకట్టి సీపీయం పై పోరాడిన చరిత్రను రాహుల్ అంత త్వరగా మరిచారా? నిజానికి సీపీయం మొదటి నుండి బీజేపీకి,కాంగ్రెస్ కు సమదూరం పాటిస్తుంది. అవి రెండూ బూర్జువా పార్టీలే అనే అవగాహన మొదటి నుండి చేసేదే. బీజేపీ మతత్వాన్ని, నియంతృత్వ ధోరణినిని దేశవ్యాప్తంగా వామపక్షాలు చేసినంత తీవ్ర విమర్శలు మరేపార్టీ అయిన చేసిందా? కాంగ్రెస్ ఆత్మ విమర్శ చేసుకోవాలి.గతంలో కాంగ్రెస్ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు గల్లీ నుండి ఢిల్లీదాకా,పాతాళం నుండి, ఆకాశం అంచుల వరకు కాంగ్రెస్ వివిధ స్థాయిల్లో చేసిన అవినీతి,అధికార దుర్వినియోగ చరిత్ర ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం గుప్పిటలో ఉంది. అందుకే బీజేపీ కాంగ్రెస్ ను శాశ్వితంగా అడ్డుతొలగించుకోవాలని చూస్తుంది. తన దర్యాప్తు సంస్థలను అందుకోసం కాంగ్రెస్ పైన ఇతర విపక్షాలపైకి ఉసిగొల్పుతుంది.అయితే కాంగ్రెస్ గతంలో చేసిన అవినీతి,అధికార దుర్వినియోగం సీపీయం చేయలేదు కనుక బీజేపీకి కక్ష తీర్చుకోవటానికి అవకాశం లేకపోయింది.అంతేకానీ, బీజేపీకి వామ పక్షాలపై ప్రేమ ఉండి కాదు.

ఇంత వరకు బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధింపు చర్యలను వామపక్షాలు ఎప్పుడూ,ఎక్కడా, ఎన్నడూ సమర్ధించలేదు. పైగా బీజేపీ రాజ్యాంగ వ్యతిరేక చర్యలను ప్రతి సందర్భంలోనూ ఘాటుగా విమర్శించింది కూడా. బీజేపీతో పోరాడటానికి సర్వదా సిద్ధమైన వామ పక్షాలతో మిత్రత్వం పెంచుకోవటానికి బదులుగా ఇలా రాజకీయంగా పతనమవుతూ రాహుల్ గాంధీ మాట్లాడటం పెద్ద తప్పు. ఆయన ఉపన్యాసం పరోక్షంగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పైన తప్పుడు కేసులు పెట్టమని మోదిని వేడుకున్నట్లుగా కనపడుంది తప్ప మరొకటి కాదు. కాబోయే ప్రధానిగా రాహుల్ గాంధిని ఊహించుకుంటున్న కాంగ్రెస్ పార్టీ,ఇతర అభిమానులు...రాహుల్ గాంధీకి అంత పరిణితి ఉందా! అని ప్రశ్నించు కోవాలి. ఇంకా ఆ దశకు రాహుల్ చేరుకో లేదని ఆయన మాటలు,చేతలు దేశ ప్రజల కు తేటగా తెలుపుతున్నాయి.

తనకు మిత్రులెవరో,శత్రువులు ఎవరో గుర్తించలేని అస్పష్టత ఆయన మాటల్లో కనపడుతుంది. ఈ అసంబద్ధ మాటలే 'ఇండియా' కూటమిని ఐక్యత లేకుండా బలహీనం చేస్తుంది.నేడు దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సామాజిక, ఆర్థిక, మత,రాజకీయ విషయాలపై కాంగ్రెస్ ఇతర భాగస్వామ్య పక్షలతో కలసి ఐక్య అవగాహన, ఉమ్మడి ప్రణాళికను రూపొందించుకోలేదు. ఇండియా కూటమి ఉమ్మడి ఏకీకృత కార్యాచరణ పై కూడా స్పష్టత లేదు. ఎవరికి తోచినది వారు మాట్లాడుతున్నారు. ఎవరిదారి వారిదే. బీజేపీ లాంటి బలమైన పార్టీతో పోరాడుతున్నామనే సోయి కాంగ్రెస్ కు ఉన్నట్లు కనపడటం లేదు.ముఖ్యంగాసిఏఏ, ఉమ్మడి పౌరస్మృతి అంశాల మీద కాంగ్రెస్ తన అభిప్రాయాలు ఏమిటో ఎందుకు ఎన్నికల ప్రణాళికలో చేర్చలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

సిఏఏ గురించి అమెరికా విమర్శించినా కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలో మాత్రం కనీస ప్రస్తావన కూడా లేకపోవటం శోచనీయం. ఈ ప్రధాన అంశాలపై పోరాడిన చరిత్ర కూడా కాంగ్రెసు శ్రేణులకు లేదు.పైగా సిఏఏకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలతో కలసి కేరళ ప్రభుత్వం నిరసన తలపెడితే చివరిక్షణంలో కాంగ్రెస్ మెల్లెగా వెనక్కు జారుకుంది. ఈ విషయంలో కాంగ్రెస్ తమ ఉద్దేశాలను ప్రజలకు చెప్పితీరాలి. అలాగే జమ్మూలోని కథువాలో ఎనిమిదేండ్ల బాలిక మీద అత్యాచారం హత్య చేసిన ఉదంతం దేశంలో తీవ్ర సంచలన కలిగించిన విషయం అందరికీ తెలిసిందే.ఈ కథువా ఉదంతంలో నిందితులకు మద్దతుగా ప్రదర్శనలు చేసినవారిలో ఒకడైన బిజెపి నేత చౌదరి లాల్ సింగ్‌ను స్వయంగా రాహుల్ గాంధీ గత నెలలో కాంగ్రెస్‌లోకి ఆహ్వానించటం దేశ ప్రజలకు ఆశ్చర్యం, ఆందోళన కలిగించింది. ఇప్పుడు ఏకంగా ఆ నిందితుడు చౌదరీ లాల్ సింగ్‌ను ఉధంపూర్ లోక్‌సభ అభ్యర్థిగా కాంగ్రెస్ నిలిపడం దేశాన్ని షాక్ కు గురిచేసింది.ఇదేనా దేశ ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చే హామీ. రాజకీయంగా బీజేపీని వ్యతిరేకించటం అంటే? ఎన్నికల బాండ్ల కుంభకోణంలో బిజెపి ప్రధానంగా లాభపడినమాట నిజమే.అది దేశ సంపదను లూటీ చేసిందని రాహుల్ విమర్శించాడు.బాగానే ఉంది. కానీ, కాంగ్రెస్ కూడా అదే ఎన్నికల బాండ్ల ద్వారా రు.1,952 కోట్లు లబ్ధిపొందిన రెండవ అతి పెద్ద పార్టీ. అది మాత్రం లూటీదారుడు ముద్ర పడకుండా తప్పించుకుంటుందా? కాంగ్రెస్ ఇప్పటికైనా తన ఎన్నికల ప్రచారంలో ఊహలు,భమలు వీడాలి. తన పార్టీ ప్రణాళికలో ఆచరణ సాధ్యమైన విషయాలను మాత్రమే ప్రధానంగా ప్రస్తావించాలి.ఆచరణ సాధ్యం కాని వాటిని బహిరంగా ప్రకటించి వాటిని వదులు కోవాలి.ఇప్పటికే కర్నాటకా, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అలవిగాని ఎన్నికల వాగ్దానాలు చేసాయి. వాటిని, ఆచరణలో నెరవేర్చ లేక నానా అగచాట్లు పడుతు న్నా యి. బీజేపీ ఎన్నికల గ్యారెంటీలో లోపాలను కూడా కాంగ్రెస్ సహేతుకంగా విమర్శించాలి. అంతేకానీ బలమైన బీజేపీని ఎదుర్కొనే భావ స్వారూప్యం గల మిత్ర పక్షలలో చీలికలు తీసుకు రావటానికి రాహుల్ మాటలు,చేతలూ దోహెూదం చేయకుండా చూసుకోవాలి. చేసిన తప్పులు సరిదిద్దుకో లేకపోతే ముప్పును ఎదుర్కోక తప్పదు.

# జిల్లాల పునర్విభజనతో ఎంపి స్థానాలు కన్ఫ్యూజ్

■ ఒక్క పార్లమెంట్ మూడు జిల్లాల పై మాటే ■ చిత్ర విచిత్రంగా ఎంపి స్థానాలు ■ హైదరాబాద్, సికింద్రాబాద్ ఎంపీ స్థానాలు మినహాయిస్తే దాదాపు అన్ని జిల్లాల్లో ఒక్కో పార్లమెంట్ సెగ్మెంట్ లో దాదాపు మూడు జిల్లాలకు పైగానే ■ ఏ ఎంపి ఏ జిల్లాకు చెందిన అసెంబ్లీ స్థానమో అర్థం కాని పరిస్థితులు


విద్య వెంకట్
తెలంగాణ బ్యూరో - 9391618181


తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఏ జిల్లాకు చెందిన అసెంబ్లీ నియోజకవర్గం ఏ పార్లమెంట్ పరిధిలో వస్తుందో చాలామందికి తెలియక అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు. హైదరాబాద్ సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాలు మినహాయిస్తే మిగిలిన 15 పార్లమెంట్ స్థానాల్లో పరిస్థితి కన్ఫ్యూస్ గానే ఉంది. ఒక అసెంబ్లీ నియోజకవర్గం రెండు పార్లమెంట్ స్థానాల పరిధిలోకి వస్తే ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గం మూడు జిల్లాలకు పైగా అంతే నాలుగు జిల్లాల్లో విస్తరించి ఉంది. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన 2009లో జరిగితే తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం పది జిల్లాలను 33 జిల్లాలుగా విస్తరించింది. దీంతో అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా పార్లమెంట్ స్థానాలు మూడు నాలుగు జిల్లాల విస్తరణతో ఏర్పడ్డాయి.

పార్లమెంట్ నియోజకవర్గం ఒక్కటే. కానీ ఆ నియోజకవర్గం నాలుగు జిల్లాల్లో విస్తరించి ఉంది. ఇలా ఒకటి కాదు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రెండు పార్లమెంటు నియోజకవర్గం నాలుగు జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్, మహబూబాబాద్ రెండు పార్లమెంటు నియోజకవర్గాలు ఉన్నాయి ఈ రెండు నియోజకవర్గాలు ఒకటి ఎస్సీ నియోజకవర్గం కాగా మరొకటి ఎస్టీ నియోజకవర్గం. ఒక్కొక్క పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోకి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు వస్తాయి.

ఎస్టీ రిజర్వుడ్ అయిన మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలోకి మహబూబాబాద్, ములుగు, నర్సంపేట, భద్రాచలం పినపాక, ఇల్లందు, డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గం వస్తాయి. అయితే ఈ నియోజకవర్గాలన్నీ నాలుగు జిల్లాల్లో విస్తరించి ఉండటం విశేషం. మహబూబాబాద్ జిల్లాలో మహబూబాబాద్, డోర్నకల్ ఉండగా వరంగల్ జిల్లా పరిధిలో నర్సంపేట, ములుగు జిల్లా పరిధిలో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో భద్రాచలం, పినపాక, ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గాలు వస్తాయి. ఈ ఏడు నియోజకవర్గాల్లో నర్సంపేట మినహా మిగితా ఆరు నియోజకవర్గాలు ఎస్టీ నియోజకవర్గాలు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోకి కూడా వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, స్టేషన్ ఘన్ పూర్, పాలకుర్తి, పరకాల, భూపాలపల్లి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు వస్తాయి. ఇందులో వర్ధన్నపేట, స్టేషన్ ఘన్ పూర్ ఎస్సి నియోజకవర్గాలు కాగా మిగితా ఐదు నియోజకవర్గాలు జనరల్ స్థానాలు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం వరంగల్, హనుమకొండ, జనగామ, భూపాలపల్లి జిల్లాల పరిధిలో ఉన్నాయి. ఈ రెండు నియోజకవర్గాల్లో గెలిచిన ఎంపి లు నాలుగు జిల్లాల్లో ప్రోటోకాల్ తీసుకోవడంతోపాటు నాలుగు జిల్లాల అధికారులతో కలిసి నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడాల్సిన అవసరం ఉంటుంది.

ఒక్క జిల్లాలో ఉన్న రెండు పార్లమెంట్ నియోజకవర్గాలు చిన్న జిల్లాల ఏర్పాటుతో నాలుగు, నాలుగు జిల్లాల పరిధిలోకి వెళ్ళాయి. జహీరాబా ద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని జహీరాబాద్, ఆందోల్, నారాయణఖేడ్ నియోజకవర్గాలు రాగా కామారెడ్డి జిల్లా పరిధిలోని జుక్కల్ బాన్సువాడ ఎల్లారెడ్డి కామారెడ్డి నియోజకవర్గం ఉన్నాయి. మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ లో మెదక్ జిల్లాకు చెందిన మెదక్, నర్సాపూర్, కొంత భాగం నారాయణఖేడ్ లు రాగా సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాలు పార్లమెంట్ సెగ్మెంట్లోకి రాగా సంగారెడ్డి జిల్లా పరిధిలోని సంగారెడ్డి, పటాన్ చెరువు నియోజకవర్గాలు పరిధిలోకి వస్తున్నాయి. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ లో నిజామాబాద్ అర్బన్ నిజామాబాద్ రూరల్ బాల్కొండ బోధన్ ఆర్మూర్ కాగా జగిత్యాల జిల్లాలోని కోరుట్ల, మెట్ పల్లి నియోజకవర్గాలు ఉన్నాయి. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో కూకట్ పల్లి నియోజకవర్గం కొంత భాగం చేవెళ్ల నియోజకవర్గం లో మరికొంత భాగం మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్నాయి. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో నాగర్ కర్నూల్ అలంపూర్ కల్వకుర్తి కొల్లాపూర్ లో ఉండగా వనపర్తి జిల్లా లోని వనపర్తి గద్వాల జిల్లాలోని గద్వాల అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం, భువనగిరి జిల్లా పరిధిలోని మునుగోడు భువనగిరి నగరికల్ తుంగతుర్తి ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా జనగామ జిల్లా లోని జనగామ అసెంబ్లీ నియోజకవర్గం ఉంది. 2014లో పది జిల్లాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. తెలంగాణ ఏర్పడే నాటికి సగటున 35 లక్షలకుపైగా జనాభా జిల్లాల్లో ఉండేది. 2016 అక్టోబరులో 30 జిల్లాలు ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ తర్వాత వనపర్తి, ములుగు, జోగులాంబ గద్వాలను ప్రత్యేక జిల్లాలుగా ఏర్పాటు చేసింది ప్రభుత్వం. దీంతో తెలంగాణలో జిల్లాల సంఖ్య 33కు చేరింది.




ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా విభజన తర్వాత ఏడు జిల్లాల పరిధిలోకి వెళ్లింది. ఎంపీ ఏదైనా సమస్యను పరిష్కరించాలంటే ఐదు జిల్లాల అధికారులతో మాట్లాడాల్సి వస్తుంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిషత్‌లో సభ్యుల సంఖ్య కేవలం ఐదు. వారిలో ఒకరు చైర్మన్ కాగా, మరొకరు వైస్ చైర్మన్‌గా ఉన్నారు. ఈ ఐదుగురితోనే జిల్లా పరిషత్ నడుస్తోంది. తెలంగాణలో జిల్లాల విభజన తర్వాత ఇలాంటి విచిత్రాలు చాలా చోటు చేసుకున్నాయి.

ఇలాంటి పరిస్థితుల్లో సామాన్య ప్రజానీకానికి ఇబ్బందికరంగా తయారైందని చెప్పవచ్చు. భవిష్యత్తులో జరిగే పార్లమెంటు నియోజకవర్గం పునర్విభజనలో సరైన విధంగా బిలిమినేషన్ చేయాల్సిన అవసరం ఉందని మేధావి వర్గాలు నొక్కి చెబుతున్నాయి.

# వెనక్కి తగ్గని రెబల్స్ - తారాస్థాయిలో లుకలుకలు

■ పొత్తులో సీటు దక్కలేదన్న బాధ కొందరిది ■ ఇంతకాలం పని చేసి సీటు దక్కకపోవడంపై ఆగ్రహంతో సీనియర్లు ■ బుజ్జగింపులకు వెరవని కొందరు నేతలు ■ స్వతంత్రులుగా పోటీకి రంగం సిద్ధం చేసుకుంటున్న తీరు ■ స్వపక్షంలో విపక్షం ఎదురుకావటంలో అభ్యర్థులు ఉక్కిరి బిక్కిరి


బి.వి.రమణ
94407 40015


జెండాలు జతకట్టాయి.. అధినేతలు చేతులు కలిపారు. కలిసి సీట్లు పంచుకున్నారు. అంతా బాగుందనుకున్నా అసలు విషయమే తేడాకొడుతోంది. కీలకమైన సమన్వయంలేక కూటమిలో కలకలం రేగుతోంది. నామినేషన్లవేళ ఎక్కడికక్కడ లుకలుకలు బయటపడుతున్నా యి.ప్రత్యర్థుల సంగతేమో గానీ, స్వపక్షంలోనే విపక్షంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు కూటమి అభ్యర్థులు. పొత్తులో సీటు దక్కలేదన్న బాధ కొందరికి, ఎన్ని ప్రయత్నాలు చేసినా టికెట్ దక్కలేదన్న ఆక్రోశం ఇంకొందరిది. ఈ పొత్తులో భాగంగా సీట్ల సర్దుబాటు వల్ల పార్టీలో చాలా పట్టు ఉన్న కొంతమంది సీనియర్ నాయకులకు కూడా సీట్లు దక్కలేదు. అలా పార్టీ కోసం ఇంతకాలం పని చేసి సీటు దక్కకపోవడంతో వారు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

వారు అక్కడ కూటమి లో భాగంగా సీటు వచ్చిన అభ్యర్థులకు కూడా సపోర్ట్ చేయకపోవడంతో అది పెద్ద ప్రమాదంగా మారుతుంది అని ప్రస్తుతం కూటమి భావిస్తుంది. దానితో అసంతృప్తి నేతలను ఎలాగైనా బుజ్జగించి పార్టీ కోసం, కూటమి కోసం పని చేసే విధంగా వారిని తయారు చేయాలి అని ప్రస్తుతం కూటమి నేతలు భావిస్తున్నారు. దీంతో ఈ సమస్యను అధిగమించడంపై మూడు పార్టీలు నేతలు దృష్టి సారించారు. మరోవైపు అసంతృప్తి సెగలు భారీగా వీస్తున్న నియోజకవర్గంలో క్యాండిడేట్ల మార్పుపై కూడా కూటమి నేతలు చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. నామినేషన్ల పర్వం మొదలైపోయినా విపక్ష కూటమిలో కుంపట్లు మాత్రం ఇంకా చల్లారడం లేదు. శ్రీకాకుళం నుంచి మొదలుపెడితే కర్నూలు దాకా కూటమి పక్షాల మధ్య లుకలుకలు, గందరగోళం. ఏదో ఒకటో రెండోకాదు దాదాపు 20కిపైగా నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి. సొంత పార్టీలోనే ప్రత్యర్థులను ఎదుర్కొంటున్నారు కూటమి అభ్యర్థులు.

అరకు లోక్‌సభ బీజేపీ అభ్యర్థి కొత్తపల్లి గీత సొంత పార్టీ నేతల నుంచే తీవ్ర ప్రతిఘటన ఎదుర్కొంటున్నారు. గీతపై తీవ్ర ఆరోపణలు చేసిన నిమ్మక జయరాజ్ బీజేపీ రెబల్‌గా బరిలోకి దిగారు. దాంతో, అరకు కాషాయదళంలో కలవరం మొదలైంది. ఎచ్చెర్ల బీజేపీలోనూ అసమ్మతిసెగ కల్లోలం రేపుతోంది. బీజేపీఅభ్యర్థి ఈశ్వరరావు అభ్యర్థిత్వా న్ని అక్కడి బీజేపీ నేతలు ఏమాత్రం ఒప్పుకోవడం లేదు. ఎచ్చర్ల టికెట్ ఆశించిన రమ్య ఈశ్వరరావుపై రెబల్‌గా పోటీకి రెడీ అవుతున్నారు.బీజేపీలో అక్కడక్కడే. టీడీపీలో చాలాచోట్ల ఇదే పరిస్థితి. విజయనగరం సీటును మళ్లీ అదితి గజపతిరాజుకే ఇవ్వడం తో రెబల్‌గా బరిలోకి దిగారు మీసాల గీత. అధినాయకత్వం కబురు పెట్టినా రాజీకి రెడీగా లేరు మహిళా నేత. పార్వతీపురంలో కూడా సేమ్ సిట్యువేషన్. ఇక్కడ బోనెల విజయ్‌చంద్రకు టికెట్ ఇచ్చారు చంద్రబాబు. దాంతో టికెట్ ఆశించి భంగపడ్డ ఉదయభాను రెబల్‌గా బరిలోకి దిగుతున్నారు. ఇక, శ్రీకాకుళం జిల్లా పాతపట్నం టీడీపీలోనూ అసమ్మతి తీవ్రస్థాయికి చేరింది. మామిడి గోవిందరావుకు టికెట్ కేటాయించడంతో కలమట వెంకటరమణ అసంతృప్తిలో రగిలిపోతున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా ఈనెల 24న నామినేషన్ వేయబోతున్నారు కలమట.కోస్తాంధ్ర టీడీపీలోనూ రెబల్ బెడద కనిపిస్తోంది. టికెట్ దక్కకపోవడంతో టీడీపీకి రాజీనామా చేసిన ముద్దరబోయిన వెంకటేశ్వరరావు.. నూజివీడు బరిలోకి దిగుతున్నారు. ఆమధ్య వైసీపీలో చేరతారని ప్రచారం జరిగినా . తెలుగుదేశంలోనే కొనసాగుతూ ఆ పార్టీ రెబల్‌గా పోటీకి రెడీ అవుతున్నారు ముద్దరబోయిన. ఇవన్నీ ఒకత్తయితే ఉండి నియోజకవర్గానిది మరో లెక్క. ఇక్కడ రాజు వర్సెస్ రాజుగా జరుగుతోన్న ట్రయాంగిల్ ఫైట్.. టోటల్ ఏపీలోనే హాట్ టాపిక్కైంది. ముగ్గురు రాజుల మధ్య టికెట్ ఫైట్ నడుస్తుండగానే.. రఘురామరాజు నుంచి నామినేషన్ పడటంతో ఉండి రాజకీయం మరింత వేడెక్కింది.

ఉండి పొలిటికల్ డ్రామాకి మించిపోయింది అనపర్తి రాజకీయం. ఇక్కడ కూడా ట్విస్ట్‌ల మీద ట్విస్ట్‌లు కార్యకర్తల్ని ఊపిరిబిగబట్టేలా చేస్తున్నాయ్. మొదటి లిస్ట్‌లోనే అనపర్తి అభ్యర్థిగా నల్లమిల్లి పేరును ప్రకటించారు చంద్రబాబు. కానీ, బీజేపీతో పొత్తు తర్వాత అనపర్తి రాజకీయం అనూహ్యంగా మారిపోయింది. అనపర్తి సీటును బీజేపీకి కేటాయించడంతో రచ్చ మొదలైంది. నల్లమిల్లి మూడు వారాలుగా చేసిన న్యాయపోరాటం కూటమిలో కల్లోలం రేపింది. చివరికి చంద్రబాబు, పురంధేశ్వరి నుంచి నల్లమిల్లికి పిలుపురావడంతో%౫ % అనపర్తిని మళ్లీ టీడీపీకే దక్కుతుందనే ప్రచారం జరిగింది. దీనిపై అధికారిక ప్రకటనేదీ రాకుండానే నల్లమిల్లి సతీమణి మహాలక్ష్మి నామినేషన్ వేయడం కలవరం రేపుతోంది. పైగా కూటమి అభ్యర్థిని తానేనని నల్లమిల్లి ప్రచారం చేసుకోవడం హాట్ టాపిక్‌గా మారింది. నెల్లూరు జిల్లా కందుకూరులో ఇంటి పోరుతో తల పట్టుకుంటున్నారు టీడీపీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వర్రావు. టికెట్ ఆశించి భంగపడ్డ ఇంటూరి రాజేష్ ఇక్కడ రెబల్‌గా బరిలోకి దిగుతున్నారు. కడపజిల్లాలోనూ టికెట్లు దక్కని టీడీపీ నేతలు అసంతృప్తితో రగిలిపోతున్నారు. మరో పార్టీలో చేరాలా, రెబల్స్‌గా బరిలోకి దిగాలా అన్న ఆలోచనతో కొందరున్నారు. ఇవేకాదు%౫% చీపురుపల్లి, ఎమ్మిగనూరు, నంద్యాల, మంత్రాలయంలో రెబల్స్ బెడదని ఫేస్ చేస్తున్నారు కూటమి అభ్యర్థులు. అలాగే ఎలక్షన్లు దగ్గర పడిన సమయంలో ప్రధాని మోదీతో సహా అమిత్ షా , నడ్డా , రాజ్ నాథ్ సింగ్ వంటి అగ్రనేతలను ప్రచారంలోకి దింపి ప్రజలను మరింత ఆకర్షించాలి అని ఎన్డిఏ భావిస్తున్నట్లు తెలుస్తోంది. నామినేషన్ల పర్వం ముగిసేనాటికి ఈ నెంబర్ మరింత ఎక్కువయ్యేలా ఉంది. మరి, విత్‌డ్రాల్లోపు ఇవన్నీ కుదురుకుంటాయో.. లేకుంటే కూటమిని కాటేస్తాయో చూడాలి!

# త్వరలో ఇండిగో ఎయిర్ ట్యాక్సీ సర్వీస్



నా ప్రైవేట్ ఎయిర్‌లైన్ ఇండిగోకు మాతృసంస్థ అయిన ఇంటర్‌గ్లోబ్ ఎంటర్‌ప్రైజెస్, అమెరికాకు చెందిన ఆర్చర్ ఏవియేషన్ త్వరలో భారత్‌లో పూర్తి ఎలక్ట్రిక్ ఎయిర్ టాక్సీ సర్వీస్‌ను ప్రారంభించబోతుందని సమాచారం ప్రముఖ ఆటోమొబైల్ సంస్థలు.. త్వరలో భారత్‌లో ఫ్లయింగ్ ఎయిర్ ట్యాక్సీని తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నాయి. ఈ క్రమంలో ఇంటర్‌గ్లోబ్ ఎంటర్‌ప్రైజెస్ 2026 నాటికి భారతదేశంలో ఫ్లయింగ్ ఎలక్ట్రిక్ ఎయిర్ టాక్సీ సేవలను తీసుకురానున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి దేశంలోని పలు మెట్రో నగరాల్లో గంటలకొద్దీ ట్రాఫిక్‌లో ఎదురుచూడాల్సి వస్తోంది. ఫ్లయింగ్ ఎయిర్ ట్యాక్సీ ద్వారా.. రద్దీ నగరాల్లో ఇది చాలా వేగవంతమైన ప్రయాణ అనుభూతిని అందిస్తుందని కంపెనీ చెబుతోంది. దేశంలో ఫ్లయింగ్ టాక్సీ సేవలను ప్రారంభించేందుకు ఇంటర్‌గ్లోబ్ ఆర్చర్ ఏవియేషన్ తో భాగస్వామ్యం కలిగి ఉండటం గమనించదగ్గ విషయం. ఆర్చర్ ఏవియేషన్ ప్రముఖ ఫ్లయింగ్ వాహన తయారీ సంస్థ. వీరంతా కలిసి భారత్ కోసం ఎగిరే ఎలక్ట్రిక్ ట్యాక్సీలను సిద్ధం చేస్తున్నారు. ఈ టాక్సీలు ఎగరడానికి రన్‌వే మరియు విమానాల వంటి ల్యాండింగ్ ప్యాడ్ అవసరం లేదని చెప్పారు. నివేదికల ప్రకారం, వాహనం నిలబడి ఉన్న స్థానం నుండి గాలిలోకి నిలువుగా పైకి లేవగలదు. అందుకోసం హెలికాప్టర్ పనిచేస్తుందని సమాచారం. అదే సమయంలో, ఇది పూర్తిగా విద్యుత్తుతో నడుస్తుంది కాబట్టి శబ్దం స్థాయి తక్కువగా ఉంటుంది. ఇందుకోసం ఆర్చర్ ఏవియేషన్ మొత్తం 200 ఎలక్ట్రిక్ ఫ్లయింగ్ ట్యాక్సీలను ఆఫర్ చేస్తున్నట్లు తెలిసింది. తొలి దశలో ఈ ఫ్లయింగ్ ట్యాక్సీలను రాజధాని నగరం ఢిల్లీలోనే ప్రయోగించనున్నారు. తరువాత, ఇంటర్‌గ్లోబ్ యొక్క ఫ్లయింగ్ టాక్సీ సేవలు ముంబయి మరియు బెంగళూరు వంటి నగరాల్లో అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి

## నాలుగో త్రైమాసికంలో హెచ్‌డీఎఫ్‌సీ నికర లాభం రూ.17,622 కోట్లు




ముంబయి: దేశంలోనే అతిపెద్ద ప్రైవేటురంగ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం చివరికి త్రైమాసికంలో బ్యాంకు ఏకీకృత ప్రాతిపదికన రూ.17,622.38 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంతకుముందు డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.17,257.87 కోట్లతో లాభం 2.11 శాతం మేర పెరిగింది. స్టాండర్డ్‌లోన్ పద్ధతిలో డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.16,372.54 కోట్ల నుంచి రూ.16,511.85 కోట్లకు పెరిగింది. పూర్తి సంవత్సరానికి రూ.64,060 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. 2023 జులైలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో హోమ్‌లోన్ విభాగమైన హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్ విలీనమైన సంగతి తెలిసిందే. దీంతో గతేడాది త్రైమాసిక ఫలితాలను పోల్చడం లేదు. సమీక్ష త్రైమాసికంలో బ్యాంక్ ఆదాయం రూ.47,240 కోట్లుగా నమోదైంది. హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిలా ఫైనాన్షియల్ సర్వీసెస్ విక్రయం ద్వారా వచ్చిన రూ.7,340 కోట్ల ఆదాయం కూడా ఇందులో ఇమిడి ఉంది. వడ్డీ ద్వారా వచ్చే ఆదాయం రూ.29,080 కోట్లు వచ్చినట్లు బ్యాంకు తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. ఇతర ఆదాయం రూ.18,170 కోట్లుగా వెల్లడించింది. ఇక స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 1.26 శాతం నుంచి 1.24 శాతానికి తగ్గినట్లు బ్యాంక్ పేర్కొంది. పూర్తి సంవత్సరానికి ఒక్కో షేరుకు రూ.19.5 చొప్పున చెల్లించేందుకు బోర్డు సిఫార్సు చేసినట్లు తెలిపింది. శుక్రవారం మార్కెట్ ముగిసేసరికి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేరు 2.46 శాతం లాభంతో రూ.1,531.30 వద్ద ముగిసింది.

## కొచ్చిలో ఓలా 500వ సేవా కేంద్రం ఏర్పాటు



బెంగళూరు/కొచ్చి, : దేశవ్యాప్తంగా తన సర్వీస్ నెట్‌వర్క్‌ను విస్తరించే ప్రయత్నాల్లో భాగంగా ఓలా ఎలక్ట్రిక్ ఈరోజు కేరళలోని కొచ్చిలో తన 500వ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించింది. కొత్తగా ప్రారంభించబడిన కేంద్రం కేరళ రాష్ట్రంలో సంస్థ యొక్క అతిపెద్ద సేవా కేంద్రం. దేశంలోని ఆటోమోటివ్ పరిశ్రమలో అతిపెద్ద %ఐ2జ% రిటైల్ నెట్‌వర్క్‌ను నిర్మించింది. దీంతో, దాదాపు 300 నగరాల్లో ఓలా తన ఉనికిని కలిగివుంది. కంపెనీ యొక్క ఓమ్నిచానెల్ వ్యూహం మరియు ఆఫ్‌లైన్ విస్తరణ వేగం కారణంగా, ఓలా నేడు భారతదేశంలో దాదాపు అన్ని మార్కెట్‌లను కవర్ చేస్తూ 98% మార్కెట్ రీచ్‌ను సాధించింది . ఈ కేంద్రాలు అన్ని అమ్మకాల తర్వాత సేవా సంబంధిత అభ్యర్థనల కోసం ఒక-స్టాప్ పరిష్కారంగా పనిచేస్తాయి. 500వ సర్వీస్ సెంటర్ ప్రారంభోత్సవ మైలురాయిపై ఓలా ప్రతినిధి మాట్లాడు తూ, "ఓలాలో, కస్టమర్ సంతృప్తి మరియు యాజమాన్య అనుభవాన్ని మెరుగుపరచడం మా అత్యంత ప్రాధాన్యత. సాధ్యమైనంత తక్కువ సమయంలో మా కస్టమర్‌ల అన్ని సేవా సంబంధిత అభ్యర్థనలను తీర్చడానికి మమ్మల్ని అనుమతించే భారతదేశం అంతటా బలమైన సేవా నెట్‌వర్క్ ఉందని నిర్ధారించుకోవడానికి కీలకమైన అంశం. కొచ్చిలోని మా 500వ సేవా కేంద్రం మా కస్టమర్‌లకు మా సేవా వాగ్దానానికి నిదర్శనం, మరియు మేము భారతదేశం అంతటా మా అమ్మకాల తర్వాత సేవా నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం కొనసాగిస్తామన్నారు. 500వ సేవా కేంద్రం ప్రారంభోత్సవాన్ని పురస్క రించుకుని, కంపెనీ తన సభ్య సమాజం కోసం కొచ్చిలో రైడ్‌ను కూడా నిర్వ హించింది. ఇంకా, కంపెనీ ఆదివారం (ఏప్రిల్ 21) భారతదేశంలోని అన్ని ప్రధాన నగరాలు మరియు పట్టణాలలో దేశవ్యాప్తంగా ఉచిత స్కూటర్ హెల్త్ చెకప్‌ను నిర్వహిస్తుంది.

## ఆదిత్య బిర్లా క్యాపిటల్ ఏబిసిడి డి2సి ప్లాట్‌ఫారమ్

ముంబై : ఆదిత్య బిర్లా గ్రూప్ యొక్క ఫ్లాగ్‌షిప్ డైవర్సిఫైడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సమ్మేళనం, ఆదిత్య బిర్లా క్యాపిటల్ గత 2 సంవత్సరాలలో బలమైన వృద్ధిని నమోదు చేస్తూ, పరివర్తన యొక్క ప్రయాణాన్ని ప్రారంభించింది. ఈ ఊపు మీద ఆధారపడి, ఆదిత్య బిర్లా క్యాపిటల్ తన ఓమ్నిచానెల్ డి2సి ప్లాట్‌ఫారమ్ ఏబిసిడి ని "ఎవ్రీథింగ్ ఫైనాన్స్ యాజ్ సింపుల్ ఎబిసిడి"గా రూపొందిస్తున్నట్లు ప్రకటించింది. ఈ ప్లాట్‌ఫారమ్ ద్వారా, ఏబిసి రాబోయే 3 సంవత్సరాల్లో 30 మిలియన్ల కొత్త వినియోగదారులను జోడించాలని లక్ష్యంగా పెట్టుకుంది. వృద్ధిని మరియు నాయకత్వాన్ని పెంచడానికి మరియు పూర్తి-స్టాక్ ఆర్థిక సేవల ప్రదాతగా మారడానికి దాని ప్రతిష్టాత్మక ప్రయాణం లో ప్రారంభం కీలక ఘట్టాన్ని సూచిస్తుంది., చైర్మన్ ఆదిత్య బిర్లా గ్రూప్ కుమార్ మంగళం బిర్లా మాట్లాడుతూ, "మా ఆర్థిక సేవల వ్యాపారం, ఆదిత్య బిర్లా క్యాపిటల్, ఇప్పుడు గ్రూప్‌లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యాపారాలలో ఒకటి మరియు కీలకమైన వృద్ధి ఇంజిన్‌గా ఉద్భవించింది. ఆర్థిక సేవల స్టాక్ మరియు గ్రూప్ యొక్క విభిన్న వ్యాపారాల మధ్య పరస్పర చర్య అన్ని వాటాదారుల కోసం అత్యుత్తమ ఉత్పత్తి ఆవిష్కరణ మరియు ప్రత్యేక విలువ సృష్టి కోసం విజయం-విజయం సినర్జీని ప్రోత్సహిస్తుందని నేను విశ్వసిస్తున్నాను. అని అన్నారు.

# ఉషా ఇంటర్నేషనల్ లిమిటెడ్ పరిహారం ఇవ్వాల్సిందే




ఉషా ఇంటర్నేషనల్ లిమిటెడ్ నుండి కొనుగోలు చేసిన కుట్టు మిషన్ పట్ల నరసింగరావుకు ఉన్న అసంతృప్తికి సంబంధించిన అంశంలో, ఆ సమస్యను పరిష్కరించడానికి అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది పాశం మోహిత్ రెడ్డి, కమిషన్‌లో నర్సింగరావు తరఫున కేసు దాఖలు చేశారు.

హైదరాబాద్ నివాసి, ఒక ప్రైవేట్ సంస్థ ఉద్యోగి రావు తన నైపుణ్యాలను పెంచుకోవడానికి, అదనపు ఆదాయాన్ని సంపాదించడానికి జనవరి 6, 2024న ఉషా జానోమ్ మార్వేలా కుట్టు మిషన్‌ను కొనుగోలు చేసినట్లు పాశం మోహిత్ రెడ్డి తెలిపారు. దురదృష్టవశాత్తూ ఆయన అంచనాలు తలకిందుల య్యాయి. జనవరి 27, 2024న వేడెక్కుతున్న సమస్యలతో మిషన్ సరిగా పని చేయలేదు.

ఉషా సంస్థ కస్టమర్ సపోర్ట్ ఛానెల్‌ల ద్వారా సమస్య పరిష్కారం కోసం తీవ్రంగా ప్రయత్నించినప్ప టికీ, న్యాయపరమైన జోక్యం కోరే వరకు కూడా కంపెనీ సంతృప్తికరమైన సహాయం అందించడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. తదుపరి పరిశీలనలో ప్రచారంలో ఉన్న 60 వాట్ల మోటారుకు విరుద్ధంగా 40-వాట్ల మోటారుతో యంత్రం అమర్చబడిందని తేలింది.

ఈ పరిస్థితుల దృష్ట్యా, 24% వడ్డీతో పాటు యంత్రం ఖరీదు 10,800 పరిహారం చెల్లించాలని కోరుతూ పిటిషనర్ తరఫు న్యాయవాది పాశం మోహిత్ రెడ్డి కమిషన్‌ను ఆశ్రయించారు. అంతే గాకుండా, మోసపూరిత ప్రకటనలు, అన్యాయమైన వాణిజ్య పద్ధతులు మరియు వినియోగదారుల హక్కుల ఉల్లంఘనలకు పాల్పడినందుకు గాను ఉషా ఇంటర్నేషనల్ లిమిటెడ్‌పై తగిన చర్య తీసుకోవాలని ఆయన అభ్యర్థించారు. అంతే గాకుండా, లోపభూయిష్ట సేవ మరియు తప్పుదోవ పట్టించే ప్రకటనల వల్ల కలిగే మానసిక క్షోభ, అసౌకర్యానికిగాను రూ. 5,00,000 నష్టపరిహారం కూడా కోరారు.

ఉషా ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఈ కేసులో హాజరు కాగా, పిటిషన్‌కు వ్యతిరేకంగా ఉష సంస్థ తన స్పందనను దాఖలు చేయడానికి కేసు ఏప్రిల్ 29కి పోస్ట్ వాయిదా వేసారు. తమ క్లయింట్ ప్రయోజనాలకు శ్రద్ధగా ప్రాతినిధ్యం వహించడం కొనసాగిస్తామని, ఈ విషయంలో న్యాయ పరిష్కారాన్ని నిర్ధారించడానికిన్యాయసంస్థలను ఆశ్రయించడాన్ని కొనసాగిస్తామని రెడ్డి తెలిపారు.

# రాడార్ పంజాబీని ప్రారంభించిన స్పాటిఫై



భారతదేశంలో స్పాటిఫై లో సంగీత వినియోగం కోసం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భాషల్లో పంజాబీ ఒకటి, 2023లోనే భారతదేశంలో పంజాబీ సంగీత శ్రోతల సంఖ్య సంవత్సరానికి 87% వృద్ధి చెందింది.

ప్రపంచవ్యాప్తంగా స్పాటిఫై లో పంజాబీ సంగీతం యొక్క స్థిరమైన వృద్ధిని దృష్టిలో ఉంచుకుని, ఆడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్ రాడార్ పంజాబీ మరియు ఫ్రెష్ ఫైండ్స్ పంజాబీని ప్రారంభించినట్లు ప్రకటించింది, ఇది వర్ధమాన పంజాబీ కళాకారులపై దృష్టి సారించింది. రాడార్ అనేది వర్ధమాన కళాకారుల కోసం స్పాటిఫై యొక్క గ్లోబల్ ప్రోగ్రామ్, ఇది ప్రపంచవ్యాప్తంగా కొత్త మరియు ఇప్పటికే ఉన్న ప్రేక్షకులతో వారి కనెక్షన్‌లను మరింతగా పెంచుకోవడంలో వారికి సహాయపడుతుంది. ఫ్రెష్ ఫైండ్స్ కళాకారులను అభివృద్ధి చేయడంపై దృష్టి పెడుతుంది, వారి కెరీర్‌ను ప్రారంభించిన అప్-అండ్-కమింగ్ ఆర్టిస్టులకు లాంచ్ ప్యాడ్‌గా ఉపయోగపడుతుంది.

లేబుల్‌లు మరియు స్వతంత్ర కళాకారులచే రూపొందించబడిన చిత్రాలకు మించిన సంగీతంతో, ప్రముఖంగా వస్తున్న స్పాటిఫై కళాకారులు దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా తమ అభిమానుల సంఖ్యను పెంచుకోవడంలో సహాయ పడే భారీ అవకాశాన్ని చూస్తోంది. ప్రతి నెల, ఒక పంజాబీ కళాకారుడు రాడార్ కార్యక్రమంలో భాగంగా మరియు నలుగురు కళాకారులు ఫ్రెష్ ఫైండ్స్‌లో భాగంగా కనిపిస్తారు. ఈ నెలలో, రాడార్ పంజాబీ కవర్‌పై రాఫ్ సపెర్రా ఫీచర్ చేయబడింది, అయితే ఫ్రెష్ ఫైండ్స్ పంజాబీ బసంత్ కుర్‌తో ప్రారంభించబడింది.

"భారతదేశంలో స్పాటిఫైలో ఎక్కువ సమయం వెచ్చించే వారిలో పంజాబీ సంగీత శ్రోతలు కూడా ఉన్నారు.మేము ఈ భాష వినియోగంలో సంవ త్సరానికి అద్భుతమైన వృద్ధిని చూశాము. రాడార్ మరియు ఫ్రెష్ ఫైండ్స్‌తో సహా పంజాబీ కళాకారుల కోసం అంకితమైన ఎమర్జింగ్ ఆర్టిస్టుల ప్రోగ్రామ్ లతో, ఈ కళాకారులకు వేదికను అందించడం, వారు ఎదగడంలో సహాయపడటం మరియు పంజాబీ సంగీతంపై దృష్టి సారించడం మా ఉద్దేశం" అనిస్పాటిఫై సంగీతం మరియు పాడ్‌క్యాస్ట్ హెడ్ ధృవాంక్ వైద్య అన్నారు.

"మేము ఈ సంవత్సరం రాడార నాలుగు సంవత్సరాల వేడుకలను కూడా జరుపుకుంటున్నాము మరియు ఈ కార్యక్రమం ద్వారా మరింత మంది కళాకారులు వారి ప్రేక్షకులను కనుగొని వారి ప్రతిభను ప్రదర్శించగలరని ఆశిస్తున్నాము" అని ఆయన తెలిపారు.

# డైమండ్ ఇండస్ట్రీలో సానుకూలంగా సిఎస్ఆర్ ప్రయత్నాలు



ఆధునిక సహజ వజ్రాల పరిశ్రమ నేరుగా ప్రభావం చూపే బాధ్యతాయుతమైన చర్యలను చేపట్టడం ద్వారా మెరుగైన రేపటి కోసం స్థిరమైన వాతావరణానికి కట్టుబడి ఉంది. బిలియన్ సంవత్సరాల నాటి ప్రకృతి సృష్టి, నిజమైన వజ్రాలు అరుదైన, ప్రత్యేకత మరియు మదర్ ఎర్త్ యొక్క బాధ్యతాయుతమైన ఛాంపియన్‌లుగా ఉండాలనే నిబద్ధత యొక్క అద్భుతమైన కథను తెలియజేస్తాయి. ఈ ఎర్త్ డే, ప్రముఖ డైమండ్ తయారీదారులు మరియు నేచురల్ డైమండ్ కౌన్సిల్ రోజీ బ్లూ, శివమ్ జ్యువెల్స్, జ్యువెలెక్స్, దయాంకో మరియు దయారో పరిశ్రమ భాగస్వాములు తమ పరిరక్షణ ప్రయత్నాల ప్రభావాన్ని వెలుగులోకి తెచ్చారు.

వారి కార్యక్రమాలు కమ్యూనిటీ డెవలప్‌మెంట్, విద్య మరియు ఆరోగ్య సంరక్షణతో పాటు జంతు సంక్షేమాన్ని సులభంగా యాక్సెస్ చేయడం, ఆర్థిక వ్యవస్థలు - సమాజానికి విస్తృతంగా దోహద పడుతుండగా, ప్రపంచ ఎర్త్ డే సందర్భంగా, మేము ఈ పరిశ్రమ ప్రముఖుల నుండి కొన్ని కీలక పర్యావరణ ప్రయత్నాలను జరుపుకుంటాము.

రోజీ బ్లూ 'రోజీ బ్లూ గోయింగ్ గ్రీన్' అనే శక్తివంతమైన వ్యూహాన్ని అభివృద్ధి చేసింది. ఇది శక్తి నిర్వహణపై దృష్టి సారిస్తుంది వారి మొత్తం కార్బన్ పాదముద్రను తగ్గించడం తోపాటు 2030 నాటికి 1.5°C పాత్‌వేకి అనుగుణంగా తమ GHG ఉద్గారాలను తగ్గించేందుకు కృషి చేస్తోంది. ఏటా 1,100 టన్నుల ఉద్గారాలు, 12,876 చెట్లను కాపాడటానికి సమానం, సహజ వనరుల పరిరక్షణకు బలమైన నిబద్ధతను ప్రదర్శిస్తుంది. జ్యువెలెక్స్ యొక్క ఆభరణాల యూనిట్లు 2021 నుండి కార్బన్ న్యూట్రల్‌గా ఉన్నాయి. 2024/25 నాటికి తమ గ్లోబల్ గ్రూప్‌కు దీన్ని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.వారి విస్తృతమైన స్థిరత్వ లక్ష్యాలకు అనుగుణంగా జ్యువెలెక్స్ దాని స్వంత విండ్‌మిల్స్ తో పాటు రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్‌ల నుండి ఉత్పత్తి చేయబడిన గ్రీన్ ఎనర్జీని పాక్షికంగా ఉపయోగిస్తోంది మరియు జనవరి 2023 నుండి, 100% పునరుత్పాదక శక్తితో పనిచేస్తోంది. దయాంకో తన పాదముద్రను తగ్గించడానికి మరియు వాతావరణానికి అనుకూలంగా మారడానికి రెండు విక్రయ కార్యాలయాలు మరియు ఫ్యాక్టరీ కోసం కార్బన్ ఉద్గారాలను గణిస్తోంది, అదే సమయంలో కంపెనీ మరియు వినియోగదారుల కోసం ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడే సాంకేతికతలను కూడా అన్వేషిస్తోంది. సహజ నీటి వనరులను పునరుద్ధరించడం, నీటి నిల్వలను పెంచడం మరియు 158 మిలియన్ లీటర్ల వర్షపు నీటిని సేకరించడంలో స్థానిక రైతులకు సహాయం చేయడం ద్వారా బనస్కాంత ప్రాంతంలోని 150 గ్రామాలను ఉద్ధరించడానికి దయారోకు 3 సంవత్సరాల నిబద్ధత ఉంది.

ఇలాంటి చురుకైన కార్యక్రమాల ద్వారా, సహజ వజ్రాల పరిశ్రమ ప్రజలకు మరియు గ్రహానికి ప్రయోజనం చేకూర్చే మరింత స్థిరమైన మరియు బాధ్యతాయుతమైన భవిష్యత్తు వైపు ఛార్జ్‌ని నడిపిస్తోంది.

# బ్లూ కాలర్ రిక్రూట్‌మెంట్‌పై వాహన్ టెక్నాలజీస్ సెమినార్



హైదరాబాద్: ఖోస్లా వెంచర్స్ మరియు ఎయిర్‌టెల్ వంటి పెట్టుబడిదారుల మద్దతు కలిగి ఉండటం తో పాటుగా బ్లూ కాలర్ రిక్రూట్‌మెంట్ రంగంలో అగ్రగామిగా ఉన్న వాహన్ టెక్నాలజీస్, హైదరాబాద్‌లో బ్లూ కాలర్ రిక్రూట్‌మెంట్‌పై ఒక సెమినార్‌ను నిర్వహించింది. ఫుడ్ డెలివరీ, క్విక్ సర్వీస్, ఇ-కామర్స్ మరియు తయారీ వంటి పరిశ్రమల నుండి పెరుగుతున్న డిమాండ్ కారణంగా రిక్రూట్‌మెంట్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న విభాగం గా గుర్తింపు పొందిన బ్లూ-కాలర్ మరియు గిగ్ రిక్రూట్‌మెంట్‌పై వాహన్ దృష్టి సారించింది. నీతి ఆయోగ్ లెక్కల ప్రకారం, 2030 నాటికి 2.35 కోట్ల మంది గిగ్ వర్కర్లు ఉంటారు, 2020 మరియు 2030 మధ్య కాలంలో 200% వృద్ధి చెందనున్నారు.

సెమినార్‌ను ఉద్దేశించి, వాహన్ టెక్నాలజీస్ సంస్థ సప్లై అక్విజిషన్ హెడ్ సిద్ధార్థ్ చౌహాన్ మాట్లాడుతూ దేశంలో గిగ్ వర్కింగ్‌కు పెరుగుతున్న ప్రజాదరణ కారణంగా రిక్రూట్‌మెంట్ పరిశ్రమ, ముఖ్యంగా బ్లూ-కాలర్ విభాగం వృద్ధి గురించి వివరాలను వెల్లడించారు.

"బ్లూ-కాలర్ ఉపాధిలో సవాళ్లను పరిష్కరించడం మరియు బ్లూ కాలర్ కార్మికులకు ఉపాధి కల్పించడంలో సహాయపడేటప్పుడు వ్యక్తులు మంచి నిష్క్రియాత్మక ఆదాయ వనరును పొందడంలో సహాయపడటంపై మా దృష్టి ఉంది"అని చౌహాన్ చెప్పారు.

వాహన్ యొక్క ఏఐ మరియు మెషిన్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్ బ్లూ-కాలర్ రిక్రూట్‌మెంట్‌ను త్వరితగతిన ఎలా నిర్వహించిందో, రిక్రూటర్‌లకు మరింత లాభాలు మరియు అర్హత ఉన్న అభ్యర్థులకు కొన్ని గంటల్లో ఉద్యోగాన్ని ఎలా అందించిందో ఆయన వివరించారు.

"బ్లూ కాలర్ వర్కర్ల కు పెరుగుతున్న డిమాండ్‌తో, బ్లూ కాలర్ రిక్రూట్‌మెంట్‌ను కేవలం వ్యాపార అవకాశంగా మాత్రమే కాకుండా వ్యక్తులకు వారి ఆదాయాలను పెంచడానికి మరియు వారి జీవనశైలిని మెరుగుపరచడంలో సహాయపడటానికి ఒక ఫ్రీలాన్సింగ్/అదనపు ఆదాయ వనరుగా మార్చడమే మా లక్ష్యం" అని వాహన్ టెక్నాలజీస్ , ఛానల్ హెడ్, దివ్య గోయెల్ చెప్పారు. జొమాటో , స్విగ్గి , బ్లింకిట్ , అమెజాన్ , ఉబెర్ మరియు మరెన్నో ప్రముఖ బ్రాండ్‌లతో సన్నిహితంగా పనిచేస్తున్న వాహన్ టెక్నాలజీస్, 2023లో, 1.64 లక్షల మంది ఉద్యోగార్థులకు జీవనోపాధిని కనుగొనడంలో కంపెనీ సహాయం చేసింది.

# అమేజాన్ ఫ్యాషన్ స్ప్రింగ్-సమ్మర్ 24 కలక్షన్



బెంగళూరు : సీజన్ లో మార్పుతో మరియు అందమైన మరియు ఆకర్షణీయమైన వసంత కాలం రాకతో, అమేజాన్ ఫ్యాషన్ అత్యంతగా ఊహించిన స్ప్రింగ్ సమ్మర్' 24 కలక్షన్ తో మళ్లీ వచ్చింది. మీ స్టైల్ అంశాన్ని శ్రమ లేకుండా పెంపొందించే కొత్త కలక్షన్ ఆకర్షణీయమైన రంగులు, చిక్ డిజైన్స్ మరియు ఇంకా ఎన్నో వాటితో వసంతం మరియు వేసవిల సారాంశాన్ని అందుకుంది. స్టోర్ లో ప్రముఖ ఫ్యాషన్ మరియు సౌందర్య బ్రాండ్స్ లో 1000ం స్టైల్స్ ఉన్నాయి, ఇది ప్రతి ఒక్కరి వ్యక్తిత్వానికి సరిపోయేలా ఫన్ ఫ్లోరల్స్, గ్రాఫిక్ ఎడిట్స్, స్టైలైజ్డ్ బాటమ్స్, మరియు వేసవి మిడీస్ నుండి వ్యాయాసమం చేయడానికి అవసరమైనవి, స్ట్రాపీ స్టైల్స్, మరియు ఓవర్ సైజ్డ్ ఎడిట్స్ వరకు వివిధ స్టైల్స్ ను అందిస్తోంది.సమ్మర్ ఆఫ్ లవ్, ఇండీ సమ్మర్, హెరిటేజ్ గెట్ అవే బీచ్ డ్రీమ్, ఎక్స్ ప్లోరర్ క్లబ్, మరియు లాస్ట్ రిసార్ట్ వంటి ఎంపికలతో పూర్తి వేసవి అంతటా స్టేట్మెంట్ చేయండి. చిక్ కట్స్, బోల్డ్ ఫ్లోరల్స్, ఫిట్ %ఒ% ఫ్లేర్ డ్రెసెస్, మాక్సీ స్కర్ట్స్, వేసవి బ్రాలెట్స్, డెనిమ్ డ్రెసెస్, ఇన్-వోగ్ యాక్ససరీస్, చిక్ వాచెస్, ట్రెండీ హ్యాండ్ బ్యాగ్స్, కలర్-పాప్ టి-షర్ట్స్, కాజువల్ షర్ట్స్, ఫ్యాషన్-ఫార్వర్డ్ స్నీకర్స్, ట్రావెల్ మస్ట-హావ్స్, సుస్థిరమైన స్కిన్ అండ్ హెయిర్ కేర్, రంగుల ఐ పలెట్స్ మరియు ఇంకా ఎన్నో వాటి నుండి ఎంచుకోండి. టామ్మీ హిల్ ఫిగర్, ఓన్లీ, అల్డో, బిబా, డబ్ల్యూ, వీరో మోడా, మడేమ్, ఔరేలియా,గెస్, కాసియో, వ్యాన్ హ్యూసేన్, లెవీస్, స్కెచర్స్, క్లార్క్స్, ప్యూమా, టైటాన్, రే-బాన్, ర్యాంగ్లర్, ద సోల్డ్ స్టోర్, లెన్స్ కార్ట్, లామెల్, హైడిజైన్, మినిమలిస్ట్, వంటి ప్రముఖ ఫ్యాషన్ మరియు సౌందర్య బ్రాండ్స్ కోసం మీరు షాపింగ్ చేయవచ్చు.

## 'గ్రామీణ్ మహోత్సవ్'ను ప్రారంభించిన హ్యుందాయ్




గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (హెచ్ఎంఐఎల్ ), గ్రామీణ భారతదేశంలో తమ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయాలనే లక్ష్య సాకార దిశగా తమ ప్రయాణం ప్రారంభించింది. దేశంలోని ప్రతి మూలలో ఉన్న వినియోగదారుల యొక్క విభిన్న అవసరాలను గుర్తిస్తూ, హ్యుందాయ్ మోటర్ ఇండియా "గ్రామీణ్ మహోత్సవ్"ను సగర్వంగా పరిచయం చేసింది. ఇది గ్రామీణ భారతదేశం యొక్క స్ఫూర్తిని వేడుక చేసుకునే శక్తివంతమైన కార్యక్రమం. గ్రామీణ ప్రాంత విక్రయాలు దాని మొత్తం అమ్మకాలలో 19% కంటే ఎక్కువగా ఉండటం తో , గ్రామీణ వర్గాలతో బలమైన బంధాలను పెంపొందించడానికి హెచ్ఎంఐఎల్ కట్టుబడి ఉంది.

గ్రామీణ మహోత్సవ్ కింద, హ్యుందాయ్ ఆకర్షణీయమైన రీతిలో ఉత్పత్తి ప్రదర్శనలు, ఇంటరాక్టివ్ డెమాన్‌స్ట్రేషన్స్ వంటి అనుసంధానిత కార్యక్రమాలు మరియు నుక్కడ్ నాటకం, లైవ్ మ్యూజిక్, జానపద నృత్యం , ప్రాంతీయ ప్రతిభా ప్రదర్శనల వంటి ఆకర్షణీయమైన కస్టమర్ అనుభవాలతో సహా విస్తృత స్థాయి కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఈ రెండు రోజుల గ్రామీణ మహోత్స వ్ కార్నివాల్ భారతదేశం అంతటా 16 ప్రదేశాలలో నిర్వహించబడుతుంది. కళాకారులు రూపొందించిన ఆకర్షణీయమైన వస్తువులు , కార్నివాల్ రైడ్‌లు, గేమింగ్ జోన్‌లు మరియు రుచికరమైన ఫుడ్ స్టాల్స్‌తో కూడిన శక్తివంతమైన మార్కెట్ ప్లేస్‌ను సైతం అందుబాటులోకి తీసుకువస్తుంది. ఈ వేడుకలకు అతీతంగా, హ్యుందాయ్‌కు గ్రామీణ మార్కెట్‌ల విస్తృత సామర్థ్యాన్ని పరిశోధించడానికి గ్రామీణ మహోత్సవ్ ఒక వేదికగానూ ఉపయోగపడుతుంది. కమ్యూనిటీలతో సన్నిహితంగా అనుసంధానించబడి ఉండటం మరియు మార్కెట్ ట్రెండ్‌లను అన్వేషించటం ద్వారా, అభివృద్ధి చెందుతున్న ఆకాంక్షలను తీర్చడమే కాకుండా, హ్యుందాయ్ కుటుంబంలోకి కొత్త కస్టమర్‌లను గుర్తించి, స్వాగతించడం కూడా హెచ్ఎంఐఎల్ లక్ష్యంగా పెట్టుకుంది.


హ్యుందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ సిఒఒ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ "గ్రామీణ ప్రాంత ప్రజలతో మా బంధాన్ని పెంపొందించడానికి మా నిరంతర ప్రయత్నాలు అపూర్వ ఫలితాలను ఇస్తున్నాయి. హ్యుందాయ్ మోటర్ ఇండియా 2023 -2024 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ మార్కెట్లలో గణనీయమైన వృద్ధిని సాధించింది. మేము గత సంవత్సరం గ్రామీణ భారతదేశంలో 1.15 లక్షల వాహనాలను విక్రయించాము, తద్వారా 2022-23 కంటే 11% వృద్ధిని నమోదు చేసాము. మంచి రుతుపవనాలు, ఆదాయ స్థాయిలు పెరగడం మరియు మెరుగైన మౌలిక సదుపాయాలతో, గ్రామీణ మార్కెట్ల సహకారం మరింత పెరుగుతుందని మేము విశ్వసిస్తున్నాము. గ్రామీణ మార్కెట్‌లలో అవకాశాలపై మా నమ్మకం మరియు అన్ని భౌగోళిక ప్రాంతాలలో అభివృద్ధి చెందుతున్న భారతీయ వినియోగదారుల ఆకాంక్షలను తీర్చాలనే మా అంకితభావం ఈ వృద్ధికి తోడ్పాటునందిస్తుంది" అని అన్నారు.

## షెరటన్‌లో జెగా రుచులు



ఈ ఏప్రిల్‌లో, షెరటాన్ హైదరాబాద్ హోటల్‌లో అవార్డ్-విజేత పాన్-ఆసియన్ రెస్టారెంట్ జెగా,, ప్రఖ్యాత థాయ్ చెఫ్ సీఫా కెచ్చాయోతో కూడిన పాక దృశ్యాన్ని హోస్ట్ చేయడానికి సిద్ధంగా ఉంది. ఆసియన్ స్ట్రీట్ ఫుడ్‌లో ఆమె వినూత్నమైన టేక్‌ల కోసం సెలబ్రేట్ చేయబడింది, ఆమె సహ వ్యవస్థాపకుడు చెఫ్ కరణ్ బేన్‌తో కలిసి సువాసనగల ఒడిస్సీలో జెగాను కొట్టడానికి సిద్ధంగా ఉంది, బ్యాంకాక్‌లోని లైవ్లీ వీధులను ఇతర డైనింగ్ ఎన్‌కౌంటర్ కోసం ప్రతిబింబిస్తుంది. ఇ శాన్ గ్రిల్డ్ పోర్క్, సదరన్ థాయ్, క్రాబ్ కర్రీ, స్టీమ్ సీబాస్, స్పైసీ లెమన్ బ్రత్‌లను చేర్చడానికి మీరు ఎదురుచూసే సిగ్నేచర్ స్పెషల్‌లలో కొన్ని. "ది సీఫా టేకోవర్ కళాత్మకంగా రూపొందించిన మెను ఆసియా వీధి వంటకాలను చెఫ్ సీఫా ప్రామాణికమైన మరియు హృదయపూర్వక క్రియేషన్స్, ఆమె విలక్షణమైన నైపుణ్యం మరియు పాక నైపుణ్యంతో నింపబడి, ప్రతి అంగిలిని ఆనందపరుస్తాయని వాగ్దానం చేసింది. ఈ రుచికరమైన సమర్పణలకు అనుబంధంగా జెగా, యొక్క ప్రత్యేకంగా క్యూరేటెడ్ కాక్‌టెయిల్‌లు ఉన్నాయి, ఇవి దృఢమైన ఆసియా రుచులను మెరుగుపరచడానికి నైపుణ్యంగా రూపొందించబడ్డాయి, ప్రతి మనోహరమైన వంటకంతో ఒక ఖచ్చితమైన జతను నిర్ధారిస్తుంది.ఆసియా రుచుల పండుగలో సాంప్రదాయ ఆకర్షణ మరియు వంటల ఆవిష్కరణల కలయిక అయినజెగా,లో రిజర్వేషన్ల కోసం కాల్: 91001 19443

## కెమెరా ఔత్సాహికుల కోసం 'మై నికాన్' యాప్




న్యూఢిల్లీ, : ఇమేజింగ్ టెక్నాలజీలో సెగ్మెంట్ లీడర్‌గా ఉన్న నికాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, కెమెరా ప్రేమికులకు అంకితమైన కమ్యూనిటీ ప్లాట్‌ఫారమ్‌గా "మై నికాన్" యాప్‌ను సగర్వంగా పరిచయం చేసింది, వినియోగదారుల నిశ్చితార్థం మరియు సేవా సదుపాయాన్ని మెరుగుపరచడంలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. మైనికాన్" యాప్ వినియోగదారుల యొక్క విభిన్న అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన అనేక ప్రయోజనాలను అందిస్తుంది. మార్గదర్శకులు మరియు నికాన్ ఇన్‌ఫ్లుయెన్సర్‌లకు సులభమైన యాక్సెస్ నుండి సమగ్ర డిజిటల్ అనుభవం వరకు, వినియోగదారులు ఆన్‌సైట్ మరియు ఆఫ్‌లైన్ వర్క్‌షాప్‌లలో సజావుగా పాల్గొనవచ్చు, ప్రాధాన్యతలకు అనుగుణంగా వ్యక్తిగతీకరించిన కెమెరా మరియు లెన్స్ సిఫార్సులను స్వీకరించడానికి యాప్ వినియోగదారులకు అధికారం ఇస్తుంది. అదనంగా, కస్టమర్‌లు తమ ఫోటోగ్రఫీ మరియు వీడియోగ్రఫీ నైపుణ్యాలను ప్రదర్శించవచ్చు, విస్తృత సంఘంతో కనెక్ట్ అవ్వవచ్చు మరియు వారి సృజనాత్మక పనిని పంచుకోవచ్చు. , నికాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జన్ కుమార్. మాట్లాడుతూ ., "నికాన్ ఇండియా ఎల్లప్పుడూ కస్టమర్ సంతృప్తికి ప్రాధాన్యతనిస్తుంది మరియు అత్యుత్తమ-తరగతి అనుభవాన్ని అందించడానికి ప్రయత్నిస్తుంది. యాప్ యొక్క సహజమైన లక్షణాలు బ్రాండ్‌తో అతుకులు లేని కనెక్టివిటీని ప్రారంభిస్తాయి, కస్టమర్‌లకు అవసరమైన ప్రతిదానికీ యాక్సెస్‌ను అందిస్తాయి. మా కస్టమర్‌ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను అర్థం చేసుకోవడానికి మరియు వారి మెంత్తం అనుభవాన్ని మెరుగుపరచడానికి మేము నిరంతరం కృషి చేస్తామన్నారు.

## ఆధ్యాత్మిక ప్రపంచంలో జైన విప్లవం

**మంత్రి కొండా సురేఖ**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: భారతదేశ ఆధ్యాత్మిక ప్రపంచంలో జైనం విప్లవాన్ని సృాష్టించిందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు. వర్ధమాన మహావీరుని జయంతి (ఏప్రిల్ 21) సందర్భంగా మంత్రి సురేఖ ప్రపంచవ్యాప్తంగా ఉన్న జైనులకు శుభాకాంక్షలు తెలిపారు. అసమానతలు, అధర్మం, సామాజిక అవలక్షణాలు, అహింసతో దారితప్పుతున్న మానవ గమనం జైనం ఆవిర్భావంతో కొత్త చిగురులు తొడిగిందని అన్నారు.

24వ తీర్థంకరునిగా వర్ధమానుడు ప్రవేశించిన తర్వాతనే జైనం ఖ్యాతికెక్కిందని మంత్రి తెలిపారు. ఆధ్యాత్మిక విముక్తికి అహింస, సత్యం, అస్తేయ (దొంగతనం చేయకపోవటం), బ్రహ్మచర్య (పవిత్రత), అపరిగ్రహ (ఇతరుల ఆస్తిని కాజేయటం) అను పంచవ్రతాల ఆచరణే మార్గమని చెప్పి సమాజాన్ని సన్మార్గంలో నడిపించిన వర్ధమానుడు ఆ తర్వాత మహావీరుడయ్యాడని మంత్రి సురేఖ కీర్తించారు. వర్ధమాన మహావీరుని స్ఫూర్తితో అహింసాయుతంగా సాగిన పోరాటంతోనే ఈ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని మంత్రి అన్నారు. వర్ధమాన మహావీరుని బోధనలను ఆకలింవుచేసుకొని సన్మార్గంలో జీవిస్తూ, జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలని మంత్రి సురేఖ పిలువునిచ్చారు.

### హైదరాబాద్ అభ్యర్థి మాధవీలత సహా

## నలుగురు అభ్యర్థులకు బీఫామ్‌లు నిలిపివేసిన బీజేపీ

హైదరాబాద్... బీజేపీ నలుగురు అభ్యర్థులకు బీ-ఫామ్‌లు పెండింగ్‌లో పెట్టింది. ఇప్పటికే కిషన్ రెడ్డి, రఘునందన్ రావు, డీకే అరుణ, బూర నర్సయ్యగౌడ్ తదితరులు వివిధ నియోజకవర్గాల నుంచి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. కానీ నాలుగు నియోజకవర్గాల్లో మాత్రం అభ్యర్థులకు బీ ఫామ్స్ నిలిపివేసింది. ఇందులో హైదరాబాద్ లోక్ సభ అభ్యర్థి మాధవీలత కూడా ఉన్నారు. హైదరాబాద్ నుంచి మాధవీలత పోటీ చేసి గెలుపుపై ధీమాగా ఉన్నారు. ప్రచారంలో దూసుకు వెళుతున్నారు. కానీ ప్రస్తుతం ఆమెకు బీ ఫామ్ నిలిపివేశారు. హైదరాబాద్‌తో పాటు పెద్దపల్లి నుంచి ప్రకటించిన గోమాస శ్రీనివాస్, మహబూబాబాద్ నుంచి సీతారాం నాయక్, నల్గొండ నుంచి సైదిరెడ్డిలకు బీ ఫామ్‌ను నిలిపివేసింది. ఎందుకు పెండింగ్‌లో పెట్టింది తెలియాల్సి ఉంది.

# తొలిదశలో ఎన్డీఏకు ఏకపక్ష ఓటింగ్

● దేశంలో ఎన్డీయే గాలి బలంగా వీస్తోంది ● రైతుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అడ్డుపడుతోంది ● వాయనాడ్ నుంచి రాహుల్ వెళ్లిపోవటం ఖాయం ● పాతిక సీట్ల కోసం ఇండియా కూటమిలో అంతర్గత కుమ్ములాటలు ● నాందేడ్‌లో బిజెపి నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మోడీ



నాందేడ్.. ప్రధాని నరేంద్ర మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయి. వివరాల్లోకి వెళితే మహారాష్ట్రలోని నాందేడ్ లో శనివారం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసగించారు. ఈ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నిన్నటితో తొలి విడత పోలింగ్ పూర్తయింది.. ఓటు వేసినవారందరికీ మరియు మొదటిసారి ఓటు వేసినవారికి నా అభినందనలు, కృాఎతజ్ఞతలు అంటూ ఆయన పేర్కొన్నారు. అయితే, ఓటింగ్ ముగిశాక బూత్ స్థాయిలో జరిగిన విశ్లేషణలు, అందిన సమాచారం ప్రకారం తొలి దశలో ఎన్డీయేకు ఏకపక్ష ఓటింగ్ జరిగినట్లు తెలుస్తుందని ప్రధాని మోదీ తెలిపారు.కాంగ్రెస్ యువరాజు అయిన రాహుల్ గాంధీ కూడా వాయనాడ్లో సంక్షోభాన్ని చవిచూడబోతున్నారని మోదీ అన్నారు.

షాజాదే మరియు అతని బృాఎందం ఏప్రిల్ 26వ తేదీన వాయనాడ్లో ఓటింగ్ కోసం ఎదురు చూస్తున్నారని.. అయితే, అతను అమేథీ నుండి పారిపోవాల్సి వచ్చినట్లే, వాయనాడ్ వదిలివెళ్లిపోతాడని మీరు ఊహించవచ్చు అంటూ మోదీ చెప్పారు. ఇతర పార్టీలపై విరుచుకుపడిన మోదీ.. ఎన్నికల్లో ఓడిపోతున్నామని భావించినా, ఎందుకు కష్టపడాలి ప్రజాస్వామ్యం కోసం కష్టపడండి అని నేను చెప్పాలనుకుంటున్నాను . ఈ రోజు కాకపోతే రేవు, రేవు కాకపోతే ఇంకో రోజు. ఇంకోరోజు కాకపోతే ఎప్పుడో ఒకప్పుడు ఆ అవకాశం వస్తుంది అని మోదీ అన్నారు. వచ్చే ఐదేళ్లలో నాందేడ్, మహారాష్ట్రలను అభివృాఎద్ధిలో ముందుకు తీసుకెళ్లాలని మోదీ అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో నేషనల్ డెమోక్రాటిట్ అలియన్స్ (ఎన్డీయే) గాలి బలంగా వీస్తోందని, ఓటింగ్ సరళి కూడా అలాగే కనిపిస్తోందని చెప్పారు. కొంతమంది ప్రతిపక్ష నాయకులు నేరుగా ఎన్నికల్లో పోటీ చేయకుండానే పార్లమెంట్ లో ఉండేందుకు రాజ్యసభను ఎంచుకుంటున్నారని ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీని పరోక్షంగా ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయకుండా ఉండటం ఆ ఫ్యామిలీకి ఇదే మొదటిసారని చెప్పారు. కాంగ్రెస్ అనుసరించిన విధానాల వల్లే దేశంలో వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందని, ఇప్పుడున్న వ్యవసాయ సంక్షోభం ఇప్పటిది కాదని గుర్తు చేశారు. సామాన్యులు, రైతుల అభివృాఎద్ధికి కాంగ్రెస్ పార్టీ అడ్డుపడుతోందని విమర్శించారు. తలో పాతిక సీట్ల కోసం అంతర్గత కుమ్ములాటల మధ్య, నాయకత్వ లోపంతో ఇండియా కూటమి కునారిల్లుతోందని ఎద్దేవా చేశారు.జూన్ 4 న ఎన్నికల ఫలితాల తర్వాత ఇండియా కూటమిలో ఒకరిపై ఒకరు ఇంకా ఫైట్ చేసుకుంటూనే ఉంటారన్నారు.

ఒకప్పుడు కాంగ్రెస్ కు కంచుకోటగా నిలిచిన అమేథీ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఇప్పటివరకు వారి అభ్యర్థిని ప్రకటించలేదని చెప్పారు.అదేవిధంగా బీజేపీ కూడా తమ అభ్యర్థిని ప్రకటించలేదని వెల్లడించారు. విపక్ష కూటమి ఇండియాలో భాగస్వామ్య పక్షాలుగా ఉన్న పార్టీలు ఈ లోక్ సభ ఎన్నికల్లో దాదాపు 25% సీట్లలో ఒకరిపై ఒకరు పోటీ చేస్తున్నారని మోదీ ఎద్దేవా చేశారు. ఆ కూటమిలో ఒకరైన కేరళ సీఎం పినరయి విజయన్ కాంగ్రెస్ నేతలను తాను కూడా ఉపయోగించని భాషలో దూషించారని వ్యాఖ్యానించారు. లోక్ సభ ఎన్నికల తొలి దశలో దేశ ప్రజలు బీజేపీ నేతృాఎత్వంలోని ఎన్డీయేకు ఓటేశారని ప్రధాని మోదీ అన్నారు.



## కారు వర్సెస్ హైటెన్షన్ వైరు

● ఎవరు మిగులుతారు? ● 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారన్న కేసీఆర్ ● కాంగ్రెస్‌ను టచ్ చేస్తే మసైపోతరంటున్న రేవంత్ ● కేసీఆర్, రేవంత్‌ల మధ్య పేలుతున్న మాటల తూటాలు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కారు వర్సెస్ హైటెన్షన్ వైరు.. ఎవరు మిగులుతారు? తనను తాను హైటెన్షన్ కరెంటు వైరుతో పోల్చుకున్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి తాను కాపలా ఉంటానని చెప్పిన ఆయన.. పార్టీని కానీ తనను కానీ టచ్ చేస్తే కేసీఆర్ మసి అయిపోతారంటూ మండిపడ్డారు. మాటలు అనటం వేరు.. చేతల్లో చూపించటం వేరు. రేవంత్ స్టైల్ ఏమంటే.. ఓవైపు మాటలు అంటూనే.. మరోవైపు చేతల్లో చూపించటం. అంటే.. రెండు పనులు ఏకకాలంలో చేయటంలో తనకు తాను సాటి అన్న విషయాన్ని మరోసారి ప్రూవ్ చేశారు. సాధారణంగా రాజకీయాల్లో నోటి మాటల వరకు బానే ఉంటుంది. కానీ.. ఒకసారి చేతల్లోకి దిగితే మాత్రం మొదటికే మోసం వస్తుంది. కానీ.. అలాంటి పరిస్థితి ఎదురుకాకుండా చూసుకోవటంలో రేవంత్ తన టాలెంట్ ను ప్రదర్శిస్తున్నారు. గురువారం జరిగిన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 20 మంది తనతో టచ్ లో ఉన్నట్లుగా చెప్పి సంచలనంగా మారారు. లోక్ సభ ఎన్నికల తర్వాత పెను పరిణామాలు చోటు చేసుకుంటాయంటూ హెచ్చరించిన కేసీఆర్ మాటలను సీఎం రేవంత్.. అంతే సీరియస్ గా తీసుకున్నట్లుగా కనిపిస్తోంది. గురువారం కేసీఆర్ మాటలకు బదులు అన్నట్లు.. శుక్రవారం రేవంత్ తానేమిటో చూపించారు. బీఆర్ఎస్ కు చెందిన సీనియర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్)ను పార్టీలోకి వచ్చేలా చేశారు. గులాబీ కారు నుంచి ఆయన దిగేసేలా చేశారు. గులాబీ కారు దిగే ఎమ్మెల్యేల జాబితాలో ప్రకాశ్ గౌడ్ ఉన్నారు. అయితే.. వేచి చూద్దామన్న ధోరణిని ప్రదర్శించిన రేవంత్.. ఎప్పుడైతే కేసీఆర్ నోటి నుంచి హెచ్చరిక వచ్చిందో.. దానికి బదులు అన్నట్లుగా ఆయన పార్టీకే చెందిన ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీలో చేరేలా చేయటం చూసినప్పుడు.. రేవంత్ చెప్పినట్లుగా ఆయన కాంగ్రెస్ పార్టీకి హైటెన్షన్ వైరుగా మారినట్లుగా చెప్పాలి. సుదీర్ఘ రాజకీయ జీవితంలో గులాబీ బాస్ కేసీఆర్ ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. ఎత్తుపల్లాల్ని చూశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత నుంచి మొన్నటి అసెంబ్లీ ఎన్నికల వరకు ఆయనకు ఎదురే లేకుండా పోయింది. ఆయన ఆడింది ఆటగా.. పాడింది పాటగా మారింది. తానేం అనుకుంటే.. అది పూర్తి చేసేలా కాలం కలిసి వచ్చింది. అయితే.. ఇప్పుడు కాలం మారిందన్న విషయాన్ని కేసీఆర్ మిస్ అవుతున్నట్లుగా కనిపిస్తోంది. ఎంత వెలిగిపోయిన దీపమైనా ఏదో ఒక దశకు కొండెక్కటం ఖాయమన్న నిజాన్ని గుర్తించటం లేదని చెప్పాలి. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో పార్టీకి ఓటమి ఎదురయ్యేలా చేసిన ఓటరు నాడిని తప్పుగా అర్థం చేసుకుంటున్న కేసీఆర్.. అదే పనిగా తప్పులు చేస్తున్నారు. అదే సమయంలో రేవంత్ ను తక్కువగా అంచనా వేయటం కూడా గులాబీ బాస్ చేస్తున్న అతి పెద్దతప్పుగా చెప్పాలి. ఆట కానీ రాజకీయం కానీ ప్రత్యర్థిని తక్కువగా వేసిన ప్రతి సందర్భంలోనూ ఓటమి ఎదురవుతుందన్న సత్యాన్ని ఆయన ఎందుకు మిస్ అవుతున్నారన్నది ప్రశ్నగా మారింది. గడిచిన కొన్నేళ్లుగా తాను ఏం అనుకుంటే.. అదే జరిగేట్లుగా చేసుకోగలిగిన కేసీఆర్.. గత ఎన్నికల నుంచి తాను అన్న ప్రతి మాటా తనకు శాపంగా మారుతున్న కాల మహిమను గుర్తిస్తే మంచిదంటున్నారు. అదే సమయంలో తాను ఇంతవరకు గులాబీ కారుతో దూసుకెళ్లి.. ఎదురొచ్చిన అన్నింటిని తొక్కేసుకుంటూ వెళ్లగలిగారు. కానీ.. ఇప్పుడు ఆయన ఎదుట నిలిచింది హైటెన్షన్ వైరు. దాన్ని గులాబీ కారుతో ఢీ కొట్టే ముందు.. తన కారుకున్న సత్తా ఏమిటన్న విషయాన్ని మరోసారి పున:పరిశీలించుకోవాల్సిన అవసరం ఉంది. ఆ విషయంలో జరిగే ప్రతి తప్పునకు భారీగా మూల్యం చెల్లించాల్సి ఉంటుందన్న విషయాన్ని కేసీఆర్ ఎంత త్వరగా గ్రహిస్తే.. అంత తక్కువ డ్యామేజీతో బయటపడొచ్చు. అందుకు భిన్నంగా మొండితనంతో తన పాత గులాబీ కారును.. పవర్ ఫుల్ హైటెన్షన్ వైరుతో ఢీ కొట్టాలని చూస్తే.. జరిగే నష్టానికి ఆయనదే పూర్తి బాధ్యత. మరేం చేస్తారో చూడాలి.



# పథకాలే ప్రచార అస్త్రాలు

● పంద్రాగస్టులోపు రుణమాఫీ చేసి తీరుతాం ● కేసీఆర్ పిట్టల దొరలా ఏదేదో మాట్లాడుతున్నారు ● బీజేపీకి ఓటేస్తే మునిగిపోద్ది ● సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కాంగ్రెస్ సర్కారు పథకాలు చూసి కేసీఆర్ కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని సీఎం రేవంతడ్డి ధ్వజమెత్తారు. పిట్టల దొరలా మారి, కేసీఆర్ ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శించారు. మెదక్ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం, కార్నర్ మీటింగ్లో మాట్లాడారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో మెదక్ జిల్లాకు ఒక్క పరిశ్రమైనా వచ్చిందా? అని ప్రశ్నించిన రేవంత్, దుబ్బాకకు మోదీ ఇచ్చిన నిధులెన్నో రఘునందన్ రావు చెప్పాలని సవాల్ చేశారు.ఆగస్టు 15లోగా రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వునరుద్ఘాటించారు. వచ్చే వరి పంటకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. మెదక్ లోక్సభ అభ్యర్థి నీలం మధు నామినేషన్ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో మాట్లాడిన సీఎం, మోదీ, కేసీఆర్ మెదక్ ప్రాంతాన్ని ఎప్పుడూ పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ప్రజల కష్టాలు నెరవేర్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని అన్నారు. హస్తం పార్టీపై చెయ్యి వేస్తే మాడి మసైపోతారని ప్రతిపక్షాలపై ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ సర్కారు పథకాలు చూసి కేసీఆర్ కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని రేవంత్ ధ్వజమెత్తారు. పిట్టల దొరలా మారి, కేసీఆర్ ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శించారు. పేదలకు ఎప్పుడూ అండగా నిలబడేది మూడు రంగుల జెండానేనని, కాంగ్రెస్ను అఖండ మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని రేవంత్ కోరారు. కాంగ్రెస్ హామీల అమలు చూసి ఓర్వలేని కేసీఆర్, హరీశ్రావు రైతు రుణమాఫీ ఎప్పుడు చేస్తారని ప్రశ్నిస్తున్నారు. మెదక్ వేదికగా తెలంగాణ రైతాంగానికి నేను మాట ఇస్తున్నా. ఆగస్టు 15వ తేదీ లోపల రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసే బాధ్యత మాది. మా ప్రభుత్వానిది. అంతేకాదు వచ్చేసారి పండించే వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసే బాధ్యత నాది.రాష్ట్రంలో రూ.22,500 కోట్లతో 4.5లక్షల ఇళ్లు నిర్మించాలని ఇందిరమ్మ గృాఎహనిర్మాణ పథకం ప్రారంభించామని తెలిపారు. పేదోడికి సొంత ఇల్లు ఉంటే గౌరవంగా జీవిస్తారని, ఆ దిశగానే తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ను ఓడించి, ఇచ్చే ఇళ్లను రద్దు చేయాలని దిల్లీలో ఉండే మోదీ, గజ్వేల్లో ఉండే కేసీఆర్ కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. పేదవాడి కళ్లలో ఆనందం చూసి ఓర్వలేకపోతున్నారని దుయ్యబట్టారు. వచ్చే వరి పంటను రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసే బాధ్యత తనదేనని వునరుద్ఘాటించారు.పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ప్రధాని మోసం చేశారని ఆక్షేపించారు. మీ బ్యాంకు ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామన్నారు. మరి ఒక్క రూపాయి అయినా వేశారా అని ప్రశ్నించిన రేవంతడ్డి, దిల్లీలో రైతులను చంపిన బీజేపీని బొంద పెట్టాలన్నారు. మల్లన్నసాగర్లో వేల ఎకరాలు గుంజుకున్నది ఎవరో మనకు తెలియదా? ఆనాడు కలెక్టర్గా ఉండి పేదల భూములు గుంజుకున్న వ్యక్తే, నేడు బీఆర్ఎస్ అభ్యర్థి అని గుర్తుచేశారు.కాంగ్రెస్ కష్టాల్లో ఉన్నప్పుడు మెదక్ ప్రజలు ఇందిరమ్మను గెలిపించారన్నారు. ఇందిరాగాంధీ, హైదరాబాద్కు అనేక పరిశ్రమలు కేటాయించారని, బీహెచ్ఈఎల్, బీడీఎల్, ఇక్రిశాట్ను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. పేద ముదిరాజ్ బిడ్డకు ఎంపీ టికెట్ ఇచ్చామన్న రేవంతడ్డి, గెలిపించే బాధ్యత మీదేనని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, పలువురు కాంగ్రెస్ నేతలు నామినేషన్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### తుమ్మలపై హత్య యత్నాన్ని ఖండించిన

## తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పై జరిగిన హత్యయత్నాన్ని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ మరియు లెక్చరర్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పర్సా రమేష్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు పాలేరు నుండి వాజేడు వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నో నో జిల్లాను అభివృాఎద్ధి చేసిన తుమ్మలపై హత్యాయత్నానికి ప్రయత్నించడం సిగ్గుచేటు అన్నారు అరాచక శక్తులను సమాజం నుండి బహిష్కరించడానికి పోలీసు బృాఎందం కఠిన చర్యలు తీసుకోవాలని పర్సా రమేష్ విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## ముఖ్యమంత్రికి టిఆర్ఎస్ ఎమ్మెల్యే షాక్

**కాంగ్రెస్‌లో చేరికపై బిగ్ ట్విస్ట్!**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్: తెలంగాణలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ తమ వైపు తిప్పుకొనే ప్రయత్నం చేస్తోంది. ఖమ్మం జిల్లాకు చెందిన వెంకటరావు ఇప్పటికే కాంగ్రెస్ లో చేరారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తాజా సీఎం రేవంత్ తో సమావేశమయ్యారు. ఆయన కాంగ్రెస్ లో చేరుతారని ప్రచారం సాగింది. అయితే, చివరి నిమిషంలో ప్రకాశ్ గౌడ్ తాను కాంగ్రెస్ లో చేరటం లేదని ప్రకటించారు. ప్రకాశ్ గౌడ్ బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. రేవంత్ సీఎం అయిన తరువాత పలు సందర్భాల్లో కలిసారు.

తాజాగా ఆయన రేవంత్ తో భేటీతో ఇక కాంగ్రెస్ కండువా కప్పుకోవటం ఖాయమనే ప్రచారం సాగింది. ఈ సమయంలో ఆయన తన అనుచరులు, కేడర్ తో సమావేశమయ్యారు. బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్ లో చేరటం పైన పార్టీ కార్యకర్తలు, మద్దతు దారుల నుంచి ప్రకాశ్ గౌడ్ అభిప్రాయ సేకరణ చేసారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వెళ్తే ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని మెజార్టీ అభిప్రాయం వ్యక్తం అయినట్లు సమాచారం. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా నెలకొన్న రాజకీయ పరిస్థితుల పైన చర్చించారు. కార్యకర్తల నుంచి ప్రతిపాదన విరమించుకోవాలనే సూచన వచ్చింది. దీంతో, ప్రస్తుతానికి ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్ లో చేరాలనే ఆలోచనకు బ్రేక్ ఇచ్చారు. తాజాగా శుక్రవారం సీఎం రేవంత్ తో ప్రకాశ్ గౌడ్ భేటీ తరువాత ఇక కాంగ్రెస్ లో చేరటం లాంఛన ప్రాయమేననే వాదన వినిపించింది. కానీ, మద్దతు దారుల నుంచి అనుకూలత రాకపోవటంతో ప్రకాశ్ గౌడ్ తన నిర్ణయం మార్చుకున్నారు.

రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోకి వస్తుంది. ప్రకాశ్ గౌడ్ చేరిక ద్వారా పార్టీకి కలిసి వస్తుందని కాంగ్రెస్ నేతలు అంచనా వేసారు. తాజాగా, ప్రకాశ్ గౌడ్ నిర్ణయంతో కాంగ్రెస్ కు షాక్ గా మారింది. ఈ మొత్తం వ్యవహారం పైన ప్రకాశ్ గౌడ్ అధికారికంగా తన నిర్ణయం ప్రకటించాల్సి ఉంది.

# రంజిత్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తా

● శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ● బీజేపీ మత రాజకీయాలు.. కాంగ్రెస్ సంక్షేమ రాజకీయం ● చేవెళ్ళ కాంగ్రెస్ అభ్యర్థి జి. రంజిత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తాను చేవెళ్ళ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి.రంజిత్ రెడ్డి గెలువు కోసం కృాఎషి చేస్తానని తెలంగాణ శాసనసభ స్పీకర్,వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. తాను రంజిత్ రెడ్డి గెలువు కోసం ఈ ఎన్నికల్లో గట్టిగా పని చేస్తానని వెల్లడించారు. తమ క్యాడర్ కుడా శషబిషలు పక్కనబెట్టి పని చేస్తుందని తెలిపారు. కార్యకర్తల మనుషుల ఏమైనా చిన్న స్పర్థలు ఉంటే పక్కన బెట్టాలని సూచించారు. కాంగ్రెస్ హైకమాండ్, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు పాటించి రంజిత్ రెడ్డి గెలువు కోసం ప్రతి ఒక్కరూ కృాఎషి చేయాలన్నారు. శనివారం వికారాబాద్ కాంగ్రెస్ బూత్ కార్యకర్తల సమావేశం పట్టణంలో నర్సింగ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో చేవెళ్ళ పార్లమెంట్ ఇంఛార్జీ వేం నరేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు పట్టుకొమ్మలని, పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కీలకపాత్ర బూత్ స్థాయి కార్యకర్తలని చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైన్యంలో పని చేస్తున్నట్టు వ్యవహరించాలన్నారు. కార్యకర్తలు గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలో రేవంత రెడ్డి ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళల సంక్షేమ కోసం పెద్దపీత వేసిందన్నారు. రైతులకు రుణమాఫీ, మిగిలిన గ్యారెంటీలను అమలు చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ రెడ్డి,ఎంపీపీ,జడ్పిటిసి, కో ఆప్షన్ సభ్యులు ఉన్నారు.

**బీజేపీ మత రాజకీయాలు.. కాంగ్రెస్ సంక్షేమ రాజకీయం:**

దేశవ్యాప్తంగా బీజేపీ మత రాజకీయాలు చేస్తుందని, కాంగ్రెస్ మాత్రం సంక్షేమ రాజకీయం చేస్తున్నదని చేవెళ్ళ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్ రెడ్డి పేర్కొన్నారు.పేదల కడుపు నింపాలని కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుంటే, బీజేపీ విభజన రాజకీయాలు చేస్తూ కల్లోలంసృాఎష్టించాలని యత్నిస్తుందని విమర్శించారు. బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నాలుగేండ్లు ఇంట్ల పండుకొని ,ఇప్పుడొచ్చి తాను ఏదో చేస్తున్నాని చెబుతున్నా రని ఎద్దేవా చేశారు. తాను మాత్రం ఐదేండ్లు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉన్నానని స్పష్టం చేశారు . ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే అర్హులైన ప్రతి ఇంటి కి తాను ఆరు గ్యారంటీలు తీసుకువస్తానని చెప్పారు.

## పార్లమెంట్ అభ్యర్థుల గెలుపే ధ్యేయం

● కాంగ్రెస్ సేవాదళ్ పనిచేయాలి
● ఇన్చార్జిల నియామక పత్రాల అందజేత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్::గాంధీ భవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదల్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి సంగ్రామ్ తవడే హాజరు అయ్యారు.ఈ సందర్భంగా ప్రదేష్ కాంగ్రెస్ సేవల అధ్యక్షులు మద్దెల జితేందర్ ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పలు తీర్మానాలు చేయడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలోని 17 పార్లమెంటు నియోజవర్గాలకు ఎన్నికల ఇన్చార్జిలను నియమించి వారికి నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంగ్రామ్ తడివే, మిద్దెల జితేందర్ మాట్లాడుతూ పార్లమెంట్ అభ్యర్థులు గెలిపి ద్యేయంగా కాంగ్రెస్ సేవాదళ్ పనిచేయాలని అన్నారు.పార్లమెంట్ ఎన్నికలలో రాష్ట్ర కార్యవర్గం మరియు జిల్లా అధ్యక్షులు తో కలిసి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జిలు పనిచేయాల్సిందిగా సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ బూత్ లెవెల్ గా కార్యకర్తలు ప్రచారం చేయాలని కోరారు.

# మణిపూర్‌లో తగలబడ్డ ఈవిఎంలు

## కొన్ని చోట్ల హింసాత్మక పరిస్థితి

● పోలింగ్ బూత్‌లపై సాయుధుల దాడి
● ఓట్లు వేయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపణలు



ఇంఫాల్... లోక్ సభ ఎన్నికలకు ఏప్రిల్ 19న మొదటి విడత పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. ఫస్ట్ ఫేజ్లో 21 రాష్ట్రాలు, యూటీల్లోని 102 ఎంపీ సీట్లకు పోలింగ్ జరిగింది. అయితే మణిపూర్ లోని కొన్ని చోట్ల హింసాత్మక ఘటనలు జరిగాయి. చాలా చోట్ల కాల్పులు జరగ్గా..కొన్ని చోట్ల ఈవీఎంలను కాలబెట్టారు. మరికొన్ని చోట్ల పగలగొట్టారు. మణిపూర్ ఇంఫాల్ ఈస్ట్ జిల్లా మోయిరంగ్ కాంపూ సాజెబ్లోని పోలింగ్ బూత్ దగ్గర కొందరు దుండగులు జరిపిన కాల్పుల్లో ఓ వృాఎద్ధుడు గాయపడ్డాడు. మోయిరంగ్ సెగ్మెంట్లోని తామ్నాపోక్పీ పోలింగ్ బూత్ వద్ద కూడా కొందరు గాలిలోకి కాల్పులు జరువుతూ ఓటర్లను భయభ్రాంతులకు గురిచేశారు. ఖోంగ్మాన్ జోన్ 4 పోలింగ్ స్టేషన్లో ఓటర్లు, సాయుధ దుండగులకు మధ్య జరిగిన ఘర్షణలో ఈవీఎంలు కాలిపోయాయి. ధ్వంసం అయ్యాయి. మణిపూర్ బూత్ లలో ప్రజలను ఓట్లు వేయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపణలు వచ్చాయి.

సుంగులో ఓ వ్యక్తిని బీజేపీ నేతలు కొట్టి ఓటు వేయకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. క్షేత్రీగావ్ అసెంబ్లీ నియోజకవర్గంలోని బామోన్ కాంవు, కక్చింగ్లోని సెక్మైజిన్ ఖునావో మమాంగ్, ఇంఫాల్ ఈస్ట్లోని థోంగ్జు అసెంబ్లీ నియోజకవర్గం, ఇంఫాల్ వెస్ట్లోని ఇరోయిషెంబా మమాంగ్ లైకై , ఉరిపోక్ అసెంబ్లీ నియోజకవర్గం, థాంగ్మన్ జోన్ అసెంబ్లీ నియోజక వర్గంతో సహ ఇంఫాల్లోని పలు పోలింగ్ స్టేషన్లలో ఈవీఎంలను ధ్వంసం చేశారు. బిష్ణువులోని మొయిరాంగ్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని థమ్నాపోక్పి పోలింగ్ కేంద్రం దగ్గర



గుర్తు తెలియని వ్యక్తులు దాదావు 30 రౌండ్లు కాల్పులు జరిపారు. అయితే ఇంఫాల్ తూర్పు జిల్లాలోని పోలింగ్ స్టేషన్ సమీపంలో కాల్పుల ఘటనలో పాల్గొన్న ముగ్గురు వ్యక్తులను మణిపూర్ పోలీసులు అరెస్టు చేసినట్లు ఓ అధికారి తెలిపారు. అరెస్టయిన ముగ్గురు వ్యక్తులు ఇంఫాల్ తూర్పు జిల్లాలోని మోయిరంగకంపు సాజేబ్ వద్ద కాల్పుల ఘటనలో పాల్గొన్నారని తెలిపారు. కాల్పుల ఘటన తర్వాత ముగ్గురు అక్కడి నుంచి కారులో పారిపోయారని చెప్పారు. ఘటనా స్థలానికి 5 కిలోమీటర్ల దూరంలో అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి దగ్గరి నుంచి నుంచి ఒక పిస్టల్తో పాటు మందుగుండు సామాగ్రి, రూ.15 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నాం.. కేసు నమోదు చేసి దర్యాప్తు జరువుతున్నామని అధికారి తెలిపారు.

## తెలంగాణ ఇంటర్ ఫలితాల వెల్లడికి రంగం సిద్ధం


తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణలో ఇంటర్ పరీక్షా ఫలితాల విడుదల కోసం ఎదురు చూస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులకు గుడ్న్యూస్ ఇది. ఫలితాల ప్రకటనకు ముహూర్తం సిద్ధమైంది. మరి. ఇప్పటికే తెలంగాణలో ఇంటర్ పరీక్షా ఫలితాల కోసం విద్యార్థులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం రిజల్ట్స్ కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారు. మొత్తానికి వారి ఎదురు చూవులకు తెరదించుతూ ఫలితాలు ప్రకటించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు ఏర్పాట్లు కూడా పూర్తి చేస్తోంది. తెలంగాణలో ఫిబ్రవరి 28వ తేదీ నుంచి మార్చి 19 వరకు ఇంటర్ పబ్లిక్ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,521 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే దాదావు పది లక్షల మందికి పైగా విద్యార్థులు పరీక్షలను రాశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి ఎంతో పకడ్బందీగా పరీక్షలను అధికారులు నిర్వహించారు.మార్చి 10 నుంచి మూల్యాంకన ప్రక్రియను ప్రారంభించారు. మొత్తం 4 విడతల్లో ఈ ప్రక్రియను నిర్వహించిన అధికారులు.. ఏప్రిల్ 10వ తేదీన మూల్యాంకనం పూర్తి చేశారు. మార్కుల నమోదుతోపాటు ఎలాంటి టెక్నికల్ ఇబ్బందులూ రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం వల్ల ఎలక్షన్ కమిషన్ నుంచి అనుమతి తీసుకున్న తర్వాత అధికారులు ఫలితాలను వెల్లడించనున్నారు.అయితే.. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.. ఒకేసారి ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెంకండ్ ఇయర్ రిజల్ట్స్ ప్రకటించే అవకాశం ఉంది. అన్ని ముందస్తు కార్యక్రమాలు పూర్తి చేసుకొని.. ఈ నెల 22వ తేదీ సోమవారం రోజున పరీక్షా ఫలితాలు రిలీజ్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఏదైనా అనుకోని ఇబ్బందులు తలెత్తితే ఏప్రిల్ 23వ తేదీ అంటే మంగళవారం రోజున ఇంటర్ ఫలితాలు రిలీజ్ చేసే అవకాశం ఉందని సమాచారం.ఇంటర్ రిజల్ట్ అధికారికంగా ప్రకటించగానే వాటిని అధికారిక వెబ్ సైట్ లోకి వెళ్లి తెలుసుకునేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంటర్ ఫస్ట్, సెంకడ్ ఇయర్ రిజల్ట్ కోసం అధికారిక వెబ్ సైట్ ://... లోకి వెళ్లి తెలంగాణ ఇంటర్ రిజల్ట్ చెక్ చేసుకోవచ్చు అని పేర్కొన్నారు.




# పార్లమెంటు పిలుస్తోంది..

# రా.. కదలిరా..











## లోక్ సభ బరిలో 15 మంది మాజీ సిఎంలు


**ప్రస్తుతం దేశంలో లోక్‌సభ ఎన్నికల హడావుడి మొదలయింది. అత్యధిక సీట్లు గెలవాలని పార్టీలన్నీ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే గెలుపు గుర్రాలకే సీట్లు కేటాయిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కీలకమైన స్థానాల్లో గట్టి అభ్యర్థులను బరిలోకి దింపుతున్నాయి. ఇందులో భాగంగానే ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రులను జాతీయ పార్టీలు రంగంలోకి దించుతున్నాయి. ఈ క్రమంలోనే మొత్తం 15 మంది మాజీ సిఎంలు ఈసారి లోక్‌సభకు పోటీపడబోతున్నారు. వీరిలో 12 మంది ఎన్డీఏ కూటమి నుంచి ఉండగా, ఇండియా కూటమి నుంచి ముగ్గురు మాజీ ముఖ్యమంత్రులు ఉన్నారు. ఎన్డీఏ కూటమి నుంచి పోటీలో ఉన్న వారిలో ఉమ్మడి రాష్ట్రానికి చెందిన సిఎం కిరణ్ కుమార్ రెడ్డి కూడా ఉండటం గమనార్హం.**

### శివరాజ్ సింగ్ చౌహాన్



బీజేపీ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ 6,122 రోజులపాటు మధ్యప్రదేశ్ సీఎంగా పని చేసారు. విదిషా లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు.

### జగదాంబికా పాల్



ఒక్క రోజు ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పేరొందిన జగదాంబికా పాల్ ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలలో దుమారియా గంజ్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు.

### బిప్లవ్ దేవ్




త్రిపుర ముఖ్యమంత్రి గా బిప్లబ్ కుమార్ దేవ్ 1524 రోజుల పాటు పనిచేసారు. ప్రస్తుతం రాజ్యసభ సభ్యులుగా ఉన్న ఆయనని బిజేపి అధిష్టానం త్రిపుర వెస్ట్ నుంచి ఎంపి అభ్యర్థిగా బరిలో దింపింది.

### మనోహర్‌లాల్ ఖట్టర్.




హర్యానా మాజీ ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ 3,366 రోజుల పాటు పని చేసారు. ప్రస్తుతం ఆయన బిజేపి అభ్యర్థిగా కర్నాల్ లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీలో ఉన్నారు.

### బసవరాజ్ బొమ్మై



661 రోజుల పాటు కర్ణాటక ముఖ్యమంత్రిగా పనిచేసిన బసవరాజ్ బొమ్మై ఈసారి హవేరి స్థానం నుంచి బిజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

### కుమారస్వామి..



కర్ణాటక రాష్ట్రంలో ఒకసారి బిజెపి, మరోసారి కాంగ్రెస్ మద్దతుతో సిఎంగా పని చేసిన కుమార స్వామి ప్రస్తుతం కర్ణాటకలో బిజెపి, జెడిఎస్ పొత్తులో భాగంగా మండ్యా నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో నిలిచారు.

### రాజ్‌నాథ్ సింగ్



ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి గా 497 రోజుల పాటు పనిచేసిన రాజ్‌నాథ్ సింగ్, ప్రస్తుత ఎన్‌డిఏ సర్కారులో రక్షన మంత్రిగా ఉన్నారు. ప్రస్తుత 2024 లోక్‌సభ ఎన్నికల్లో లఖనోవ్ పార్లమెంటు స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

### జగదీష్ శెట్టర్



కర్ణాటక ముఖ్యమంత్రి గా306 రోజులు పనిచేసిన జగదీష్ శెట్టర్ ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలలో బెగళాని పార్లమెంటు స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా బరిలో దిగారు.

### త్రివేంద్ర సింగ్ రావత్



మాజీ సిఎం త్రివేంద్ర సింగ్ రావత్ 1454 రోజుల పాటు ఉత్తరాఖండ్ సిఎంగా పనిచేసారు. ప్రస్తుతం ఆయన హరిద్వార్ నుంచి ఎంపి అభ్యర్థిగా బిజెపి తరపున బరిలో ఉన్నారు.

### అర్జున్ ముండా



జార ండ్ గా 851 రోజుల పాటు పని చేసిన మాజీ సిఎం అర్జున్ ముండా ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలలో కుంటి పార్లమెంటు నియోజకవర్గం నుంచి ఎన్‌డిఏ అభ్యర్థిగా బరిలో ఉన్నారు.

### నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రిగా పని చేసిన నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి రాష్ట్ర విభజన కారణంగా కాంగ్రెస్‌పార్టీతోపాటు, సీఎం పదవి కూడా రాజీనామా చేసి జై సమైక్యాంధ్ర పేరుతో సొంత పార్టీ ఏర్పాటు చేసుకొని బయటికెళ్లిపోయారు. 2014 ఎన్నికల్లో ఆ పార్టీ ఘోర పరాజయం పాలు కావడం వల్ల ఆయన 2018లో తిరిగి సొంత గూడు కాంగ్రెస్‌కు తిరిగి వచ్చారు. అనంతరం 2023 ఏప్రిల్‌లో బీజేపీలో చేరారు. ప్రస్తుతం రాజంపేట నుంచి బిజెపి ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

### సర్బానంద సోనోవాల్



అస్సాం మాజీ సిఎం సర్బానంద సోనోవాల్ 1813 రోజుల పాటు పనిచేసారు. ప్రస్తుతం రాజ్యసభ సభ్యులుగా ఉన్న ఆయన దిబ్రూనాథ్ లోక్ సభ స్థానం నుంచి బరిలోకి దిగారు.

### దిగ్విజయ్ సింగ్



కాంగ్రెస్ పార్టీ తరపున మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి గా దాదాపు రెండు దశాబ్దాలు పైగా పనిచేసిన దిగ్విజయ్ సింగ్ ప్రస్తుతం రాజ్యసభ సభ్యులుగా ఉన్నారు. తాజాగా అధిష్టానం ఆదేశాల మేరకు రాజ్‌ఘడ్ లోక్ సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

### భూపేశ్ బఘేల్




, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి గా 1823 రోజుల పాటు పనిచేసిన భూపేశ్ బఘేల్ ఈసారి లోక్‌సభకు పోటీ పడుతున్నారు. రాజ్‌నంద్‌గౌస్ పార్లమెంటు స్థానం నుంచి ఆయన పోటీలో ఉన్నారు.

### నబంతుకి



అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు 1553 రోజుల పాటు పనిచేసిన నబంతుకి కూడా లోక్‌సభ ఎన్నికల్లో అరుణాచల్ వెస్ట్ నుంచి పోటీ చేస్తున్నారు



# రోహిత్‌పై వేటు వేయడానికి కారణమిదే - రాబిన్ ఉతప్ప

దాదావు నాలుగు నెలలు గడిచినప్పటికీ ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ మార్పు వివాదం కొనసాగుతూనే ఉంది. పదేళ్ల కాలంలో అయిదు టైటిళ్లు అందించిన రోహిత్ శర్మను సారథి బాధ్యతల నుంచి ఎలా తప్పిస్తారు? హార్దిక్ పాండ్యనే ఎందుకు కెప్టెన్గా ఎంపిక చేశారు? కండిషన్స్తోనే గుజరాత్ టైటాన్స్ నుంచి హార్దిక్ ముంబై గూటికి చేరాడా? ఇలా ఎన్నో ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం దొరకలేదు. క్రికెట్ విశ్లేషకులు, మాజీ ప్లేయర్లు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. తాజాగా టీమిండియా మాజీ బ్యాటర్ రాబిన్ ఉతప్ప ముంబై కెప్టెన్సీ మార్పు గురించి మాట్లాడాడు. ముంబై ఫ్రాంచైజీ తీసుకున్న నిర్ణయానికి కారణాలను తన కోణంలో వివరించాడు. 2013 సీజన్ మధ్యలో రికీ పాంటింగ్ నుంచి రోహిత్ శర్మ సారథి బాధ్యతలు అందుకోవడాన్ని గుర్తు చేస్తూ ముంబై ఫ్రాంచైజీ, హార్దిక్ పాండ్యకు సపోర్ట్ చేశాడు. "ముంబై ఇండియన్స్ స్వచ్ఛమైన ప్లేయర్ కావాలనే ఆలోచనతో హార్దిక్ పాండ్యను ఎంపిక చేసింది. గతంలో సీజన్ మధ్యలోనే రికీ పాంటింగ్ నుంచి రోహిత్ శర్మ జట్టు పగ్గాలు అందుకున్నాడు. అప్పుడు ఇదే ఫ్రాంచైజీ నిర్ణయం తీసుకుంది. రోహిత్కు సచిన్ టెండూల్కర్, రికీ పాంటింగ్, హర్భజన్ సింగ్ వంటి సీనియర్లు అందరూ మద్దతు ఇచ్చారు" "గత నాలుగేళ్ల గణాంకాల ప్రకారం రోహిత్ శర్మ బ్యాటింగ్ సామర్థ్యాన్ని, వైభవాన్ని నేను ప్రశ్నించను. కానీ ముంబై ఇండియన్స్ కోణంలో ఆలోచించండి. 2020లో టైటిల్ సాధించిన తర్వాత ముంబై మరో గొప్ప ప్రదర్శన చేయలేకపోయింది. రోహిత్ కూడా సగటున ఏడాదికి 300 పరుగులు మాత్రమే చేస్తున్నాడు. కాబట్టి బ్యాటర్గా, అలాగే సారథిగా రోహిత్ విజయవంతం కాలేకపోయాడు" ఇవన్నీ ఆలోచించి ఫ్రాంచైజీ కెప్టెన్సీ మార్పుపై నిర్ణయం తీసుకుని ఉండొచ్చు. అలాగే గత సీజన్ ముగిసినప్పుడే దీని గురించి ఫిక్స్ అయ్యి ఉంటారు. ఇది సరైన నిర్ణయమే అని ఫ్రాంచైజీకి అనిపిస్తుంటుంది.

# సన్ రైజర్స్ మరో రికార్డ్



- వరుసగా మూడు మ్యాచ్ లలోనూ 250 ప్లస్ స్కోరు
- ఐపీఎల్‌లో రికార్డుల మోత మోగిస్తున్న సన్ రైజర్స్
- నేడు ఢిల్లీ క్యాపిటల్స్‌పై 20 ఓవర్లలో 7 వికెట్లకు 266 రన్స్ చేసిన సన్ రైజర్స్
- ఢిల్లీ బౌలింగ్‌ను చీల్చిచెండాడిన సన్ రైజర్స్ బ్యాటర్లు

ఐపీఎల్ తాజా సీజన్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ రికార్డుల పరంపర కొనసాగుతోంది. ఇటీవలే ఐపీఎల్‌లో అత్యధిక స్కోరు రికార్డును రెండుసార్లు బద్దలు కొట్టిన సన్ రైజర్స్... ఇవాళ మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. నేడు ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుపై మొదట బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 266 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. తద్వారా వరుసగా మూడు మ్యాచ్‌ల్లో 250 పైచిలుకు స్కోరు చేసిన తొలి జట్టుగా రికార్డు పుటల్లోకెక్కింది. అంతేకాదు, టీ20 ఫ్రాంచైజీ క్రికెట్లో అత్యధిక పర్యాయాలు 250 ప్లస్ స్కోరు నమోదు చేసిన జట్ల జాబితాలో ఇంగ్లండ్ కౌంటీ జట్టు సర్రే (3)తో పాటు సన్ రైజర్స్ (3) కూడా అగ్రస్థానంలో ఉంది. ముంబయి ఇండియన్స్ పై 277, ఆర్సీబీపై 287 పరుగులు చేసిన సన్ రైజర్స్ ఇవాళ ఢిల్లీ క్యాపిటల్స్ పైనా స్కోరును 250 దాటించింది. ఇక ఇవాళ సన్ రైజర్స్ బ్యాటింగ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఓ దశలో ఓపెనర్ల ఊపు చూస్తే స్కోరు 350 చేరడం ఖాయమనించింది. మిడిల్ ఓవర్లలో కొంచెం దూకుడు తగ్గడంతో 300కి లోపే స్కోరు చేసింది. సన్ రైజర్స్ ఇన్నింగ్స్ చూస్తే... ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ తొలి వికెట్ కు 6.2 ఓవర్లలో 131 పరుగులు జోడించి, ఐపీఎల్ చరిత్రలోనే ఇంత భీకరమైన దాడి చూడలేదన్నట్టుగా బ్యాట్లు ఝళిపించారు. హెడ్ 89, అభిషేక్ శర్మ 46 పరుగులు చేశారు. మిడిల్ ఓవర్లలో తెలుగుతేజం నితీశ్ రెడ్డి 37 పరుగులతో రాణించగా, చివర్లో షాబాజ్ అహ్మద్ ఐపీఎల్ లో తన తొలి అర్ధసెంచరీ నమోదు చేయడం హైలైట్ గా నిలిచింది. షాబాజ్ 29 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సులతో 59 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఢిల్లీ బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 4, ముఖేశ్ కుమార్ 1, అక్షర్ పటేల్ 1 వికెట్ తీశారు.



# ఉప్పల్ మ్యాచ్‌కు భారీ అడ్డంకి!



ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా ఉప్పల్ వేదికగా సన్రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) మధ్య జరగాల్సిన మ్యాచ్కు భారీ అడ్డంకి ఏర్పడింది. ఈ మ్యాచ్ టికెట్ల విషయంలో అవతవకలు జరిగాయంటూ ఉప్పల్ స్టేడియం బయట పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. 30 నిమిషాల్లోనే 36 వేల టికెట్లు అమ్మడవ్వడంపై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టికెట్ల అమ్మకాల విషయాల్లో పెద్ద ఎత్తున గోల్మాల్ జరిగిందని, టికెట్లన్నింటిని బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, సన్రైజర్స్ హైదరాబాద్ మేనేజ్మెంట్ తీరును తప్పుబడుతూ ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, స్థానికులు ఉప్పల్ స్టేడియం ముంగిట శనివారం పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఉప్పల్ వేదికగా గురువారం(ఏప్రిల్) జరగాల్సిన సన్రైజర్స్ వర్సెస్ ఆర్సీబీ మ్యాచ్ను అడ్డుకుంటామని ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ హెచ్చరించింది. టికెట్ల అమ్మకాల్లో పారదర్శకత పాటించాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేసింది. దాంతో స్టేడియం చుట్టూ పోలీసులు భద్రతను పెంచారు.

అధికార పార్టీ ఎమ్మెల్యేలు సైతం హెచ్సీఏ, సన్రైజర్స్ హైదరాబాద్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంప్లిమెంటరీ పాస్లను కూడా అమ్ముకుంటున్నారని మండిపడుతున్నారు. చెన్నై సూపర్ కింగ్స్, హైదరాబాద్ మ్యాచ్ సందర్భంగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ హెచ్సీఏ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. టికెట్లను బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటున్నారని ఆరోపించిన ఆయన.. సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేస్తానని కూడా వెల్లడించారు.

మరోవైపు హైదరాబాద్ వేదికగా జరిగే మ్యాచ్ టికెట్ల కోసం ఫుల్డిమాండ్ ఏర్పడిందని, సాధారణ అభిమానుల నుంచి సెలెబ్రిటీలు, రాజకీయ, సినీ, వ్యాపార ప్రముఖులు సైతం టికెట్ల కోసం ఒత్తిడి చేస్తున్నారని, 36 వేల టికెట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని హెచ్సీఏ వర్గాలు పేర్కొన్నాయి. టికెట్లు రాని వారు తమపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని హెచ్సీఏ అధికారులు తెలిపారు.



# అందుకే ఉనాద్‌కత్‌ను పక్కనపెట్టాం

ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా సన్రైజర్స్ హైదరాబాద్తో జరుగుతున్న మ్యాచ్లో ఢిల్లీ క్యాపిటల్స్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషభ్ పంత్ తెలిపాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేయాలనుకుంటున్నాం. వికెట్ బాగుంది. మా జట్టు ప్రధాన బలమే బ్యాటింగ్. అందుకే ఛేజింగ్ చేయాలనుకుంటున్నాం. మా జట్టులో బ్యాటర్స్ కూడా ఎక్కువగా ఉన్నారు. సెకండ్ ఇన్నింగ్స్లో డ్యూ కూడా రావచ్చు. సన్రైజర్స్ హైదారబాద్ అసాధారణ క్రికెట్ ఆడుతోంది. వారిని లైట్ తీసుకునేందుకు లేదు. మైదానంతో వచ్చేది ఏం లేదు.

ఎవరు మంచి క్రికెట్ ఆడితే వారినే విజయం వరిస్తుంది. మేం జట్టుగా.. వ్యక్తిగతంగా ప్రతీ విషయంలో మెరుగవ్వాలనుకుంటున్నాం. లలిత్ యాదవ్, అన్రిచ్ నోర్జ్ జట్టులోకి వచ్చారు. వెన్ను నొప్పితో ఇషాంత్ శర్మ ఈ మ్యాచ్కు దూరమయ్యాడు.'అని రిషభ్ పంత్ తెలిపాడు. టాస్ గెలిస్తే తాము కూడా బౌలింగ్ చేయాలనుకున్నామని సన్రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తెలిపాడు. 'మేం కూడా ముందుగా బౌలింగ్ చేయాలనుకున్నాం. వికెట్ బాగుంది. మా ఆటగాళ్ల బ్యాటింగ్ చేసే విధానంతో ప్రత్యర్థి జట్లు కఠినమైన ప్రణాళికలతో వస్తాయి. బ్యాటింగ్ విభాగంలో ఎలాంటి మార్పులు లేవు. పిచ్ కండిషన్స్ బట్టి బౌలింగ్ యూనిట్పై తుది నిర్ణయం తీసుకుంటాం.'అని ప్యాట్ కమిన్స్ చెప్పుకొచ్చాడు. పిచ్ కండిషన్స్ నేపథ్యంలో ఉనాద్కత్ను తుది జట్టులో నుంచి తప్పించామని కమిన్స్ తెలిపాడు.

**తుది జట్లు:**

సన్రైజర్స్ హైదరాబాద్: ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఎయిడెన్ మార్క్రమ్, హెన్రిచ్ క్లాసెన్, అబ్దుల్ సమద్, నితీష్ కుమార్ రెడ్డి, షెహ్బాజ్ అహ్మద్, ప్యాట్ కమిన్స్, భువనేశ్వర్ కుమార్, టీ నటరాజన్, మయాంక్ మార్కండే

ఢిల్లీ క్యాపిటల్స్: పృథ్వీ షా, డేవిడ్ వార్నర్, జేక్ ఫ్రెసర్-మెక్గర్క్/షై హోప్, అభిషేక్ పోరెల్, రిషభ్ పంత్(కెప్టెన్), ట్రిస్టన్ స్టబ్స్, అక్షర్ పటేల్, సుమిత్ కుమార్, కుల్దీప్ యాదవ్, ఇషాంత్ శర్మ, ముకేష్ కుమార్, ఖలీల్ అహ్మద్.



## ముంబై ఇండియన్స్‌కు బిగ్ షాక్


- టిమ్ డేవిడ్, బ్యాటింగ్ కోచ్ కీరన్ పొల్లార్డ్సలపై భారీ జరిమానా పడింది

ఐపీఎల్ 2024 సీజన్లో వరుస పరాజయాలతో ముంబై ఇండియన్స్ కుదేల్ అవుతోంది. తన స్థాయికి తగ్గ ఆటతీరును ప్రదర్శించట్లేదీ మోస్ట్ సక్సెస్ఫుల్ టీమ్. గెలిచి తీరాల్సిన మ్యాచ్లల్లో చతికిలపడుతూ వస్తోంది. ప్లేఆఫ్లో చేరాలంటే చెమటోడ్చక తప్పని పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఇప్పటివరకు ఆడిన ఏడు మ్యాచ్లల్లో ఓడినవే ఎక్కువ. నాలుగింట్లో ఓటమి పాలైంది. ప్రస్తుతం ఆ జట్టు ఖాతాలో ఉన్నవి ఆరు పాయింట్లే. పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో నిలిచింది. ఒక మ్యాచ్ గెలిస్తే మరో దాంట్లో పరాభవాన్ని మూటగట్టుకుంటోంది. నిలకడగా విజయాలను సాధించడంలో విఫలమౌతోంది. ఈ నెల 22వ తేదీన తన తదుపరి మ్యాచ్ను ఆడాల్సి ఉంది ముంబై ఇండియన్స్కు. రాజస్థాన్ రాయల్స్తో తలపడాల్సి ఉంది. సాయంత్రం 7:30 గంటలకు రాజస్థాన్లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో షెడ్యూల్ అయిన మ్యాచ్ ఇది. ఇందులో గెలిస్తే- ప్లేఆఫ్స్ దిశగా మరో అడుగు ముందుకేసినట్టవుతుంది. ఈ పరిస్థితుల్లో బిగ్ షాక్ తగిలిందా జట్టుకు. బ్యాటర్ టిమ్ డేవిడ్, బ్యాటింగ్ కోచ్ కీరన్ పొల్లార్డ్పై భారీ జరిమానా పడింది. వారి మ్యాచ్ ఫీజులో నుంచి 20 శాతం మేర కోత పడింది. ఇది లెవెల్ 1 అఫెన్స్. ఐపీఎల్ నిబంధనల్లోని ఆర్టికల్ 2.20 ప్రకారం వారు ఈ అఫెన్స్కు పాల్పడ్డారు. పంజాబ్ కింగ్స్తో జరిగిన మ్యాచ్ సందర్భంగా వారిద్దరి వ్యవహరించిన తీరు జరిమానా విధించడానికి కారణమైంది. టిమ్ డేవిడ్, కీరన్ పొల్లార్డ్ ఎలాంటి అఫెన్స్కు పాల్పడ్డారనేది తెలియరావట్లేదు. ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ విడుదల చేసిన ప్రకటనలోనూ ఈ అంశాన్ని పొందుపరచలేదు. ఆర్టికల్ 2.20 నిబంధనను ఉల్లంఘించడం వల్ల వారిద్దరి మ్యాచ్ ఫీజులో 20 శాతం మేర కోత పెట్టినట్లు ఇందులో స్పష్టం చేశారు. ఆర్టికల్ 2.20 నిబంధన ప్రకారం- ఉద్దేశపూరకంగా, నిర్లక్ష్యంగా, లెక్కలేనితనంగా వ్యవహరించినా అది శిక్షార్హమే అవుతుంది. దాని తీవ్రత ఆధారంగా లెవెల్ 1 నుంచి లెవెల్ 4 అఫెన్సా నిర్ధారిస్తారు. దీనికి అనుగుణంగా జరిమానా విధిస్తారు. ప్రస్తుతం టిమ్ డేవిడ్, కీరన్ పొల్లార్డ్ లెవెల్ 1 అఫెన్స్కు పాల్పడినట్లు మ్యాచ్ రిఫరీ సంజయ్ వర్మ తెలిపారు.



# ధోనీపై గంభీర్ అక్కసు..

## మండిపడుతున్న చెన్నై ఫ్యాన్స్



టీమిండియా దిగ్గజం, చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీపై మరోసారి కోల్కతా నైట్రైడర్స్ మెంటార్ గౌతమ్ గంభీర్ తన అక్కసును వెళ్లగక్కాడు. అవకాశం వచ్చినప్పుడల్లా ధోనీని విమర్శించే గంభీర్.. తన అలవాటును కొనసాగించాడు. 'ఫలితాల కంటే ప్రక్రియ ముఖ్యం'అని చెప్పే ధోనీ మాటలను గంభీర్ తప్పుబట్టాడు. తనకు ప్రక్రియ కంటే ఫలితాలే ముఖ్యమని తెలిపాడు. కోల్కతా నైట్రైడర్స్ అభిమానులు జట్టు విజయం కోసమే ఎదురు చూస్తారని చెప్పాడు. ఐపీఎల్ 2024 సీజన్లో కేకేఆర్కు మెంటార్గా వ్యవహరిస్తున్నగౌతమ్ గంభీర్ జట్టును అద్భుతంగా నడిపిస్తున్నాడు. సునీల్ నరైన్ను మరోసారి ఓపెనర్గా ఆడిస్తూ సంచలన ఫలితాలు సాధిస్తున్నాడు.

**ఫలితాలే ముఖ్యం..**

ఈ సీజన్లో కేకేఆర్ 6 మ్యాచ్లో 4 విజయాలు సాధించి రెండు మ్యాచ్లోనే ఓటమిపాలైంది. ఓ పాడ్కాస్ట్ ఇంటర్వ్యూలో తమ టీమ్ ప్రదర్శనపై స్పందించిన గంభీర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'నేను బహిరంగంగానే చెబుతున్నా. నాకు ఫలితమే ముఖ్యం. అందరూ చెప్పినట్లు నాకు ప్రక్రియ ఏ మాత్రం ముఖ్యం కాదు. 'సరైన విధానం ఉంటే ఫలితాలు కూడా వాటంతట అవే వస్తాయి'అని చెబుతుంటారు. కానీ ఈ మాటలను నేను ఏ మాత్రం పట్టించుకోను. నాకు ఫలితాలే ముఖ్యం. ఎందుకంటే కేకేఆర్ విజయం కోసమే అభిమానులు వస్తారు. నిజాయితీగా చెబుతున్నా.. కేకేఆర్ అభిమానులు చాలా లాయల్గా ఉంటారు.

**ఆరంభం సరిగ్గా లేకున్నా..**

అత్యంత నమ్మకమైన అభిమానులు కేకేఆర్కు మాత్రమే సొంతం. ఎందుకంటే తొలి మూడు సీజన్లలో కేకేఆర్ దారుణంగా విఫలమైంది. అయినా ఈ జట్టును అభిమానులు అభిమానించారు. తమ ప్రేమను, ఆట పట్ల ఉన్న అంకితభావాన్ని చాటారు.'అని గంభీర్ చెప్పుకొచ్చాడు. ధోనీ ప్రస్తావన తీసుకురాకున్నా.. అతని సిద్ధాంతాన్ని గంభీర్ తప్పుబట్టాడు. ఇక ధోనీ ఫలితాల కంటే ప్రక్రియనే నమ్ముతాడు. ప్రక్రియ సరిగ్గా ఉంటే ఫలితాలు వాటంతటే అవే వస్తాయని తరుచూ చెబుతుంటాడు.

ఈ ఆలోచన తీరుతోనే అతను సక్సెస్ఫుల్ కెప్టెన్గా నిలిచాడు. భారత్కు రెండు ప్రపంచకప్లు, ఛాంపియన్స్ ట్రోఫీతో పాటు ఐపీఎల్లో సీఎస్కే ఐదు టైటిళ్లు అందించాడు.

**ఆర్సీబీ అభిమానుల కంటేనా..?**

ఇటీవల ధోనీని పొగడటం మొదలుపెట్టిన గంభీర్.. కేకేఆర్తో మ్యాచ్ సందర్భంగా అతన్ని ఆలింగనం చేసుకొని అభిమానులను ఆకట్టుకున్నాడు. ఇంతలోనే ఏమైందో ఏమో కానీ ధోనీ విధానాలను తప్పుబడుతూ తన నోటికి పనిచెప్పాడు. గంభీర్ తాజా వ్యాఖ్యలపై చెన్నై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేకేఆర్ అభిమానుల కంటే.. ఒక్క టైటిల్ గెలవని ఆర్సీబీ ఫ్యాన్స్.. రెండేళ్ల పాటు నిషేధం విధించినా ఏ మాత్రం ప్రేమను తగ్గించుకోని సీఎస్కే ఫ్యాన్స్ అత్యంత నమ్మకస్తులని కామెంట్ చేస్తున్నారు.



# రింకూకు షాక్ ఇచ్చిన బీసీసీఐ

రానున్న టీ20 వరల్డ్ కప్లో పాల్గొనే భారత జట్టు ప్రకటనకు సమయం ఆసన్నమైంది. మరో వారం రోజుల్లో ఈ మెగా టోర్నీకి టీమిండియాను బీసీసీఐ ప్రకటించనుంది. రోహిత్ శర్మ సారథ్యంలో 15 మందితో కూడిన జట్టును వెల్లడించడానికి సిద్ధమైంది. ఏప్రిల్ 27 లేదా 28వ తేదీన అధికారికంగా బీసీసీఐ ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. అయితే 15 మందిలో పది మంది ఆటగాళ్ల పేర్లు దాదావు ఖరారైనట్లు తెలుస్తోంది. రోడ్డు ప్రమాదం నుంచి కోలుకుని తిరిగి వచ్చిన రిషభ్ పంత్, సర్జరీల అనంతరం తిరిగి ఫిట్నెస్ పొందిన హార్దిక్ పాండ్య, సూర్యకుమార్ యాదవ్ భారత జట్టులో స్థానం దక్కించుకున్నారని సమాచారం. బుమ్రాతో పాటు పేస్ బాధ్యతలను సిరాజ్, అర్షదీప్ అందుకోనున్నట్లు తెలుస్తోంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, బుమ్రా, అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్ ప్రపంచకప్ జట్టులో ఎంపికయ్యారు. మిగిలిన అయిదు స్థానాల ఎంపిక కోసం సెలక్టర్లు చర్యలు మొదలుపెట్టారు.

ఐపీఎల్ ప్రదర్శన ఆధారంగా సెలక్ట్ చేయాలనే యోచనలో ఉన్నారు. అయితే పేర్కొన్న పది మందిలో శివమ్ దూబె, రింకూ సింగ్ మిస్ అవ్వడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. రోహిత్ శర్మతో పాటు ఇన్నింగ్స్ ప్రారంభించే ఓపెనర్లు యశస్వీ జైస్వాల్, శుభ్మన్ గిల్ పేర్లు కూడా ఖరారు చేయలేదు. మిగిలిన అయిదు స్థానాల్లో నలుగురు బ్యాటర్లను ఎట్టిపరిస్థితుల్లో ఎంపిక చేయరు. బ్యాకప్గా కనీసం ఓ వికెట్ కీపర్, ఇద్దరు బ్యాటర్లు, ఇద్దరు బౌలర్లు ఉండేలా జట్టును ఎంచుకుంటారు. ఈ క్రమంలో దూబె/రింకూలలో , అలాగే జైస్వాల్/గిల్లలో ఒకరికి మాత్రమే అవకాశం వచ్చే పరిస్థితి ఏర్పడింది. దీంతో ఫామ్లో ఉన్న శివమ్ దూబె కోసం రింకూ సింగ్పై వేటు వేసే పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అంతేగాక హార్దిక్ పాండ్య రాకతో తుది జట్టు కూర్పు కూడా రింకూకు ఎదురుదెబ్బగా మారింది. సూర్యకుమార్, పంత్ కన్ఫార్మ్ కావడంతో తుదిజట్టులో మిగిలిన రెండు స్థానాల బ్యాటర్ల కోసం దూబె, హార్దిక్ నుంచి రింకూకు తీవ్ర పోటీ ఎదురవుతోంది.

కాగా, జూన్ 2వ తేదీ నుంచి టీ20 ప్రపంచకప్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ మెగాటోర్నీకి అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. గ్రూప్ స్టేజ్ మ్యాచ్లన్నీ యూఎస్ఏలో, ఆ తర్వాత దశ పోరులన్నీ కరేబియన్లో దీవుల్లో జరగనున్నాయి. జూన్ 5న ఐర్లాండ్ పోరుతో టీమిండియా మ్యాచ్లు ప్రారంభం కానున్నాయి. జూన్ 9న భారత్-పాకిస్థాన్ మ్యాచ్ జరగనుంది.

# మెగాస్టార్ చేతుల మీదుగా భజే వాయు వేగం టీజర్



ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ మీద హీరో కార్తికేయ గుమ్మకొండ నటిస్తున్న సినిమా భజే వాయు వేగం. ఈ చిత్రంలో ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ ఓ ముఖ్య పాత్రను పోషిస్తున్నాడు. ఈ సినిమాకు ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

ఇవాళ భజే వాయు వేగం సినిమా టీజర్ ను మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా రిలీజ్ చేయబోతున్నారు. మధ్యాహ్నం 2.25 నిమిషాలకు మెగాస్టార్ ఈ టీజర్ రిలీజ్ చేస్తారు. భజే వాయు వేగం సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతోంది. థియేట్రికల్ రిలీజ్ డేట్ ను త్వరలో అనౌన్స్ చేయబోతున్నారు.



# సీతా కళ్యాణ వైభోగమే టీజర్‌ను రిలీజ్ చేసిన

## -కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

సుమన్ తేజ్, గరీమ చౌహన్ హీరో హీరోయిన్లుగా డ్రీమ్ గేట్ ప్రొడక్షన్స్ పతాకంపై సతీష్ పరమవేద దర్శకత్వంలో రాచాల యుగంధర్ నిర్మించిన చిత్రం సీతా కళ్యాణ వైభోగమే. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 26న భారీ ఎత్తున విడుదల చేయనున్నారు. ఈ మేరకు చిత్రయూనిట్ ప్రమోషనల్ కార్యక్రమాలు పెంచేసింది. తాజాగా ఈ మూవీ టీజర్ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి చేతుల మీదుగా విడుదల చేయించారు. నల్ల నల్ల నీళ్లలోనా తెల్లని చేప అంటూ బ్యాక్ గ్రౌండ్లో పాట.. హీరో హీరోయిన్ల పరిచయం, గ్రామీణ వాతావరణం, ఊరు అందాలను ఓపెన్ చేస్తూ టీజర్ను ప్రారంభించారు. ఆ వెంటనే గోవాకు లొకేషన్ మార్చేశారు. అటుపై యాక్షన్ సీక్వెన్స్లు, గగన్ విహారి విలనిజాన్ని చూపించారు. నా పెళ్లాం లేచిపోయింది.. సీత నాది అంటూ విలన్ చెప్పిన డైలాగ్స్, చేజింగ్, యాక్షన్ సీక్వెన్స్ బాగున్నాయి. సీతమ్మ లేని గుడి రాముడి గుడే కాదు.. గుడిని మూసేయండి అని చెప్పే డైలాగ్.. ఆ తరువాత చూపించిన యాక్షన్ సీక్వెన్స్, హీరో వీరోచిత పోరాటాలు అదిరిపోయాయి. సీత ఎప్పటికీ రాముడిదే అంటూ టీజర్ చివర్లో హీరో చెప్పిన డైలాగ్ ఆకట్టుకునేలా ఉంది. ఇక ఈ టీజర్ను రిలీజ్ చేసిన అనంతరం మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. టీజర్ చాలా బాగుంది. సినిమా టీంకు ఆల్ ది బెస్ట్. ఈ చిత్రం పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకున్నారు.

# శబరి తర్వాత వరలక్ష్మీతో మరో సినిమా

**– నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల**



వెర్సటైల్ ఆర్టిస్ట్ వరలక్ష్మీ శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'శబరి'. మహర్షి కూండ్ల సమర్పణలో మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించారు. అనిల్ కాట్జ్ దర్శకుడు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో మే 3న సినిమా విడుదల అవుతోంది. ఈ సందర్భంగా నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల మీడియాతో ముచ్చటించారు. ఆ ఇంటర్వ్యూ విశేషాలు... మాది గుంటూరు. ఉద్యోగం కోసం అమెరికా వెళ్లాను. కొన్నేళ్లు అక్కడ పని చేశా. నాకు కన్సల్టెన్సీలు, వ్యాపారాలు ఉన్నాయి. వృత్తిరీత్యా, ఉద్యోగ రీత్యా నేను ఎక్కడ ఉన్నప్పటికీ... చిన్నతనం నుంచి సినిమా అంటే ఆసక్తి. అందుకని, ఇండస్ట్రీలోకి వచ్చాను. ఈ సినిమా చేయడానికి ప్రధాన కారణం వరలక్ష్మీ శరత్ కుమార్ గారు. నేను తొలి సినిమా ఏది చేయాలని ఆలోచిస్తున్న సమయంలో మా దర్శకుడు నాకు ఈ కథ చెప్పారు. బాగా నచ్చింది. వెంటనే ఓకే చేశా. అప్పటికే ఈ కథ వరలక్ష్మీ శరత్ కుమార్ గారు విన్నారు. మొదటి సినిమాకు ఏ నిర్మాత అయినా సేఫ్ సైడ్ చూసుకుంటారు కదా! వరలక్ష్మి ముందు నుంచి మంచి క్యారెక్టర్లు సెలెక్ట్ చేసుకుం టున్నారు. ఆవిడ ఓకే చేశారంటే 50 పర్సెంట్ నేను సేఫ్ అని 'శబరి'కి ఓకే చెప్పా. వండర్‌ఫుల్ జర్నీ. వరలక్ష్మీగారు మంచి ఆర్టిస్ట్. నిర్మాతలకు ఆవిడ చేసే మేలు చాలా మందికి తెలియదు. దీనికి ఖర్చు చేయమని ఆవిడ ఎప్పుడూ అడగలేదు. బడ్జెట్ పెంచే వ్యవహారాలు ఎప్పుడూ చేయలేదు. ఎందుకు ఇంత ఖర్చు చేస్తున్నారని, వద్దని చెప్పేవారు. ఆవిడతో ఎంత మంచి రిలేషన్షిప్ ఉందంటే... 'మీకు మరో సినిమా చేస్తాను. మనం చేద్దాం' అని నాతో చెప్పారు. సినిమాలో మదర్ అండ్ డాటర్ ఎమోషన్, సెంటిమెంట్. అది ప్రతి ఇంట్లో, ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే పాయింట్. ఎంత బాగా చెప్పగలిగితే అంత బాగా జనాల్లోకి వెళుతుంది. ఒక బిడ్డ కోసం తల్లి పడే తపనను తీసుకుని సైకలాజికల్ థ్రిల్లర్ గా ప్లాన్ చేశాం. ఎమోషన్స్ డిఫరెంట్ వేలో చెప్పాం. కొన్ని సినిమాల్లో మదర్ అండ్ డాటర్ ఎమోషన్స్ చూసి ఉంటారు. ఇందులో మేం డిఫరెంట్‌గా చెప్పాం. ప్రతి కొత్త నిర్మాతకు కొన్ని ఒడిదుడుకులు ఉంటాయి. చిన్న చిన్న ఇబ్బందులు ఉన్నా మంచిగా చేశాం. అందరిలా నాకు సినిమా అంటే ఇష్టమే తప్ప నాకు ఇండస్ట్రీలో తెలిసిన వాళ్లుగానీ, బంధువులుగానీ లేరు. ఒంటరిగా నిలబడ్డా. సినిమా చేశా. కంప్లైంట్స్ లేవు గానీ చిన్న చిన్న ఇబ్బందులు పడ్డా. నిర్మాతగా మనం ఇక్కడ నిలబడాలంటే కష్టపడి పని చేయాలి. అలాగే కష్టపడ్డా. చిన్నప్పటి నుంచి 18 గంటలు పని చేయడం అలవాటు.

# తెలుగు టీవీ వెబ్ సిరీస్ అండ్ డిజిటల్ డ్రైవర్స్ నూతన కార్యవర్గం



తెలుగు మోషన్ పిక్చర్స్ టీవీ వెబ్ సిరీస్ అండ్ డిజిటల్ డ్రైవర్స్ యూనియన్ ఎన్నికలు ఇటీవల హైదరాబాద్లో జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా బి.సీతారామ్, ప్రధాన కార్యదర్శిగా మొగల్ మైభు బ్ బేగ్ (అలియాస్ కదిరి బాష), కోశాధికారిగా కె.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా మల్లికార్జున్రెడ్డి, ఉప ప్రధాన కార్యదర్శిగా బి.లక్ష్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం.డి. జమాలుద్దీన్ విజయం సాధించారు. ప్రముఖ దర్శకనిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, స్టార్ డెరెక్టర్. బోయపాటి శ్రీనివాస్, ఫెడరేషన్ అధ్యక్షులు వల్లభనేని అనిల్కుమార్, ప్రధాన కార్యదర్శి పి.ఎస్.ఎన్.దొర, కోశాధికారి సురేష్ సమక్షంలో తెలుగు మోషన్ పిక్చర్స్ టీవీ వెబ్ సిరీస్ అండ్ డిజిటల్ డ్రైవర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది.

# రత్నం కచ్చితంగా పైసా వసూల్ సినిమా అవుతుంది



విశాల్, ప్రియా భవానీ శంకర్ హీరో హీరోయిన్లుగా జీ స్టూడియోస్, స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ సంయుక్తంగా రత్నం చిత్రాన్ని నిర్మించారు. కార్తికేయన్ సంతానం నిర్మాతగా వ్యవహరించారు. యాక్షన్ డైరెక్టర్ హరి ఈ మూవీకి దర్శకత్వం వహించారు. ఈ మూవీని శ్రీ సిరి సాయి సినిమాస్ బ్యానర్ మీద తెలుగులో సీహెచ్ సతీష్ కుమార్, కే రాజ్ కుమార్ సంయుక్తంగా రిలీజ్ చేస్తున్నారు. ఏప్రిల్ 26న రాబోతోన్న ఈ మూవీ ప్రమోషన్స్లో విశాల్ పాల్గొన్నారు. ఈ మేరకు శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో.. విశాల్ మాట్లాడుతూ.. 19 ఏళ్ల నా కెరీర్లో మీడియా, ఫ్యాన్స్, అభిమానులు, ప్రేక్షక దేవుళ్లందరూ నాకు ఎంతో సపోర్ట్గా నిలిచారు. నరసింహారెడ్డి కాలేజ్కు సారీ. అక్కడ ఈవెంట్ పెట్టలేకపోయాం. సక్సెస్ మీట్ను అక్కడే నిర్వహిస్తాం. మా డాక్టర్ ఏది చేయొద్దంటే అదే చేస్తుంటాను. వాడు వీడు టైంలో మెల్లకన్ను పెట్టి నటించొద్దని అన్నారు.. కానీ నేను వినలేదు. నా శరీరంలో ఇప్పుడు వంద కుట్లున్నాయి. మా డాక్టర్ అలా చెప్పి చెప్పి విసిగిపోయారు.. నేను ఆయన మాట వినకుండా ఫీట్స్ చేస్తూనే ఉన్నాను. నన్ను నమ్మి డబ్బులు పెట్టేందుకు వచ్చిన నిర్మాత బాగుండాలని ప్రయత్నిస్తున్నాను. హరి గారితో భరణి, పూజ చేశాను. అవి పెద్ద హిట్లు అయ్యాయి. విశాల్ సినిమా ఫ్యామిలీ ఎంటర్టైనర్గా రాబోతోంది. సతీష్ గారు ఈ సినిమాను తీసుకున్నందుకు థాంక్స్. అందరికీ ఈ చిత్రంతో లాభాలు రావాలి. ఏప్రిల్ 26న మా మూవీ రాబోతోంది. నేను చివరి నిమిషం వరకు సినిమాను ప్రమోట్ చేస్తాను. అది నా బాధ్యత. మీడియా వల్ల ఈ చిత్రం ఇంత వరకు వచ్చింది. దేవీ శ్రీ ప్రసాద్ మంచి సంగీతం, ఆర్ఆర్ ఇచ్చారు. డైలాగ్ రైటర్ రాజేష్ వల్ల ఇది స్ట్రెయిట్ తెలుగు సినిమాలా అనిపిస్తుంది. మాతో కలిసిన ఆదిత్య మ్యూజిక్కు థాంక్స్. మా సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. హరి గారి చిత్రంలో హీరో కంటే హీరోయిన్ పాత్రలకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. ప్రియా భవానీ శంకర్ కారెక్టర్ ఈ సినిమాకు ప్రాణం. మీరు పెట్టే డబ్బులకు సరిపడా వినోదం ఇస్తాం. కచ్చితంగా పైసా వసూల్ సినిమా అవుతుంది. నేను ఓటు వేశాను. అందరూ ఓటు వేయాలి. కొత్త ఓటర్లు కచ్చితంగా వెళ్లి పోలింగ్లో పాల్గొనండి అని అన్నారు.

# డార్లింగ్ పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను: ప్రశాంత్ వర్మ



పాన్ ఇండియా సెన్సేషనల్ బ్లాక్బస్టర్ హను-మాన్ని అందించిన ప్రైమ్షో ఎంటర్టైన్మెంట్ నిర్మాత నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య సమర్పణలో తన తదుపరి సినిమాని అనౌన్స్ చేశారు . బలగం, ఓం భీమ్ బుష్, సేవ్ ది టైగర్స్ సిరీస్ల విజయాలతో దూసుకుపోతున్న ప్రియదర్శి ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. నభా నటేష్ హీరోయిన్. రొమ్-కామ్ ఎంటర్ టైనర్ గా రూపొందుతున్న ఈ చిత్రానికి అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి 'డార్లింగ్' అనే టైటిల్ను మేకర్స్ అనౌన్స్ చేశారు. 'వై దిస్ కొలవెరి' అనే ఆసక్తికరమైన ట్యాగ్లైన్ పెట్టారు. నభా నటేష్తో ప్రియదర్శి పెళ్లి ప్రపోజల్ని చూపించే ఫస్ట్లుక్ పోస్టర్ టైటిల్లాగే ఆహ్లాదకరంగా ఉంది. టైటిల్ అనౌన్స్మెంట్ గ్లింప్స్ ప్రియదర్శి , నభా నటేష్ మధ్య రిలేషన్ ని చూపుతుంది. ఇది పూర్తిగా హిలేరియస్‌గా ఉంది. టైటిల్ లాంచ్ ఈవెంట్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న దర్శకుడు ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. దర్శితో నాకు ప్రత్యేకమైన అనుబంధం వుంది. దర్శకుడిగా నా తొలి షాట్ దర్శి మీదే పెట్టాను. దర్శిని నా మొదటి హీరో. ఈ వేడుకు అతిథిగా రావడం ఆనందంగా వుంది. నిరంజన్ గారితో మూడేళ్ళుగా జర్నీ చేస్తున్నాం. చాలా పాషన్ వున్న నిర్మాత. మంచి కథ ఎక్కడున్నా వింటారు. హనుమాన్ లాంటి పెద్ద సినిమాని తీసే అవకాశం ఇచ్చిన ఆయనకు ధన్యవాదాలు. హనుమాన్ విడుదలకు సిద్ధమౌతున్న సమయంలో దర్శితో సినిమాని టేకప్ చేశారు. ఇంత మంచి కథని వదులుకోలేనని చెప్పారు. దర్శకుడు అశ్విన్‌కి చాలా పాషన్, ఎనర్జీ వుంది. నభా లాంటి మంచి నటి ఈ ప్రాజెక్ట్లో వుండటం అన్నీ సరిగ్గా సమకూరి నట్లయింది. వివేక్ సాగర్ నాకు ఇష్టమైన కంపోజర్. టీం అందరికీ ఆల్ ది బెస్ట్. హను మాన్ ఎంత పెద్ద సక్సెస్ అయ్యింది డార్లింగ్ కూడా అంతటి పెద్ద విజయాన్ని సాధించి నిరంజన్ గారికి మంచి, డబ్బు రావాలని, ఇలాంటి మరెన్నో మంచి చిత్రాలు నిర్మించాలని కోరుకుంటున్నాను.

# వాలంటీర్ ఫస్ట్ లుక్ విడుదల

చిన్నికృష్ణ ప్రొడక్షన్స్ పతాకంపై సూర్య కిరణ్, దీయ రాజ్ హీరోహీరోయిన్లుగా ప్రసిద్ దర్శకత్వంలో పి. రాకేష్ రెడ్డి నిర్మాణ సారథ్యంలో రూపొందిన సామాజిక ఇతివృత్తాంతంతో రూపొందిన ఎంటర్టైనర్ వాలంటీర్. ఈ చిత్రం ఇటీవల తిరుపతిలో ఫస్ట్ లుక్ కార్యక్రమం వైభవంగా జరుపుకుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత రాకేష్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్మీస్ ఎన్టీఆర్ తర్వాత నేను చేస్తున్న రెండో చిత్రమిది. మా చిత్రంలో ఎమ్ ఎల్ సి దువ్వాడ శ్రీనివాస్ కీలక పాత్ర పోషిస్తున్నారు. నేటి రాజకీయ పరిస్థితులలో వాలంటీర్ పాత్ర గురించి విశదీకరించే చిత్రమిది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. త్వరలో మిగతా వివరాలు తెలియజేస్తాము అన్నారు.



# టోర్నమెంట్లు క్రీడాకారులకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయి -సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ సిబి రాజు మెమోరియల్ ట్రోఫీ పేరుతో ఏర్పాటు చేసిన మెన్స్ అండ్ ఉమెన్స్ టెన్నిస్ టోర్న మెంట్ శుక్రవారం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమంలో గెలుపొందిన మహిళా క్రీడాకారులకు నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఇండియన్ బ్యాడ్మింటన్ ప్లేయర్ సాత్విక్ సాయిరాజ్‌తో కలిసి గెలుపొందిన



క్రీడాకారులకు బహుమ తులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ లో టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. క్రీడాకారులకు ఇది ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుంది.

# ప్రతినిధి 2

## హైలీ లోడెడ్ కమర్షియల్ థ్రిల్లర్ డైరెక్టర్ మూర్తి దేవగుప్తా



నారా రోహిత్ సినిమాల్లోకి కమ్ బ్యాక్ ఇస్తూ, ప్రముఖ జర్నలిస్ట్ మూర్తి దేవగుప్తావు దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్న చిత్రం ప్రతినిధి 2. వానరా ఎంటర్టైన్మెంట్స్, రానా ఆర్ట్స్ బ్యానర్లపై కుమార్ రాజా బత్తుల, ఆంజనేయులు శ్రీ తోట, సురేంద్రనాథ్ బొల్లినేని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఇంటెన్స్ టీజర్, ట్రైలర్ అందరి దృష్టిని ఆకర్షించి మంచి అంచనాలు నెలకొల్పాయి. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు మూర్తి దేవగుప్తా చిత్ర విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు. ప్రతినిధి1 ఎజెండా వ్యవస్థని ప్రశ్నించడం. అందులో ఏ పార్టీని టార్గెట్ చేయలేదు. ప్రతినిధి 2 ఎజెండా కూడా అదే. అయితే ప్రతినిధి1లో సిస్టం బయట నుంచి ప్రశ్నిస్తాడు, ఇందులో సిస్టం లోపల వుండి ప్రశ్నిస్తాడు. సినీ గోయర్స్, సినీ లవర్స్ ఇష్టపడే సినిమా ఇది. పక్కా కమర్షియల్ థ్రిల్లర్. ఠాగూర్, లూసిఫర్, ఒకే ఒక్కడు, భారతీయుడు, లీడర్ ఈ సినిమాలన్నీ ఏ పార్టీని టార్గెట్ చేసినవి కాదు. వ్యవస్థని ప్రశ్నించేవే. 'ప్రతినిధి 2' కూడా అంతే. ప్రతి జర్నలిస్ట్ కి ప్రతిరూపంగా ఇందులో హీరో పాత్ర వుంటుంది. జర్నలిస్ట్ సమాజంపై బాధ్యతతో ఉద్యోగం చేస్తాడు. ఇందులో హీరో అదే భాద్యతతో పని చేస్తాడు. ఇందులో చాలా గూస్ బంప్స్ మూమెంట్స్ వుంటాయి. కలం వీరులకు, యోధులకు ఒక ట్రిబ్యుట్ లా వుంటుంది. నేను ముప్ఫై ఏళ్ళుగా జర్నలిజంలో వున్నాను. మ్యానేజ్మెంట్ పాలసీ ఏదైనా నేను చేసిన స్టోరీకి కట్టుబడి వుంటాను. ఇలా చాలా మంది వున్నారు. ప్రాణాలకు తెగించిన జర్నలిస్టులు కూడా వున్నారు. ఈ సినిమాలో హీరో తను నమ్మిన పాలసీకి కమిట్ అయి వుంటాడు. తను చేసిన స్టోరీలు ప్రసారం కాకపొతే ఛానల్ ని వదిలేస్తాడు. ఎక్కడా ఇదే పరిస్థితి వుందని ఫ్రీలాన్స్ జర్నలిజం చేస్తాడు. ఎలాంటి అధికారం లేకుండా పబ్లిక్ నుంచి ప్రశ్నించే వ్యక్తి జర్నలిస్ట్. చావుకు తెగించి పని చేస్తాడు. అలాంటి జర్నలిస్ట్ ని హీరోగా చూపించాలనేది నా ముఖ్య ఉద్దేశం. ఇందులో హీరో పాత్ర ఆలోచన రేకెత్తించేలా వుంటుంది. నిజానికి ఈ కథ 'ప్రతినిధి' ఫ్రాంచైజ్ కోసం అనుకోలేదు. నాకు పుస్తకాలకు కథలు రాసే అలవాటు వుంది. వేరే కలం పేరుతో రాస్తాను. అనుకోకుండా ఒక సినిమాలో జర్నలిస్ట్ పాత్ర చేశాను. అప్పుడు సినిమా మేకింగ్ ని పరిశీలించాను. అప్పటి నుంచి కథలని సినిమాటిక్ గా రాయడం మొదలుపెట్టాను. ఈ కథని మొదట హీరో గారికి చెప్పాను. స్క్రిప్ట్ గా డెవలప్ చేయమని చెప్పారు. పూర్తి కథ విన్నాక మీరు బాగా చెబుతున్నారు మీరే డైరెక్ట్ చేయమని చెప్పారు. నిర్మాతలు నా మిత్రులే. వారు కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేశారు. అప్పుడు దర్శకత్వంపై మరింత రిసెర్చ్ చేసి ఈ ప్రాజెక్ట్ కోసం సిద్ధమైయ్యాను.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044